ఆంధ్ర సచిత్ర వారపత్రిక


సీరియల్

కర్మయోగి


డా. కె.వి. కృష్ణకుమారి

2-3-84

180 పైసలు




ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
Prem
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M.1783


లక్షలాది ప్రజలకు సూపర్ భావం కలిగించే టీ!
"సూపర్ రుచి"
"సూపర్ డికాక్షన్"
"సూపర్ పొదుపు"
బ్రూక్ బాండ్
సూపర్ డస్ట్
భారత దేశంలో అత్యధికంగా అమ్మబడుచున్న ప్యాకెట్ టీ
Brooke Bond
Super
Dust
Tea

HTC BBI 5287



ముఖచిత్రం

ముఖచిత్రం చిలిపికన్నుల చిన్నారి, వాలు చూపుల వగలాడి హిందీ నటి కోమల్.. ఫొటో తీసిన శ్రీ జి. కె. నరసింహం గారికి నా ధన్యవాదాలు.

భాగవతుల సూరిబాబు, దువ్వ.

గాంధి

'గాంధీ' చిత్రం చూచుటకు ఇంతవరకు నోచుకోని నేను [మా వూరికి రాలేదు లెండి ఇంకా] వసుంధరగారి 'గాంధీ' చదివిన తర్వాత ఆ చిత్రాన్ని చూడాలి అనే కోరిక ఇంకా పెరిగి పోయింది. అలాగే బ్లాక్‌లో మాత్రం చూడ కూడదు అని నిశ్చయించుకున్నాను కూడా.

బి. అనూరాధ, అనంతపూర్

* * *

''బ్లాక్‌లో క్లాసు టిక్కెట్ కొని గాంధీ చిత్రం చూచి గాంధినే 'బ్లాక్' చేసే కొందరు ఘరానా మనుషులకన్నా గాంధి తరగతి టిక్కెట్‌తో గాంధి చిత్రం చూచుట ద్వారా గాంధి యెడ గౌరవం చూపించే మధ్య తరగతి మానవుడే నయం'' అని చెప్పే వసుంధరగారి 'గాంధి' కథ గాంధి వర్ధంతి సందర్భంగా ఆంధ్ర సచిత్ర వారపత్రికలో చదవటం మాకెంతో ముదావహం కలిగించింది.

కొండవలస శ్రీనివాసరావు, కొండవలస సుశీల, టెక్కలి.

''గాంధీ'' కథ చదివాను ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. రచయిత (త్రి) గారికి గాంధీ పై గల గౌరవాభి మానాలకు నా ధన్య వాదాలు. కాని ఆ సినిమా గురించి అంత పొగడ వలసిన అవసరము లేదేమో పదకొండేళ్ళ వయస్సులో ఏ పిల్లలూ ''ఐహేట్ గాంధి'' అని స్పష్టంగా అభిప్రాయాలు వెలిబుచ్చడం మరియు ఇంతకాలం తాను ఆ మహా పురుషుణ్ణి .. యావజ్జీవితం...మానవత్వం...త్యాగం'' పదాలు ఉపయోగించడం అసహజంగా ఉంది. ''గాంధీ గొప్పతనాన్ని నీవు నిజంగా గుర్తిస్తే ఇక అక్క మీద పితూరీ చేయవు'' అని అన్పించిన రచయిత మరి తాను మాత్రం రెండుసార్లు ''అంధా కానూన్'' చిత్రం మీద పితూరీ దేనికి చేశారో తెలియదు. తండ్రికి మాత్రం చిత్రం వచ్చిన చాల రోజుల తరువాత కూడ టిక్కెట్లు దొరక లేదుట, మరి గాంధీ గారి అభిమాని అయిన వాళ్ల అబ్బాయికి మాత్రం చిత్రం వచ్చిన కొన్నాళ్ళకే సినిమా చూసే అవకాశం వచ్చిందట అతడు కొన్నది ఏ టిక్కెట్టో చెప్పలేదు.

పి. కె. నారాయణన్, శ్రీకాళహస్తి



కీ.శే. ఆంద్రోపోవ్ వారసునిగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ కాన్‌స్టాంటిన్ చెర్నెన్‌కో.

* * *

నవశకం

10–2–84 సంచికలో ప్రచురింపబడిన 'నవశకం' కథ నాకు బాగోలేదు. స్త్రీ, పురుషులు పునర్వివాహం చేసుకోవడం అనేది వారి మనస్తత్వం మీద ఆధారపడుతుంది ఏ కారణంగా నైనా, పునర్వివాహం చేసుకుందామని వారు నిర్ణయించుకుంటే, అది సామాజిక అవసరమే అవుతుంది. మారుతున్న అవసరాలకు అను గుణంగా సమాజం మారాల్సిందే! అవసరాలు తీరడంలో సహకరించాల్సిందే. సంతానవతియై, భర్త మరణించిన పార్వతిని వివాహం చేసుకోవ డానికి సమాజం ముందుకు రాకపోయినా, కథలో పాత్రలు తమ సహకారం అందజేస్తాయి. సమాజం ప్రస్తుతం ఈ మేరకు సంస్కరించ బడింది ఇది కొంతవరకూ సంతోషకరమైన విషయం. కానీ, పితృ సమానమయిన బావని, మాతృ సమానమయిన వదినను అనసూయ, నారాయణలు వివాహం చేసుకోవడం ఆమోద యోగ్యంగా లేదు.

కూచిభొట్ల విశ్వనాథశాస్త్రి, తెనాలి.

* * *

''నవశకం'' కథ మిక్కిలి ఆకర్షణీయంగా వుంది. నిజముగా ఈ ''నవశకం'' వలన సమాజంలో కొంచెం మార్పు వస్తుందని నా అభిప్రాయం.

కంచర్ల సుబ్బానాయుడు, సంగం

(72 వ పేజీ చూడండి)

శ్రీ యూరీ ఆంద్రోపోవ్ అస్తమయం

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత శ్రీ యూరీ ఆంద్రోపోవ్ తమ 69వ ఏట ఫిబ్రవరి 9వ తేదీన కాలధర్మం చెందారు. ఆయన చాలా కాలంగా అస్వస్థులుగా ఉన్నారు.

శ్రీ ఆంద్రోపోవ్ 1914 జూన్ 15న ఒక రైల్వే కార్మిక కుటుంబంలో జన్మించారు.

ఆయన సాధారణ కార్మికునిగా తన 16వ ఏట జీవితం ప్రారంభించి అనతి కాలంలోనే అనేక ఉన్నత రాజకీయ పదవు లను నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి, శాంతిని నెలకొల్పడానికి అవిరామ కృషి చేసారు. తమ దేశంలో అవినీతి నిర్మూల నకు పాటుపడ్డారు. అతి స్వల్ప కాలంలోనే అత్యున్నత స్థానాన్ని అధిష్టించారు. రష్యా గూఢచారి సంస్థ (కె. జి. బి.) అధిపతిగాకూడా కొంతకాలం ఉన్నారు.



1983 మేలో దేశాధ్యక్ష పదవిని స్వీక రించారు. మానవాళి మనుగడకే ముప్పు తెచ్చే అగ్రరాజ్యాల మధ్య కొత్త అణ్వస్త్ర పోటీని అరికట్టడానికి ఆయన కృషి చేశారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 2–3–'84

రుధిరోద్గారి నామ సం. మాఘ బ. అమావాస్య

సంపుటము 76 : సంచిక 25

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 1-80

ఆరు మాసాల చందా రు. 46-80

పోస్టులో ఏడాదిచందా రు. 101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003.

విషయానుక్రమణిక

ముఖచిత్రం :


'ముఖ్యమంత్రి'లో కృష్ణ
(ఫొటో : యం. కె. రామమూర్తి)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ - ఊమెన్



సభ్యుల క్రయ విక్రయాల ధరల సూచిక కావాలి !

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

ప్రపంచంలో కెల్లా ఎక్కువ లంచగొండితనం భారత దేశంలోనే ఉందనటం సరికాదు. ఇక్కడ ఇంకా ఒక పోస్టాఫీసుకి వెళ్లి లంచం ఏమీ ఇవ్వకుండా స్టాంపులు కొనుక్కోవచ్చు.

లంచం లేకుండా మన దేశంలో మనం చెయ్యగలిగింది ఇంతే. అలాగని ఇక్కడ పెద్ద ఎత్తున లంచాలు తీసుకోవటమూ లేదు. జపాన్‌లో ప్రధానమంత్రి శ్రీ తనాకా ఒక అమెరికా విమాన సంస్థ వద్ద లంచాలు పుచ్చుకున్నాడంటారు. జపాన్ ఒక సంపన్నదేశం కాబట్టి ఎక్కువ పుచ్చుకున్నాడు. భారతదేశంలో 100 రూపాయలకే చాలా విలువ ఉంది. మన వాళ్లు కొందరు ద్రవ్యోల్బణాన్ని సరుకుల ధరలతో కొలవరు. వాళ్లు లంచాల పెరుగుదలలని కొలుస్తూ ఉంటారు. ఇలాంటి వాళ్ల ప్రకారం లంచాలలో ద్రవ్యోల్బణం సరుకుల వెలలలో ద్రవ్యోల్బణం కన్నా వేగంగా పెరిగిపోతోంది.


అసలు లంచం నిర్వచనం ఏమిటి ? దానిని గుర్తుపట్టటం ఎలాగ ? ఒక ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరు మీ స్నేహితుడు. [కాకపోతే ఎలాగ బతకటం ?] ఆయన కూతురు పెళ్లి. మీరు చిన్న బహుమతి ఒకటి పంపుతారు. అది లంచమా ? కానుకా ? మీరు వ్యాపారులు, ఒక స్థలం బేరం కుదుర్చుకోవాలను కుంటున్నారు మంత్రిగారి అల్లుడు వచ్చి ''నేను కారు కొనుక్కోవాలి, 50,000 అప్పు ఇవ్వండి'' అని అడిగితే కాదంటారా ? పోలీసులకి చెబుతారా? లేకపోతే 50,000 అప్పు ఇచ్చి మీ బేరం ముగించుకుంటారా ? ఇవి రెండు ఉదాహరణలు. ఇంకా ఎన్నయినా చెప్పవచ్చు. నిత్యజీవితంలో లంచగొండి తనం మితిమీరి పోయి అది జీవితంలో ఒక భాగం అయిపోయినప్పుడు దానిని మీరు పట్టించుకోరు. బాగా డబ్బు ఉన్నవాళ్లకి కొందరికి డబ్బుమీద అంత ధ్యాస ఉండదు. మన కళ్ళ ఎదుట అవినీతి కొనసాగుతున్నా గమనించని స్థితిలో ఉన్నాము మనము.

''అవినీతి భౌగోళిక సమస్య'' అనే వాళ్లు ఉన్నారు వాళ్ల దృష్టిలో అవినీతి లేదు వాళ్లు ఉన్నత పదవులలో అవినీతిని గురించి మాటలాడుతూ ఉంటారు. ఉన్నత పదవులు అంటే ప్రధానమంత్రీ, మామూలు మంత్రులూ – వీరి స్థాయిలో అన్నమాట. ఆ విధంగా చూస్తే అవనీతి భౌగోళిక సమస్యే కావచ్చు. అరబ్బు దేశాలలో ఎక్కడో ఒక కాంట్రాక్టు ఇప్పించి ఒక కంపెనీ వద్ద డబ్బు తీసుకున్నాడు శ్రీమతి థాచర్ కొడుకు అన్నారు ఆ మధ్య. ఈ ఆరోపణలో నిజం లేదు– అని శ్రీమతి థాచర్ అన్నారు. ఏ తల్లి మాత్రం ఈ మాట అనదు ? పశ్చిమ జర్మనీ మంత్రి ఒకాయన మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన ఈమధ్యనే ఢిల్లీ వచ్చి వెళ్లారు. తమ మీద వచ్చిన ఆరోపణలకి ఆయన చెక్కుచెదరలేదు. ఫ్రాన్సు అధ్యక్షులలో ఒకరిని గురించి కూడా ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. మన దేశంతో పోలికలు ఇంతటితో ఆఖరు

ఇక్కడ లంచగొండితనం ప్రభుత్వంలోని అత్యున్నత పదవులలో ఉన్నవారినుంచీ అట్టడుగున ఉన్న గుమాస్తాలదాకా వ్యాపించి ఉంది ఇంగ్లాండులో రైలు రిజర్వేషను కావాలంటే లంచం ఇవ్వక్కరలేదు మీకు ఓవర్‌డ్రాఫ్టు కావాలంటే మీ బాంకు మేనేజరుకి లంచం ఇవ్వక్కరలేదు. బాంకులు జాతీయం చెయ్యలేదు కనుక అవి అప్పులు ఇవ్వటానికి పోటీ పడుతూ ఉంటాయి. ఒక బాంకు కాకపోతే ఇంకొకటి భారతదేశంలో అలాగకాదు. ఇక్కడ అంతా గుమాస్తా రాజ్యం (గుమాస్తాలు అంటే పరిపాలనచేసేవాళ్లు, అని అర్థం చేసుకోవాలి.) మీరు సింహాసనానికి చేరువ అయినకొద్దీ మీ పలుకుబడి పెరుగుతుంది.

ఫలానా పెద్దమనిషి ఇంత లంచం తీసుకుని ఎవరికో దిగుమతి లైసెన్సు ఇచ్చినందుకు ఎవరికీ అంత బాధగా ఉండదు. విదేశాలలో ఉండే భారతీయులు ఏదో తమాషాలుచేసి తమ ధనాన్ని భారతదేశంలోకి తీసుకువస్తారే అనుకోండి, ఎవరికి పట్టింది ? కాని మీ అబ్బాయిని బడిలో చేర్చాలంటే డబ్బు, సర్టిఫికెట్ (దొంగదయినా కాకపోయినా) కావాలంటే డబ్బు కర్చు అయితే మాత్రం మధ్యతరగతి వాళ్లకి బాధగా ఉంటుంది. దొంగమార్కుల జాబితాలని చక్కగా తయారుచేసే ఘనులు నాకు తెలుసు. మనదేశంలో లంచం ఇవ్వాలేకాని ఏదయినా చేయించుకోవచ్చు. లండన్ వెళ్లి లంచాలు ఇవ్వటానికి ప్రయత్నిస్తే మనని ఎవరూ జెయిల్లో పెట్టించరు. పిచ్చి పట్టిన వాడిని చూసినట్లు చూస్తారు, అంతే.

మనం 20 సంవత్సరాల కిందకన్నా ఎక్కువ లంచాలు మరిగామా ? కొలతలు వెయ్యటం



కష్టమేకాని ఒక మంచి ధర్మామీటరు ఉంది కొలిచేందుకు. అది ఏమిటి ? నల్లధనమే 20 లేదా 5 సంవత్సరాల కిందకన్నా ఇప్పుడు నల్లధనం అధికంగా చెలామణిలో ఉంది. అది అందరికీ కనపడేట్లే పెరుగుతోంది. శాలినీతాయి ఈ మధ్య బెంగుళూరు పట్టుకువెళ్లిన ధనం ఆవిడ పొలాలలో చెమటోడ్చి సంపాదించినదా? కాదు, నల్లధనం. కల్తీ లేని శుద్దమయిన నల్లధనం. కాంగ్రెసు (ఇందిర) పార్టీకి చెందిన వ్యక్తులు 5 చుక్కల హోటళ్లలో దిగితే వాళ్ళ కర్చులుభరించేది ఎవరు? కాంగ్రెసు వాళ్ళు గాంధీవాదులు కాబట్టి వాళ్లకి డబ్బు అనవసరం. వారి పక్షాన డబ్బు కర్చుచేసే వాళ్లకి కొదువలేదు. అసలు కర్చు ఎవరిదయినా మధ్యవర్తులు చాలా మందే ఉంటారు. వాళ్లని అడిగే వాళ్ళు మాత్రం ఉండరు అందుకనే ఒక ముఖ్యమంత్రి భార్య శాలినీతాయి బెంగుళూరులో గూడుపుఠానీలకి పాల్పడినా ఎవర్షూ ఏమీ అనటం లేదు, అడగటం లేదు.

మిగతా దేశాలలో రాజకీయవాదుల దగ్గర నల్లధనం ఉన్నా అది ఈ దేశంలో రాజకీయ వాదుల వద్ద నల్లధనం ఉన్నట్లే కాదు. ఎందుకంటే ఇక్కడ డబ్బుకీ, పదవికీ మధ్య సన్నిహిత సంబంధం ఉంది. మీ దగ్గర ఎంత ధనం ఉంటే మీరు అధికారం 'చేజిక్కించుకునే' అవకాశాలు అంత ఎక్కువ. ఈ ధనంతో వోటులు కొనుక్కోవటం కష్టం కాని శాసనసభ్యులని కొనుక్కోవటం అంత కష్టం కాదు. శాసన సభ్యుల క్రయ విక్రయం భారతీయ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి పెట్టిన భిక్ష. [భారతదేశంలో కొనసాగేది ప్రజాస్వామ్యమే అయితే] ఎప్పుడో ఒకప్పుడు ఈ క్రయవిక్రయాలు ప్రపంచంలోని వింతలూ విశేషాలని వివరించే పుస్తకాలలోకి ఎక్కుతాయేమో ! ఇంకొక విధంగా చెప్పాలంటే అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల ముందు వోటులని చిల్లర పద్ధతిన కొంటూ ఉంటుంది, ఎన్నికలు అయిన తరువాత వాటిని టోకు పద్ధతిన కొంటూ ఉంటుంది.

శాసనసభ్యుల టోకు ధరల సూచిక ఒకటి తయారయితే బాగా ఉండును. అప్పుడు రాజకీయ వ్యాపారాన్ని రూపాయలూ, పైసలలో లెక్కకట్టటం సులువుగా ఉంటుంది కదా ! ఇదంతా కేవలం కల్పనకాదు పరిహాసంకాదు. యధార్ధమే అలాగ ఉంది.


జీవితంలో ఎన్నో వ్యాపారాలు ఉంటాయి. రాజకీయాలు సయితం ఒక వ్యాపారమే అనుకుంటే దానిని ఒక సంతగా మార్చి వెయ్యటం ఒక గొప్ప పని. సంతలో పశువుల క్రయ విక్రయం జరుగుతూ ఉంటుంది. ఇక్కడా అంతే. మన వాళ్ల ప్రతిభకి ఇది మరొక నిదర్శనం. ★

వ్యక్తిగతం



మదురై పట్టణ అఖిల భారత అన్నా డి. ఎం. కె. పార్టీ కార్యదర్శి పాలకడ పాండీ అక్కడికి వచ్చిన ఎం. జి. ఆర్. కథానాయిక జయలలితకి సభా వేదిక పైకి ఎక్కడానికో లేక దిగటానికో సహాయం చెయ్యడానికి తమ చెయ్యి అందించారట ఆ సాహస కృత్యాన్ని ఒక ఫొటోగ్రాఫర్ తన కెమెరాలోకి ఎక్కించడం, ఆ ఫొటో పార్టీ అధినేత ఎం. జి. ఆర్. కంటపడటం, పాండీ పదవీచ్యుతుడు కావటం వెంట వెంటనే జరిగిపోయాయి. తమిళనాడు మంత్రి వర్గంలోని ఒక కాబినెట్ మంత్రి తమమీద దుష్ప్రచారం చేశారని పాండీ ఆరోపించారు ...

హానోలూలూలో ప్రపంచ సుందరిగా ఎన్నిక అయిన డెబ్రీ బెట్. ఈమె ఇంగ్లండుకి చెందిన యువతి ...





రాయిబహదూర్ ఎమ్. ఎస్. ఓబెరాయి పంజాబుకి చెందిన భారతీయుడు. ఈయన సిమ్లాలో క్లార్క్స్ హోటల్‌తో మొదలుపెట్టి ఇప్పుడు ప్రపంచంలో 10 దేశాలలో 30 హోటళ్లు నడుపుతున్నారు వీటిమీద సాలుకి 12 కోట్ల డాలరుల ఆదాయం (టర్నోవర్) వస్తుందిట.

ఇటీవలే ఆయనని అంతర్జాతీయ హోటళ్ల సంఘంవారు 1983వ సంవత్సరానికి 'మాన్ ఆఫ్ ది యియర్'గా ఎన్నుకున్నారు. సన్మానం న్యూయార్కులో జరిగింది ...

వారఫలం

2-3-1984 శుక్రవారం మొదలు
8-3-1984 గురువారం వరకు

మేషం : వ్యాపార విస్తరణకు ప్రయత్నించాలి. సర్వానుకూల దాయకవారం. అభిమానుల ఆదరణ లభిస్తుంది. ధనాదాయమున్నది. అప్పులుంటే వసూలుకాగలవు. విలువగల వస్తువులు సేకరించుకోగలరు. స్త్రీలకు · యోగాదాయక వారమే. సుఖశాంతులుంటాయి.

వృషభం : ఒకానొక వ్యవహారం మొదటి మూడు దినాలలోనే పరిష్కరింపబడగలదు. 'కోర్టు' వ్యాజ్యాలందు మీదే పైచేయిగా గమనించ గలుగుతారు. రావలసిన బాకీలుంటే చేతికందగలవు. స్త్రీలకు : తమకో, సంతానం కొరకో చేసే ఉద్యోగయత్నాలు ఫలవంతంకాగలవు.

మిథునం : మీ వృత్తియందు విజయం చెప్పవచ్చు. మీ ఉద్యోగమందు అభివృద్ధి ఉన్నది. అనుకోకుండా కొందరు 'ప్రమోషన్' అందుకొంటారు. అప్రయత్న ధనాదాయమున్నది. గ్రహించాలి. స్త్రీలకు : నూతనాంశాలు గ్రహించటం, నూతనవస్తు సేకరణకు అవకాశమున్నది.

కర్కాటకం : భాగస్థులతో అనవసరంగా, అనుకోకుండా మనస్పర్థలుండగలవు. కొందరు కోర్టుకు ఎక్కే అవకాశం కూడా ఉంటుంది. వ్యాపారం చేసేలాగైతే మీకు సర్వానుకూలత, క్రయవిక్రయాలందు లాభం చేకూరుట నిశ్చయం. స్త్రీలకు : బంధు విరోధమో, ఉద్యోగమందు చిక్కులో తటస్థింపవచ్చు.

సింహం : నూతనాంశాలు గ్రహిస్తారు. నూతన మిత్రులతో భాషింపగలరు. కాని వారి బారినుండి తప్పించుకోగలరు. రాజకీయంగా కొందరకు మేలైన వారం. స్త్రీలకు : శుభ కార్యం అనుకూల దాయకం కావటం, వలసిన ద్రవ్యం చేకూరటం గమనించగలుగుతారు.

కన్య : మీ ఆదాయంలో అభివృద్ధి కనిపిస్తుంది. మీ బంధువర్గీయుల మూలాన ఆదాయం, ఆదరణ అనుకూలం చేకూరగలదు. వాహనం సమకూర్చు కొనుటకు, గృహానుకూలత చేకూర్చుకొనుటకు కొందరకు ఆస్కారంగల వారం. అన్ని రంగాలలో సర్వానుకూలత చేకూరుతుంది. 'శని' గ్రహానుకూలత నందికోగలరు. స్త్రీలకు : వస్తువులు పోగొట్టుకునే అవకాశం. ప్రయాణాల్లో యిబ్బందులకు గురికావటం గమనించగలుగుతారు.

తుల : సుఖశాంతులకు లోపం కనిపిస్తుంది. అధికారుల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది. మీతో వివాదపడే వారుంటారు. నూతన మిత్రులు దాపునకు రావటం గమనించగలరు. సాహితీరంగంలో చిక్కిన అవకాశాలు జారిపోతాయి కూడ. స్త్రీలకు · ధనలబ్ధి, గృహానుకూలత గలవారం·

వృశ్చికం : ప్రభుత్వంవలన జరుగవలసిన పనులుంటే సుకరంగా నెరవేరుతాయి. ధనవంతుల మూలాన ఆశించిన మేలు సమకూడుతున్నది. కొందరు గృహ విస్తరణ కార్యక్రమమందు నిమ్నగులు కావటం గ్రహింపగలుగుతారు. స్త్రీలకు : ఉద్యోగవృత్తులందు మేలు కనిపిస్తుంది, గ్రహించండి

ధనుస్సు : ఉద్యోగమందు ఏదో మార్పు రానున్నది. మీ శ్రమకు తగిన ఫలితం అందుకోనున్నారు. మీరు యిల్లు కొనటమో, నూతన గృహానికి మారటమో చెప్పదగిన అంశం. స్త్రీలకు : అధికారం పెరగటం గమనింపదగిన అంశం. వృత్తియందూ వికాసముంటుంది. శ్రమకు తగిన ఫలితం లభ్యంకావటం గమనిస్తారు.

మకరం : అధికారుల మూలాన జరుగవలసిన పనులున్నా, అప్పులు వసూలు కావలసియున్నా, వ్యాపారం విస్తరింప వలసియున్నా, కుటుంబానందం లభించాలన్నా మీరు శ్రమించాలి. అనుకూల గ్రహస్థితి కలదుగాన మేలే చేకూరుతుంది ఇంత ఉన్నా, ఏదో వ్యవహార నిమిత్తం అధికవ్యయం చేయవలసిన అగత్యముంటుంది. స్త్రీలకు . వస్తువాహన వస్త్ర సేకరణకు అనుకూలవారం

కుంభం : దూరప్రాంతాలకు ప్రయాణించుటకై కొందరు సిద్ధపడుతారు. కొందరు నూతన గృహంచేరే ప్రయత్నాలందు నిమగ్నలవుతారు. కొందరకు అప్రయత్నంగా ధనలబ్ధికి అపకాశమున్నది. స్త్రీలకు : నూతనాంశాలు గ్రహించి తద్వారా మేలు పొందటం సంభవం.

మీనం : ఆదాయమున్నది. పదిమందిలో పేరు ప్రతిష్ఠలు రానున్నవి. వ్యాపారం చేసేలాగైతే లాభార్జనకు, అవకాశమున్నది. కొందరు దైవ కార్యాచరణమందు నిమగ్నులు కాగలరు. వాహనం సమకూర్చికొనుటకు కొందరు చేసే యత్నాలు ఫలిస్తాయి, గ్రహించాలి. స్త్రీలకు · బంధుకలయిక, వ్యవహారానుకూలత, స్వల్పాదాయం సంభవం.

— విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

డ్రెస్ మెటీరియల్ : పాలియెస్టర్, పాలియెస్టర్ బ్లెండ్ మరియు కాటన్



మంచి అభిరుచి.
తగిన ధరలు.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ (తమిళనాడు మరియు పాండిచెరి) లి
భారత సర్కారపు ఒక ఉద్యోగ సంస్థ
10/64 సోమసుందరం మిల్స్ రోడు కోయమత్తూరు 641009

ఇండెంటింగ్ ఏజెంట్లు : ఆంధ్ర ప్రదేశ్ బాలాజీ టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 3-4-394, టొబ్యాకో బజారు, సికింద్రాబాద్-500 003 (ఏ పి) సంగం టెక్స్‌టైల్స్ ఏజెన్సీస్, 230, మొదటి అంతస్థు, డి.బి. రోడ్డు, కోయమత్తూరు-641 002 ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్స్, 3-4-394, టొబ్యాకో బజారు, సికింద్రాబాద్-500 003 (ఏ.పి).

MCA/NTC/86 TH



మార్పు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

"ఏమేవ్ ఇదిగో .. వెంకట రమణయ్యగా రొచ్చారు "

"ఏ వెంకట రమణయ్యగారూ ? .. " అంది పార్వతమ్మగారు వంటింట్లోంచి హాలు గుమ్మం ముందుకొచ్చి.

"అదేనే మొన్న వుత్తరం రాశాడూ వాళ్ళమ్మాయిని మన మోహనుడికిస్తామంటూ... తెనాలినించి ... పిల్లకిరవై ఏళ్ళట బి.ఏ. చదివిందిట " శంకర నారాయణగారు కాస్త గొంతు తగ్గించి ఏకరువుపెట్టడం ప్రారంభించారు.

అది గమనించని పార్వతమ్మగారు తన ధోరణిలోనే అంది - "ఆఁ - ఆయనా ? వాళ్ళకీ మనకీ ఏదో దూరపు బంధుత్వముందిట — మా అమ్మ చెప్పింది మొన్న. ఆవిడ అదే ఆయన భార్య — నాకు పెత్తల్లి కూతురి వరస... అంటే ఆ పిల్ల... ఆఁ ! ఉండం ... అబ్బే .. ఆ పిల్ల మనవాడికి వరసకాదండీ "

"చెల్లెలి వరస - మహాపాపం - ఆ మాటే అనుకోకూడదు .. "

చెంపలు వేసుకుందావిడ.

శంకర నారాయణగారు మొహం చిట్లించారు. "ఆఁ ! ఎక్కడో ఏదో వరస వుందని అయినా ఆవిడ మీ పెత్తల్లి మొగుడికి రెండో సంబంధం కదా—"

"మీరెన్నయినా చెప్పండి — నాకీ సంబంధం ఇష్టంలేదు ! —"

"ష్ .. చిన్నగా మాట్లాడు-బయట ఆయన కూర్చునివున్నాడు. సరే ఏదో చెప్పి సర్దేస్తానులే ... ఏంచేస్తాం నువ్వు ఒకసారి వచ్చి పలకరిస్తావా . అదీ చెయ్యవా?.... "

"వస్తున్నా ..." అంది పార్వతమ్మగారు.

శంకర నారాయణగారు రిటైరుకాబోతున్నారు. మోహన్ ఆయనకి పెద్ద కొడుకు. ఎం. ఏ. పాసయి ఈమధ్యనే లెక్చెరర్‌గా చేరాడు. బాధ్యతలు ఒక్కొక్కటే వదిలించుకోవాలనే ప్రయత్నంలో వున్నారాయన. ఇద్దరాడపిల్లలకి పెళ్ళిళ్ళయ్యాయి. కొడుకులకీ అయిందనిపిస్తే నిశ్చింతగా వుండచ్చని ఆయన తాపత్రయం !

• • •

"ఏరా— వెళ్దామా ? —" పార్వతమ్మ అడిగింది.

"ఎక్కడికమ్మా — ?" కొంచెం విసుగు కలిగినా కప్పిపెట్టుకుంటూ అడిగాడు- మోహన్.

"మళ్ళీ అదే ప్రశ్నా? పొద్దున చెప్ప లేదుట్రా ? ఈ ఆదివారమైనా తప్పకుండా రమ్మని వాళ్ళు కబుర్లమీద కబుర్లు పంపుతున్నారు. ముందు చూసొస్తే తరువాత విషయాలు తరువాత !"

బద్ధకంగా లేచాడు.

ఫలానా రామయ్యగారు, వాళ్ళ కూతురు రాధని ఇక్కడికితెచ్చి మోహన్‌కి చూపించాలని నిర్ణయించుకున్నారు. ఇవాళ రాధ వచ్చిందట- కబురుచేశారు.

మోహన్‌కి తల్లి చెప్పిన వివరాలివి.

శంకర నారాయణగారు ఏవో పనులమీద వూరెళ్లాను.

మరో గంటకి, వర్జ్యం లేకుండా చూసుకుని, మంచి శకునం ముందుకి తెప్పించుకుని మరీ బయల్దేరారు పెళ్లిచూపులకి।

*　*　*

"పిల్లకేంరా కుందనపు బొమ్మల్లేవుంది — వినయం- విధేయతా ముచ్చటగొలుపుతున్నాయి. ముఖ్యంగా వాళ్ల మర్యాద — తీరుతెన్నులూ చూడరా—"

"… … …."

"ఏమిట్రా — ఆ పరధ్యానం?"

"అన్నీ సరేగానీ .. ఆ పిల్ల మరీ గ్రాడ్యుయేటన్నా కాదంటున్నారు గదే … …. అదే వాడనేది …" శంకర నారాయణగారన్నారు.

"అదొచ్చిందా మీ తండ్రీ కొడుకులకి నెపం? ఆ పిల్ల యిక్కడికొచ్చి ఉద్యోగాలు చెయ్యాలా-ఊళ్లేలాలా? ఏదో సంసారపక్షం- ఆ మాత్రం చదువు చాలదూ? నేనేం చదివాను…? ఇంత సంసారం నిర్వహిస్తున్నానా-లేదా? అయినా చదువుకున్న పిల్లతో ఎన్ని బాధలో మీకేం తెలుసు? నాకన్నివిధాలా నచ్చిందిది. అయినా కుర్రనాగన్నవి నీకేం తెలుసురా…" అని లోపలికెళ్లిపోయిందావిడ

"ఆలోచించరా మోహనం— మీ అమ్మ చెప్పినదాంట్లోనూ పాయింటు లేకపోలేదు—" అన్నారు శంకర నారాయణగారు.

మోహన్ ఆలోచిస్తూ తన గదిలోకెళ్లాడు. "రాధ-! చక్కగావుంది. నిజమే. విశాలమైన కళ్లూ - బంగారు పోతవంటి విగ్రహం- అమ్మకి బాగా నచ్చిందంటే అతిశయోక్తిలేదు అంతటి వినయవిధేయతలున్నాయి. కానీ, తనకి ఎప్పట్నుంచో కనీసం బి. ఏ. పాసయిన అమ్మాయి అయితే బాగుండునని కోరిక. ఈ అమ్మాయిని చేసుకుంటే- అమ్మతో పురాణాలకీ- హరికథలకీ వెళ్ళడానికి పనికొస్తుంది. కానీ తనతో ఫ్రెండ్స్ ఇళ్లకీ — పార్టీలకీ తీసికెళ్తే అప్పే తనకే డామ్ ఇన్‌సల్ట్। పోనీ నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్పితే .. ? అమ్మమాట కాదనడం ఎందుకు?—"

ఈవిధంగా సాగుతూనే వున్నాయి మోహన్ ఆలోచనలు. ఒక వారం గడిచింది.

మళ్లీ తల్లి ఈ విషయమేమీ ఎత్తలేదు.

తనకిష్టంలేదని వూరుకుందేమో ననుకున్నాడు - మోహన్.

"అమ్మా—"

"ఏమిట్రా? —" వచ్చింది పార్వతమ్మ.

"మొన్నటి ఆసంబంధం…నీ ఇష్టప్రకారవే కానియ్యమ్మా—"

"ఏ సంబంధంరా? —"

"అదే ఆ రాధ ."

"అదా…వనకొద్దని కబురుచేసేశాను—" తాపీగా అందావిడ.

అర్థంకాలేదు మోహన్‌కి.

"ఏం జరిగిందమ్మా?—"

"వాళ్ల కుటుంబం మంచిదికాదురా …. వాళ్ల మేనత్త ఎవడితోనో …. ఛీ ఛీ ఆ మాటలనడానికే నాకు నోరు రావడంలేదు… వక్రబుద్ధులు . ఈ సంగతి ముందేతెలుస్తే అసలు చూడ్డానికే పోకపోదుం— తలుచుకుంటేనే అసహ్యం వేస్తుంది. ఇంక ఆ సంబంధం గురించి మాట్లాడద్దు—" గబగబా వెళ్లిపోయింది పార్వతమ్మగారు.

వాళ్లమేనత్తేదోచేస్తే ఈ అమ్మాయి తప్పేమిటో అర్థంకాలేదు మోహన్‌కి.

ఆలోచిస్తూ నిలబడిపోయాడు.

*　*　*

"నాకు ట్రాన్స్‌ఫర్ వచ్చిందమ్మా…."

తండ్రితో మాట్లాడి - లోపలికివచ్చి వంటింటి గడపల్లో కూచుంటూ అన్నాడు మోహన్.

"ఎవరికీ- నీకేనా? ఏవూరురా? అయినా అప్పుడే ట్రాన్స్‌ఫరేమిట్రా?—"

"ఏం చేస్తామమ్మా మనచేతిలో ఏముంది-"

"మార్చుకోవచ్చుట కదురా .. మొన్న ఆవిడ చెప్పింది—" ఎవరు చెప్పారోనని జ్ఞాపకం తెచ్చుకుంటూ అందావిడ.

"ఎందుకమ్మా- ఇప్పుడు మార్చుకోవడం- ఏమవసరం వచ్చిందని. ఆవిధంగానైనా కొత్త వూళ్లుచూడచ్చు-" విసుగ్గా అన్నాడు మోహన్.

పీటవేసి మంచినీళ్లు పెట్టింది పార్వతమ్మ. కూచున్నాడు.

ప్లేటులో వేడివేడి ఇడ్లీలు - పచ్చడి - కారప్పొడి వేసింది. నెయ్యి వేసింది. పక్కన కాఫీ గ్లాసు పెట్టింది.

కొడుకు చికాకు తగ్గాక మళ్లీ అడిగింది.

"ఏ వూరురా - ఎప్పుడెళ్లాలి? —"

"హైదరాబాదు బహుశా వచ్చేనెల్లో వెళ్లాల్సి వుంటుంది—" అన్నాడు మోహన్.

అక్కడ మోహన్ క్షేమసమాచారాలు కనుక్కునేందుకు బంధువులుగాని - తెలిసినవాళ్లుగానీ వున్నారా - అనే ఆలోచనలలో పడిపోయిందావిడ।

*　*　*

మోహన్‌వెళ్లి ఆరు నెలలపైనయింది.

మోహనక్కడ దూరపు బంధువులింట్లో వుంటున్నాడు ప్రస్తుతం.

ఆరోజు పోస్టులో కొడుకు ఉత్తరంతో బాటు-ఇంకొక ఉత్తరం కూడా వచ్చింది. అది మోహన్ వుంటున్న ఆ ఇంటాయన రాశాడు.


ఆ ఉత్తరం చదివి ఆలోచనలో పడిపోయారు శంకరనారాయణగారు.

భార్య పలకరించినా పరధ్యానంగానే జవాబు చెప్పారు.

ఆవిడకేదో భయంవేసింది. అనుమానం వచ్చింది. "ఏమిటండీ - ఎందుకట్లా వున్నారు? ఏమైంది? ఎక్కడ్నించా ఉత్తరం? మోహనుడు రాశాడా? ఎట్లా వున్నాడు వాడు-వాడికేం కాలేదు గదా?"-ఆత్రుతగా ప్రశ్నలవర్షం కురిపించింది.

"ఏం లేదే - నన్ను విసిగించకు-" అన్నారాయన మళ్ళీ ఉత్తరం విప్పిచదువుతూ.

"ఏమిటి ఏం లేదూ? నా దగ్గరెందుకు మీకు దాపరికం? ఏదోవుంది - నాకు చెప్ప



కూడనిదా?—"

ఆవిడింకా ఆదుర్దాగా విస్తూరాలు కూడా మొదలుపెట్టింది.

"అబ్బే— చెప్పకూడనిదేం కాదే..."

ఇంక లాభం లేదనుకుని పెద్దగా చదివారా ఉత్తరాన్నాయన.

అందులో మోహన్ ఈమధ్య విచిత్రంగా ప్రవర్తిస్తున్నాడనీ - ఎవరో హరిజన పిల్లతో పరిచయం పెంచుకున్నాడనీ - ఆ అమ్మాయిని రెండుమూడుసార్లు వాళ్ళింటికికూడా తీసుకొచ్చాడనీ- ఆ పరిచయం ఇంకదేనికీ దారితియ్యక మునుపే జాగ్రత్త తీసుకోవడం మంచిదని - పెద్దవాడిగా - 'మీకు రాస్తున్నాను... మరోలా భావించవద్దంటూ' రాశాడాయన.

కాళ్లూ చేతులూ ఆడలేదు - పార్వతమ్మగారికి. వెంటనే తొందర చేసింది - భర్తని బయల్దేరమని - తనూ ప్రయాణమయింది.

ఆవిడ ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి.

"నువ్వొద్దులేవే. నేను వెళ్లి చక్కచేసుకొస్తాగా? - నీకెందుకు?—"

"ఏమోనండీ - ఈపాటికే ..."

"ఆఁ- అంత ధైర్యం మనవాడికి లేదులే..."

ఎన్నోవిధాల భార్యకి సర్దిచెప్పి - ధైర్యం చెప్పి — బయల్దేరారు శంకర నారాయణగారొక్కరే - హైద్రాబాద్‌కి.

ఆయన వెళ్లాక - పార్వతమ్మగారికి విదర్లేదు — ఎట్లాగయినా తొందర్లో మోహన్‌కి పెళ్లిచేసెయ్యాలని తీర్మానించుకుంది.

ఆవిడ ఆలోచనలలో రామయ్యగారి రాధ సంబంధమే అయినా కూడా నయమే-ఈ హరిజనుల పిల్లకంటే అనిపించింది.

* * *

బంధువుల ఇల్లు కనుక్కోవడం కాస్త కష్టమే అయింది శంకర నారాయణగారికి.

వెళ్లంగానే బాలా మర్యాద చేశారు-వాళ్లు.

స్నానం భోజనమయ్యాక- మొదలుపెట్టాడు ఇంటాయన వెంకట్రామయ్యగారు.

'బావగారూ- పిల్లవాడు చాకులాంటివాడు. ఎట్లా పరిచయమైందో ఆ పిల్ల. ఇంకా వ్యవహారం అంతగా ముదిరినట్లులేదుగానీ..."

వింటున్నారు శంకరనారాయణగారు.

"నేను చెప్పేదేమిటంటే. . ... వెంటనే సంబంధంచూసి - పెళ్లిచేసేస్తే అన్నీ అవే సర్దుకుంటాయి-అదీగాక - ఆ వయసు పిల్లలని

మార్పు

మనం మందలించలేము కదండీ - సూటిగానూ చెప్పలేము—"

"..... ..... ."

"మీరు నేనిది అవకాశంగా తీసుకుంటున్నానని అనుకోబోతే ... మా అమ్మాయి ప్రమీలే వుంది మీకు - అక్కగారు కూడా చూసి సరేనంటే... మా కంతకంటే ఆనందం మరొకటి ఉండదు"

"అమ్మాయిప్పుడు వాళ్ల తాతగారి దగ్గరికెళ్లింది. చదువంతగా రాలేదు దానికి. కానీ.. ఇంటి పనులన్నీ చేస్తుంది. మోహన్‌కి బాగా చనువే— ఇద్దరూ కలిసి మాట్లాడుకుంటూ వుంటారు కూడా—"

". . . ."

"అందుకని- బావగారూ మీరు ఆలోచించుకోండి మాకూ ఒక్కత్తే కూతురు.... అంతా అమ్మాయిదే."

శంకరనారాయణగారికి ఏవీ వినబడ్డంలేదు. ఎంతసేపు ఎదురుచూసినా మోహన్ జాడలేదు.

"బావగారూ... ఆ అమ్మాయి ఇల్లెక్కడో మీకు తెలుసా?.... ఒకసారి వెళ్లొస్తాను—"

"వాళ్లింటికా - మీరెందుకండీ?—"

"ఫరవాలేదు- ఒకసారి వూరికే వెళ్లొస్తాను- మీకు అడ్రసు తెలిస్తే చెప్పండి —"

"అడ్రసు తెలీదుకానీ .. ఆ అమ్మాయి తండ్రి పేరూ - వాళ్ళుండే వీధి పేరూ చెప్పాడెప్పుడో మోహనే...." అంటూనే చెప్పాడాయన.

కాగితంమీద రాసుకుని బయల్దేరారు- శంకర నారాయణగారు.

* * *

కాగితం ఒక సారీ - ఇంటివైపు మరోసారీ చూసుకుని - గేటు తెరిచి లోపల అడుగు పెట్టారు శంకరనారాయణగారు.

అందంగావుంది తోట. పూలచెట్లు పూలకుండ్లు-పచ్చని పచ్చిక...కళ కళ లాడుతోంది - ఇల్లు - తోటలో!

పి. ఆనందరావు. ఎక్కడో విన్నట్టుంది పేరు! కాలింగ్‌బెల్ నొక్కి నుంచున్నారు!

తలుపు తెరుచుకుంది.

నిశ్చేష్టులయ్యారు!

ఎదురుగా నవ్వుతూ- పచ్చని పట్టుచీరతో- నుదుట రూపాయంత బొట్టుతో ...ఎవరు ?

సుభద్ర! సుభద్రే! సందేహంలేదు.

"ఎవరో అనుకుంటున్నాను - ఎన్నాళ్లకి... ఎన్నాళ్లకి నిన్ను చూశాను.... రా అన్నయ్యా... లోపలికిరా..."మాటలకి తడుముకుంటూలోపలికి ఆహ్వానించింది సుభద్రమ్మ- ఆనందంతో!

యాంత్రికంగా నడిచివెళ్లి ఆమె చూపిన కుషన్ సోఫాలో కూచున్నారు.

సుభద్ర తండ్రి- తన తండ్రి స్వంత అన్నదమ్ములే- ఆ రోజుల్లోనే సుభద్రని బాగా చదివించాడు - సుభద్ర తండ్రి. సుభద్ర తన క్లాస్‌మేట్ ఆనందరావుని వర్ణాంతర వివాహం చేసుకుంది. ఆ రోజుల్లో అదొక సంచలనమే! వాళ్ల కుటుంబాన్నే వెలివేసినట్లు చూసేవారు! అందుకనే రాకపోకలు అసలే లేకుండా పోయాయి తమకీ, వాళ్లకీను!

అయితే మోహన్‌తో కలిసి తిరుగుతున్న ఆ పిల్ల...?

అవును సుభద్ర కూతురే-!

సుభద్ర కూతురు హరిజనుల పిల్ల ఎట్లా అవుతుంది? అయితే మాత్రమేం?

"సుభద్రా... మీ అమ్మాయి...?"

"అవునన్నయ్యా.... నాకు సుమంత ఒక్కత్తే కూతురు—"

"మీ అమ్మాయి స్నేహితుడు మోహన్ నా కొడుకని నీకు తెలుసా?..."

"ఏమిటి... నిజమా? ఎంత మంచి వార్త అన్నయ్యా...? వాళ్లిద్దరూ పెళ్లిచేసుకుందామని నిర్ణయించుకున్నారట-ఇవాళే నాతో చెప్పారు... నువ్వేనని తెలీక- అంటే మోహన్ తండ్రితో మాట్లాడాలని — మీ ఊరు వద్దామనుకుంటున్నాను... మనిద్దరం ఇట్లా కలవడం — నిజంగా... దైవేచ్ఛే..."

ఏమీ మాట్లాడలేదు శంకరనారాయణగారు కాలం మారుతోంది- మనమూ మారాలి!

"అన్నయ్యా... కులం పట్టింపు గురించా ఆలోచిస్తున్నావు?..."

"లేదు సుభద్రా- నీ యిష్టమే-నా యిష్టం-"

"ఆ రోజు ధైర్యంగా వర్ణాంతర వివాహం చేసుకున్నావు- అందర్నీ ఎదిర్చి నిల్చావు- సంతోషంగా వున్నావు-నువ్వే వాళ్ళకికూడా మార్గదర్శకురాలివి...... కావాలి! వాళ్ళకేకాదు మరెందరికో..."

మనస్ఫూర్తిగా అన్నారు శంకర నారాయణగారు. ఇప్పుడాయన మనసులో ఏ సందేహాలూ లేవు. పార్వతమ్మకి నచ్చచెప్ప గలననే ధైర్యమూ కలిగింది - ఆయనకి!!

కామాఖ్యాదేవి



అస్సాం రాష్ట్రంలోని కామరూప్ జిల్లాలో కామాఖ్యాదేవి ఆలయం పురాణ చరిత్ర కలిగిన ప్రసిద్ధి చెందిన యాత్రా స్థలం

ఈ కామాఖ్యా మందిరం అందమయిన అస్సాంలో పచ్చని ప్రకృతి ఒడిలోనుండి 690 అడుగుల ఎత్తు కెగసిన కొండమీద కట్టబడి ఉందీ సుందరమైన మందిరం. ఎటు చూసినా ప్రశాంతత, పవిత్రత కనిపిస్తుంది. కనుచూపుమేర కనిపించే చక్కని వనాలు, వాటిపై కిలకిలా, కలకలారావాలుచేసే రకరకాల పక్షులు; వృక్ష సంపద ఎక్కువ వల్ల పక్షుల సంఖ్యకూడా ఎక్కువే. చూడ మనోజ్ఞంగా ఉంటుంది.

దక్షుని యజ్ఞంకు పరమేశ్వరునికి ఆహ్వానం పంపకపోయినప్పటికీ, సతీదేవి పుట్టింటిపై మమకారంకొద్దీ, జరుగుతున్నది యజ్ఞం కనుక తనవారంతా తప్పక వచ్చెదరూ, అందర్నీ తనివి తీర చూడొచ్చన్న సదుద్దేశ్యంతో భర్త వలదని వారించినప్పటికీ, ఎటులో పతిని ఒప్పించి పుట్టెడు సంతోషంతో బయలుదేరిన సతీదేవి పుట్టింట జరిగిన నిరాదరణకు, తండ్రి విపరీత ధోరణికి, అతని మాటలకు చేతలకు అవమాన భరితమై క్రుంగిన సతీమతల్లి భర్తను చేరుటకు మనస్సు రాక యోగాగ్నిలో దహించుకుని భస్మ రాశిగా మారుతుంది యిది ఒక విధం

యిక్కడ ఆమె అగ్నికి ఆహుతి కాదు. ప్రాణత్యాగం కావించిన వెంటనే ధ్యానావస్థ యందున్న శివునికి తొట్రుపాటు కలుగుతుంది. యోగదృష్టిచే సర్వం గ్రహించిన సర్వేశ్వరుడు, రుద్రుడై తరువాత ప్రళయ రుద్రుడుగా మారి యజ్ఞశాలకు వచ్చి దక్షుని యజ్ఞం ధ్వంసం చేసి, ప్రాణసతి యెడబాటు సహించలేక, సతి శరీరాన్ని భుజంపై వేసుకుని పెద్ద పెద్ద అంగలు వేస్తూ, దిక్కుతోచని స్థితిలో ఆ ఉగ్ర శివుడు అడుగువేసిన చోటెల్లా ధ్వంసం చేస్తూ తిరుగుచుండగా, యథాస్థితికి తెచ్చేందుకు, ఆ విధ్వంసకాండ చూడలేని విశ్వంభరుడు (విశ్వాన్ని భరించువాడు) శ్రీ మహావిష్ణువు తన సుదర్శన చక్రాన్ని వదిలాడు. ఆ చక్రం శివునికి అవగతము కాని రీతిగా సతీదేవి శరీరాన్ని ఖండ ఖండాలు కావిస్తుంది. యిలా ముక్కలు కావింపబడిన సతీదేవి శరీరం ఒక్కొక్కటి ఒక్కో ప్రదేశంలో పడింది. పరమేశ్వరుని అడుగులు సామాన్యమా ? ముక్కలు కావింపబడిన భాగాల సంఖ్య యాబది ఒకటి (51) ఈ భాగాలు అస్సాం నుండి పాకిస్థానం, హిమాలయాలనుండి వింధ్య పర్వతాల వరకూ పడ్డది. సతీదేవి [శివశక్తి] అవయవాలు పడ్డ ప్రతిచోట అందమైన ఆలయం వెలసింది.

యిక్కడ పడిన అవయవము సృష్టికి మూలకారణమైన యోనిముద్ర [మర్మస్థానం]

అటు తరువాత శివుడు మరలా ధ్యానంలో ఉండడం, పార్వతీదేవి పరిచర్యలు, ఆమెకు సహాయకారిగా వచ్చిన మన్మధుడు శివుని నేత్రాగ్నికి గురిగావడం, బూడిదగా మారిన మన్మధుణ్ణి రతీదేవి ప్రార్ధనవల్ల సంతృప్తి చెందిన శివుడు భక్తసులభుడు తిరుగ ఆకారం కలిగించడం జరిగింది కానీ, మన్మధుడు సుందరుడు కాదు. ఆ కామదేవుడు సతీదేవి అవయవాలు పడ్డ ప్రతి చోట గుడి కట్టించుతాను అన్న ఆశ శివునికి చూపించిన తరువాత శివుడు సంతుష్ట మనస్కుడై అతని పూర్వపు సుందరత్వం ప్రసాదిస్తాడు. మన్మధుడు విశ్వకర్మ సహాయంతో ఆలయాలు అతి సుందరంగా నిర్మించాడు అందుకేనేమో యిక్కడ విశ్వకర్మ పూజ పెద్ద ఎత్తున జరుగుతుంది.

యిక్కడ నెలకొన్న ఈ గుడికి దేవతకీ, కట్టించిన కామదేవుడికి, అన్నీ కలిసొచ్చే విధంగా ''కామాఖ్యా'' పేరుపెట్టి ఉండొచ్చును. ఈ జిల్లా పేరు, యిటువచ్చే రైలుపేరు కామరూప్! మనవైపు అన్ని దేవతలకు జరిగినట్లే పూజలు జరుగుతాయి, జంతుబలులు కూడా. ఏ దినమయినా ఉదయం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎడతెరిపిలేని జనం తరువాత అంత సమ్మర్ధం ఉండదు.

ఈ కామాఖ్యా గుడి చేరేందుకు గౌహతి నుండి అర్ధగంట చాలు, బొంగైగావ్ నుండి గౌహతి రూటులో అయితే మొదట కామాఖ్యా స్టేషన్ వస్తుంది, యిక్కడ దిగేస్తే రిక్షాలో బస్సుస్టాండుకు 2 రూపాయిల ఛార్జీ మించదు అక్కడి నుండి కాలినడకన 30 నిమిషాల్లో మందిరం చేరొచ్చు. దారులున్నాయి, టాక్సీలు, బస్సులు కూడా ఉన్నాయి.

చుట్టుప్రక్కల చూడాల్సిన స్థలాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ''బ్రహ్మపుత్ర'' నదీజలాల స్నానం, ''వసిష్ఠాశ్రమ'' దర్శనం, బ్రహ్మపుత్ర నదీమతల్లి మధ్యలోనున్న గుట్టపై 'ఉమానంద' గుడిలో అర్చన ప్రతివ్యక్తికీ ఆహ్లాదం కలిగిస్తుంది. మన పూజలు, యాత్రలు యిహ లోకంలో శాంతి సౌభాగ్యాలు, పునర్జన్మ లేకుండ చేయుటకే కదా ! ఈ దేవి మహత్యం చాలా గొప్పదనే నానుడి, దానికి నిదర్శనం అసంఖ్యాక



సతీదేవి మృతదేహాన్ని భుజంమీద వేసుకున్న మహాదేవుడు

ప్రజలు దేవిని దర్శించడం ఈ గుడిలో ఎవరికి వారే దేవికి పూజ చేయొచ్చు. గర్భగుడి ప్రవేశం కలదు

యిక్కడ తరచూ భూకంపాల వల్లా, వర్షపాతం వల్లా కామదేవుడు కట్టించిన గుడి కాస్త దెబ్బతిన్నా అప్పటి రాజులు, ధనికవర్గీకులు, ఎప్పటికప్పుడు మరమత్తులు చేయిస్తూ కాపాడుతున్నారు గుడి సోయగాన్ని. యిక్కడికి యాత్రగా కానీ, సరదాగా కానీ వచ్చి చూడదగ్గ ప్రదేశం యిది

— శ్రీమతి లక్ష్మీసురేష్ *

కొత్త సీరియల్ ప్రారంభం

కలనిజమైతే...!

— చిన్నకోట సుశీలాదేవి

"ఒరేయ్! కిరీటీ! నీకో గుడ్ న్యూస్‌రా!" గదిలోకి తుఫాన్‌లా వచ్చాడు సారధి!

మంచంమీద పడుకుని ఇంగ్లీషు నవల చదువుకుంటున్న కిరీటి–

"ఏమిట్రా అది!" అన్నాడు పుస్తకంలో నుండి తల బయటపెట్టకుండానే!

సారధి – కిరీటి మంచం దగ్గరకు వచ్చి అతని చేతిలోని పుస్తకం లాగేసుకున్నాడు.

"కిరీటీ! మీనాక్షి కన్పించిందిరా!" సారధి వుత్సాహంగా చెప్పాడు.

మీనాక్షి పేరు వినబడగానే కిరీటి వులిక్కిపడ్డట్టాయ్యాడు! సారధివేపు అయోమయంగా చూశాడు!

"కిరీటీ! నిజంరా! మీనాక్షి కనబడింది!" అన్నాడు సారధి!

కిరీటి చటుక్కున మంచంమీద నుండి లేచి నిలబడ్డాడు. సారధి ముఖంలోకి పరీక్షగా చూస్తూ —

"సారధీ! ఏదైనా పార్టీ నుండి వస్తున్నావా?" అనడిగాడు.

అతని మాటల్లోని భావం అర్థమై సారధి నవ్వేశాడు!

"ఒరేయ్ కిరీటీ! నేను త్రాగిరాలేదు! పిచ్చి పట్టలేదు! ఇందాక బజార్లో ఆ అమ్మాయిని చూసినపుడు నీకులానే నేనూ చాలా ఆశ్చర్యపోయాను."

కిరీటి ఇంకా నమ్మలేకపోయాడు!

"కిరీటీ! నిజంరా! నీతోడు. మీనాక్షిని నేను చూశాను!" మళ్ళా అన్నాడు సారధి!

కిరీటి మళ్ళా మంచంమీద కూలబడ్డాడు! సారధి మాటలేమీ అర్థంకావడంలేదు!

మీనాక్షి కనబడిందా . . అదెలా సాధ్యం! ఆరు నెలల క్రితం మీనాక్షి హైద్రాబాద్‌లోని ఉస్మానియా హాస్పిటల్లో ఆఖరి శ్వాస విడిచింది! అది తను చూశాడు. మరి మీనాక్షి మళ్ళా బ్రతికి ఎలా రాగలిగింది! బహుశ మీనాక్షి పోలికలున్న ఎవరైనా అమ్మాయేమో!

"సారధీ! మీనాక్షి అయివుండటానికి వీల్లేదు! మీనాక్షిలాటి అమ్మాయేమో?"

"కాదురా! మీనాక్షే!"

కిరీటి కిక ఏమనడానికి తోచలేదు! తల పట్టుకుని కూర్చున్నాడు!

సారధి టేబిల్‌పైనున్న ఫ్లాస్కులోంచి కాఫీ కప్పుల్లోకి వంచి ఒకటి కిరీటికిచ్చి, మరోటి తను తీసుకున్నాడు! ఆ వేడి కాఫీ త్రాగాక కిరీటికి కొద్దిగా చైతన్యం వచ్చినట్లయింది! సారధి మాటతో మొద్దుబారిపోయిన ఇంద్రియాలు మళ్లాపనిచెయ్యడం మొదలెట్టాయి!

"సారధీ! నీకు మీనాక్షి బాగా తెలుసురా?" కిరీటి ప్రశ్నించాడు!

"తెలియకపోవడం ఏమిట్రా! నువ్వేగా ఆ అమ్మాయిని నాకు పరిచయం చేశావు!"

కిరీటి తల పంకిస్తూ – "ఆఁ అవునుకదూ! నేనే పరిచయం చేశాను! కానీ సారధీ! అనాడు చనిపోయిన మీనాక్షి తిరిగి ఎలా బ్రతికొచ్చిందంటావు?" అన్నాడు!

సారధి సాలోచనగా "అవున్రా! అదే నాకూ అర్థంకావడంలేదు!" అన్నాడు!

"ఇంతకీ ఆ అమ్మాయిని ఎక్కడ చూశావ్!" కిరీటి ప్రశ్నించాడు.

"గవర్నరుపేట సెంటర్లో ఒక షాపులో నుండి బయటకువస్తూ కనిపించింది!"

"అది ఏషాపో గుర్తుందా?"

"ఎందుకూ!" అనబోయి చటుక్కున ఒక విషయం గుర్తుకు రావడంతో లేచి నిలబడి–

"వుండు .. ఇప్పుడే వస్తాను!" అని సారధి బయటకు వెళ్ళాడు!

కిరీటి మనసులో అలజడి మొదలైంది! ఇప్పుడిప్పుడే మర్చిపోవడానికి ప్రయత్నిస్తున్న పాత జ్ఞాపకాలు మళ్ళా ఒక్కసారిగా మనస్సుని చుట్టుముట్టాయి! అశాంతిగా కళ్లు మూసుకున్నాడు!

*   *   *

అవి కిరీటి బ్యాంకు ఉద్యోగంలో కొత్తగా చేరిన రోజులు!

ఒకనాటి మధ్యాహ్నపు వేళ – కిరీటి బ్యాంకులో తన సీటులో కూర్చుని పని చేసుకుంటున్నాడు!

హఠాత్తుగా ఏదో గొడవ విన్పిస్తే తలెత్తాడు! పక్క కౌంటర్లో వున్న క్యాషియర్‌తో ఎవరో అమ్మాయి ఘర్షణపడుతోంది!

కిరీటి లేచి క్యాషియర్ గోపాలం దగ్గరకు వెళ్లాడు!

"ఏమిటది గోపాల్!" అనడిగాడు.

"మరేంలేదు కిరీటీ! ఈ అమ్మాయి వుమెన్స్ కాలేజీలో చదువుతోందట! ఫీజు కట్టడానికి వచ్చింది. అయితే డేట్ అయిపోవడం వలన ఫీజుతోపాటు ఫైనుకూడా కట్టాలి! ఈ అమ్మాయి ఫైను తేలేదు!"

కిరీటి ఆ అమ్మాయి వేపు చూశాడు. సన్నగా, తెల్లగా ఉంది.

"రూల్సు ప్రకారం ఫైను కట్టాలి కదండీ" కిరీటి అన్నాడు.

"అవునండీ! కట్టాలి! కానీ నేను మర్చిపోయాను. ఫీజు ఫైనుతో కట్టడానికి ఈరోజే లాస్ట్ డే! ఇప్పు డింటికివెళ్ళి తేవాలన్నా, మా ఇల్లు చాలా దూరం. నేను తిరిగొచ్చేసరికి బ్యాంకు టైము అయిపోవచ్చు!" అంది దిగులుగా!

కిరీటి ఆ అమ్మాయివేపు ఒకసారి చూసి – "ఫైన్ ఎంత గోపాలం!" అనడిగాడు.

"మూడు రూపాయలు!"

"ఆ ఫైన్ నేనిస్తాను! జీతం కట్టేసుకో!"

"నువ్వా!"

"అవును! అవసరానికి సహాయపడటంలో తప్పు లేదుగా." అంటూ జేబులోనుండి మూడు రూపాయలు తీసి గోపాల్ కిచ్చాడు.

ఆ అమ్మాయి ముఖం కళకళలాడిపోయింది.

"చాలా థాంక్సండీ!" అంది సంతోషంగా.

"నో మెన్షన్ ప్లీజ్!" అని తన సీటులో కొచ్చి కూర్చున్నాడు కిరీటి.

ఆ మర్నాడు ఆ అమ్మాయి కిరీటిదగ్గరకు వచ్చి మూడు రూపాయలిచ్చింది.

"అరె! జ్ఞాపకం వుంచుకుని తెచ్చారే!" అన్నాడు నవ్వుతూ.

"మీరుచేసిన సహాయాన్ని మర్చిపోగలనా?"

"ఏం చదువుతున్నారు?"

"సెకండ్ బి. ఏ. నా పేరు మీనాక్షి" అడక్కుండానే పేరు కూడా చెప్పింది.

"నైస్ నేమ్!" మెచ్చుకున్నాడు కిరీటి.

"వస్తానండీ! కాలేజీ టైమయింది." ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

కిరీటి ఇక ఆ అమ్మాయి విషయమే మర్చిపోయాడు. వాళ్ళ పరిచయం అక్కడితో ఆగిపోయినా బాగుండేది. కానీ విధి వ్రాత వేరుగా వుండటం వలన కిరీటి-మీనాక్షి మరల కలుసుకునే పరిస్థితి ఏర్పడింది.

పై సంఘటన జరిగిన నెల రోజులకు - కిరీటి ఒకనాటి రాత్రి తన స్కూటర్‌మీద మొదటి ఆట సినిమానుండి తిరిగివస్తున్నాడు.

ఇంతలో హఠాత్తుగా అతనికొక దృశ్యం కన్పించింది! ఒక రిక్షా పూర్తిగా తిరగబడిపోయివుంది! ఆ రిక్షా ప్రక్కన ఒకమ్మాయి నిలబడివుంది! ఆ రిక్షావాడు ఎవర్నో బూతులు తిడ్తూ రిక్షాని సరిచేస్తున్నాడు.

కిరీటి ఆ అమ్మాయి దగ్గరగా స్కూటర్ ఆపాడు! ఆ అమ్మాయి తల త్రిప్పి చూసింది!

కిరీటి ఆశ్చర్యపోయాడు!

ఆ అమ్మాయి మీనాక్షి!

"అరె! మీరా! ఏం జరిగింది?"

"నేనూ, మా నీరజా కలిసి సినిమాకెళ్ళామండీ! అది పక్కవీధిలో దిగేసింది. నేను వస్తోంటే యాక్సిడెంట్ జరిగింది."

"యాక్సిడెంటా!"

"మోటారుసైకిలు మా రిక్షాని గుద్దేసింది!"

"మీకు బాగా దెబ్బలు తగిలాయా?"

"లేదులెండి నేను గబుక్కున దూకేశాను!" అంటూ చేతులు చూసుకుంది.

రెండు మోచేతుల మీదా బాగా గీరుకుపోయింది.

"అరే! రక్తంకూడా వస్తోందిగా! దెబ్బలేమి తగల్లేదంటారే! రండి ... నా స్కూటర్‌మీద మిమ్మల్ని డ్రాప్ చేస్తాను!" అన్నాడు కిరీటి.

మీనాక్షి ఏం సంకోచించకుండా వెళ్ళి అతని స్కూటర్ వెనక కూర్చుంది.



కలనిజమైతే...!

కిరీటి స్టార్ట్ చెయ్యబోయాడు.

అప్పటివరకూ రిక్షా బాగుచేసుకుంటున్న వాడల్లా - ఆ శబ్దం విని స్కూటర్ దగ్గరకు పరిగెట్టుకువచ్చి —

"అయ్యా! నా డబ్బులు!" అనడిగాడు!

కిరీటి జేబులోంచి డబ్బుతీసి — మీనాక్షి వారిస్తున్నా వినకుండా అతడికిచ్చాడు.

మొదట కిరీటి మీనాక్షిని తనకు తెలిసిన డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి మందు వేయించాడు.

ఆ తర్వాత మీనాక్షినడిగి వాళ్ళ ఇంటి అడ్రసు అడిగి, పది నిమిషాల్లో ఆమె ఇంటి ముందు స్కూటర్ ఆపాడు!

మీనాక్షి స్కూటర్ దిగింది.

"థాంక్స్ ఎ లాట్!" అంది.

"మెన్షన్ నాట్ ప్లీజ్!"

మీనాక్షి ఇంట్లోకి వెళ్ళింది! ఆమె లోపలికెళ్ళేవరకూ చూసి ఆ తర్వాత తన స్కూటర్ స్టార్టు చేశాడు కిరీటి.

* * *

ఉమెన్స్ కాలేజీ ప్రక్కనే బ్యాంకు వుండడంతో - ఉదయమో, సాయంత్రమో మీనాక్షి కిరీటికి కనబడుతుండేది.

ఆ సంవత్సరం ఉమెన్స్ కాలేజీ వార్షికోత్సవాలకు కిరీటి అనుకోకుండా వెళ్ళాడు. ఆరోజు డ్యాన్సు ప్రోగ్రామ్ వుంది. కానీ వయొలనిస్ట్ రాకపోవడంవలన ప్రోగ్రామ్ కాన్సిల్ అయిందని మైకులో చెప్పారు. అది వినగానే ప్రేక్షకులలో అసంతృప్తి చెలరేగింది. గొడవ మొదలైంది. వాళ్ళను సర్దుబాటు చెయ్యడం ఎవరి తరమూ కావడంలేదు.

అది చూసి వెనకవరసలో కూర్చున్న కిరీటి లేచి గబగబా గ్రీన్ రూమ్‌లోకి వెళ్ళాడు.

పది నిముషాల్లో ప్రోగ్రామ్ మొదలవుతుందని మళ్ళా మైక్‌లో వార్త వచ్చింది. అది విని మీనాక్షి ఆశ్చర్యపోయింది.

"ఇప్పుడేగా వయొలనిస్ట్ లేదని చెప్పారు! ఎలా ప్రారంభిస్తారో" అనుకుంది.

చెప్పిన ప్రకారం - పది నిముషాల్లోనే డ్యాన్సు ప్రోగ్రామ్ మొదలైంది.

వయొలనిస్ట్ స్థానంలో కిరీటి వుండటం చూసి మీనాక్షికి మరీ ఆశ్చర్యం కలిగింది.

ప్రోగ్రామ్ మొదలవడంతో అంతా సర్దుమణిగింది. అందరూ ఆసక్తితో చూస్తున్నారు. అనుకున్న దానికన్నా ప్రోగ్రామ్ బాగా రక్తి కడుతోంది. డ్యాన్సరు నాట్యం-దానికి తగ్గట్టుగా కిరీటి ఫిడేలు వాయిద్యం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. దాదాపు గంటన్నర సేపు ప్రేక్షకులు రస సామ్రాజ్యంలో ఓలలాడారు. అతి విజయవంతంగా కార్యక్రమం ముగిసింది.

తెర పడగానే-ప్రేక్షకులలోని సగం మంది గ్రీన్ రూమ్‌లోకి పరిగెట్టారు. అందరూ కిరీటిని చుట్టుముట్టి అభినందనల పరంపరని కురిపించారు. ప్రిన్సిపాల్ కిరీటిని ప్రత్యేకంగా అభినందించింది!

తర్వాత కార్యక్రమం మొదలవడంతో అందరూ మళ్ళా ఆడిటోరియంలోకి వచ్చారు. కిరీటి హాయిగా వూపిరి పీల్చుకుంటూ బయటికి రాబోతుండగా-మీనాక్షి ఎదురు పడింది.

"మీరా!"

"అవును! మిమ్మల్ని పొగడ్డానికి వస్తున్నాను!" అంది మీనాక్షి నవ్వుతూ.

కిరీటి భయంగా చూస్తూ, "అమ్మో! అంత పని చెయ్యకండి. అయినా నేను మీకు అపకారం చేశాను!" అన్నాడు దీనంగా.

మీనాక్షి కిలకిలా నవ్వింది.

'అదేమిటండోయ్? అంత భయపడ్తున్నారు?'

"ఇప్పటి వరకూ ఆ హింస అనుభవించాను కాబట్టి మళ్ళీ మీరు పొగడ్తానంటే భయంగావుంది."

"మీరు చాలా తమాషాగా మాట్లాడుతారే!" అంటూ కిరీటితోపాటు బయటికి నడిచింది మీనాక్షి.

ఇద్దరూ ఆడిటోరియం ప్రక్కన వున్న క్యాంటీన్ దగ్గరకి వచ్చారు.

"ఏం తీసుకుంటారు?" కిరీటి అడిగాడు.

"ఏమీ వద్దు."

"నా ప్రశ్నకు అదికాదు సమాధానం!" అంటూ సర్వరిచ్చిన బజ్జీ ప్లేట్లు తీసుకుని ఒకటి మీనాక్షి కిచ్చాడు.

"అసలు నేనివాళ ప్రోగ్రామ్‌కి రాకపోదును." అంది మీనాక్షి.

"ఎందుకని?"

"మా ఫాదర్ నేను ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళడానికి ఇష్టపడరు" అంది బజ్జీకొరుకుతూ.

కిరీటి నవ్వాడు.

"ఆడపిల్లల విషయంలో ఆ భయం సర్వసాధారణం లెండి."

"ఇతరులనుండి కన్నా నన్ను చూస్తేనే మావాళ్ళకు భయం.

"అంటే!"

"మరేం లేదు. నేనొక గాజుబొమ్మనని; ఏ కాస్త గాలి వీచినా ఈ బొమ్మ పగిలిపోవచ్చునని వాళ్ళ భయం" అంది ప్లేటు ప్రక్కనే పెట్టి మంచినీళ్ళు తాగుతూ.

"నాకేమీ అర్థం కాలేదు."

మీనాక్షి నవ్వి - "మీకు అర్థమయ్యేలా ఇంకోసారి చెప్తాలెండి" అంది.

"సరే!"

టీ తాగిగారిద్దరూ.

"మీరు ఇంకాస్సేపు వుంటారా?" కిరీటి అడిగాడు.

"ఉహూ! ఉండాలని లేదు. నాకు మోనోయాక్షన్ అంటే ఇష్టంవుండదు. అందులోనూ దుర్యోధన పాత్రలు. ఆపద్యాలు విని భరించే ఓపిక నాకు లేదు!" అంది మీనాక్షి.

"నేనూ దీటోనే ...పదండి!" కిరీటి అక్కడి నుండి కదిలాడు.

ఇద్దరూ కాలేజీ గేటు దాటి రోడ్డుమీది కొచ్చారు.

రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. చల్లని వాతావరణం. పైన గ్రుడ్డి వెన్నెల. స్ట్రీట్ లైట్లు వెలవెల బోతున్నాయి. ఇద్దరూ రోడ్డు ప్రక్కగా మెల్లగా నడుస్తున్నారు.

మీనాక్షి ప్రక్కన అలా నడవడం కిరీటికెంతో బాగుంది. తల తిప్పి ఆమె వేపు చూశాడు.

కట్టుకున్న పసుపురంగు చీర. ఆమె ఒంటి రంగులో కలిసిపోయి శరీరఛాయ బంగారంలా మెరిసిపోతోంది. తీర్చి దిద్దినట్లుంది అవయవ సౌష్ఠవం! విశాలమైన కళ్ళు, పల్చటి చెక్కిళ్ళు వెన్నెల నీడలో మెరుస్తున్నాయి.

"హఠాత్తుగా సైలెంట్ అయిపోయారేం?" మీనాక్షి అతడి వేపు తిరిగి అడిగింది.

"అబ్బే .. ఏం లేదు!" కిరీటి తడబడ్డాడు.

"ఏదో ఆలోచిస్తున్నట్లున్నారు!"

'అవును! మీగురించే' అనాలనుకున్నాడు కానీ బాగుండదని ఏం లేదు అన్నాడుమెల్లగా.

ఇక ఎక్కువ తర్కించలేదు మీనాక్షి.

క్షణం ఆగి హఠాత్తుగా అంది.

"చాలా చలిగా వుందికదూ?" అని మీనాక్షి కొంగు భుజంమీదనుండి కప్పుకుంది. కానీ కిరీటికేం చలిగా అనిపించలేదు.


మంచులో తడుస్తున్నట్లు వణుకుతున్న మీనాక్షిని ఆశ్చర్యంగా చూసి - "నాకంత చలి అనిపించడం లేదండీ!" అన్నాడు.

మీనాక్షి నవ్వింది.

"నేను అందరిలాంటిదాన్ని కాదుగా!" అంది.


మరింత పొడుగవండి

స్త్రీలకూ,
పురుషులకూ కూడా



ఆత్మ విశ్వాసంతో నిటారుగా ఉండే వ్యక్తి సఫలతకు ప్రతిరూపం—మగ అయినా సరే, ఆడైనా సరే. పొడవైన ఆకృతి ఆడవాళ్లనిగాని, మగవాళ్లనిగాని మరింతగా ఆకట్టుకొంటుందని పరిశోధనలో తేలింది. కేవలం సరైన ఆకృతి లేకపోవడంవల్ల జీవితంలో ఆనందాలెన్నింటినో కోల్పోతున్నారా? నిస్పృహ చెందకండి. మీ వయస్సు ఎంతైనా సరే, మీ ప్రస్తుత స్థితి ఏదైనా సరే—మీకో శుభవార్త ఇదుగో!

విఫలం నుంచి సఫలానికి కేవలం 14 రోజుల్లో



కేవలం 2 వారాల తర్వాతనే మీ పొడవు కొలిచి చూసుకోండి. అది పెరిగిందని మీకే తెలుస్తుంది— ఆ పెరుగుదల 15 సెం.మీ. వరకూ ఉండొచ్చు. గుర్తుంచుకోండి, ఫలితాలు మీకు సంతృప్తి కలిగించకపోతే, మీ డబ్బు వెంటనే వాపసు చేస్తాం, ప్రశ్నలేమీ అడగం.

శ్రమ కల్గించే వ్యాయామాలు అవసరం లేదు. ఎలివేటర్ షూస్ లాంటి కృత్రిమ సహాయకాలతోగాని, మరే ఉపకరణాలతోగాని పనిలేదు.

న్యూ హైట్ కార్యక్రమం శరీరమంతటికీ తిరిగి ఉత్తేజం కల్గించే, ప్రత్యేకమైన స్విస్ సూత్రం మీద ఆధారపడ్డ శాస్త్రీయ పద్ధతి.

న్యూ హైట్ స్త్రీలకీ, పురుషులకీ కూడా ఎంతో బాగా పనిచేస్తుంది. ఈ విషయం యూరోప్ అంతటా వేలాదిమంది విషయంలో ఋజువైంది. ప్రతిరోజూ కొద్ది నిమిషాలపాటు ఈ కార్యక్రమంలోని సూచనలను ఒకదాని తర్వాత ఒకటిగా అనుసరించండి.

మీ ప్రస్తుత వయస్సు ఎంతైనా సరే, మీలో మంచి మార్పు కనబడుతుంది!

ఈ రోజే వారి చూడండి

నిశ్చయమైన ఫలితాలు లేదా మీ డబ్బు వాపసు!

న్యూ హైట్ ఉపయోగించినవారి నుంచి ప్రశంసా పరంపర

"పొడుగు పెరగడం సాధ్యమని నేను అనుకోలేదు. కాని నన్ను ఆశ్చర్యానందాల్లో ముంచుతూ న్యూ హైట్, నా పొడవు 185 సెం.మీ. వరకూ పెరిగేందుకు తోడ్పడింది" —ఎస్. ఆర్. కె.

"న్యూ హైట్ కోర్సు దానెత్తు బంగారం కన్నా విలువైనది. నా పొడవు మరో 11 సెం.మీ. పెరగడంతో నా జీవితమే మారిపోయింది" —ఆర్. హెచ్.



న్యూ హైట్ కార్యక్రమం కొన్ని శాస్త్రీయ వ్యాయామాల సహాయంతో మరింత పొడుగు పెరగడం, ఆకృతిని సరిచేసుకోవడం అన్నదాని మీద ఒక సూచనల పుస్తకం. అది మందు గాని, మాకు గాని కాదు.

న్యూ హైట్
మెహతా మహల్, 15 మాథ్యూ రోడ్, బొంబాయి 400 004.

ఈ రోజే కూపన్ పోస్టు చేయండి

న్యూ హైట్ మెహతా మహల్, 15 మాథ్యూ రోడ్, బొంబాయి 400 004 NH 201-TEL

దయచేసి నాకు న్యూ హైట్ పంపండి. ఫలితాలు నాకు పూర్తిగా సంతృప్తి కల్గించకపోతే 14 రోజుల్లోగా ఈ కార్యక్రమాన్ని తిప్పి పంపితే, వెంటనే డబ్బు వాపసు (ప్యాకింగ్, పంపకం మొదలైన ఖర్చులు మినహాయించి) పంపుతారని గ్రహించాను



దయచేసి తగిన గడిలో ☑ టిక్కు పెట్టండి. SW-23

☐ వి పి పి ద్వారా పంపండి సరకు అందిన మీదట పోస్టుమన్‌కు రూ 54/— చెల్లిస్తానని మాట ఇస్తున్నాను

☐ రిజిస్టర్డ్ పోస్టు పార్సిల్ ద్వారా పంపండి రూ 54/— డ్రాఫ్టు/ఐ పి ఒ./ఎమ్ ఒ ద్వారా పంపుతున్నాను దాని నంబరు...... తేదీ... .... (బుర్ వర్కర్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెల్లించవలసినది)

పేరు... ... .

చిరునామా .. ..

.... పిన్‌కోడ్........ ..... సంతకం ....

"అంటే . "

మీనాక్షి దానికి ఏం సమాధానం చెప్పేదో గానీ, ఇంతలో ఒక ఆటో వచ్చి మీనాక్షి పక్కన ఆగడంతో సంభాషణ కూడా ఆగిపోయింది.

ఆటో డ్రైవర్ తల బయట పెట్టి— "అమ్మాయిగారూ అప్పుడే వెళ్ళిపోతున్నారే?" అనడిగాడు.

"నువ్వా రహీం! ఆ ప్రోగ్రామ్ బోరు కొట్టిందిలే!" అంది.

"ఇంకా నయం నేను త్వరగా రాబట్టి సరిపోయింది. లేకపోతే మీరు నడిచి వెళ్ళేవారు. అయ్యగారు నన్ను తిట్టేవారు" అన్నాడు రహీం ఎంతో బాధపడుతూ.

మీనాక్షి నవ్వుతూ ఆటో ఎక్కింది.

కిరీటివేపు చూసి-

"మీరుకూడా రండి!" అంది.

కిరీటి కూడా ఎక్కాడు.

ఆటో స్టార్టయింది.

"మా ఫాదర్ నేను అడుగేస్తే కందిపోతానేమోనని నాకీ ఆటో ఏర్పాటు చేశారు. నెలకు నూటయాభై ఇస్తున్నాం. నే నెక్కడికి వెళ్లాలన్నా ఇది రెడీ!" అంది మీనాక్షి.

"మీ నాన్నగారేం చేస్తారు?" కిరీటి అడిగాడు.

"నాన్నగారికి చిన్న బిజినెస్ వుంది" అని వూరుకుంది. అంతకంటె వివరాలేమీ చెప్పలేదు. కిరీటి ఇంకేం మాట్లాడలేదు.

కొద్ది సేపయ్యాక మీనాక్షి అంది.

"ఇవ్వాళ నేనసలు రావాలనుకోలేదు."

"ఇందాకొకసారి చెప్పారు." జ్ఞాపకం చేశాడు కిరీటి నవ్వుతూ.

మీనాక్షికూడా నవ్వి-

'అవును చెప్పాను. కాని రావడం ఎంతో మంచిదయింది. ఇవ్వాళ ఒక నిజాన్ని తెలుసుకున్నాను' అంది.

"అవునవును. మీకిష్టమైన నిజంకదూ!"

"నాకు సంగీతమంటే చాలా ఇష్టమండీ!" అంది మీనాక్షి.

"మీరెందుకు నేర్చుకోలేదు?"కిరీటి అడిగాడు.

''కళలనేవి పుట్టుకతోవచ్చే వరాలు! ప్చ్.. నాకా అదృష్టంలేదు!" అంది నిరాశగా.

"కాదండీ . సాధనమీద కూడా వస్తాయి! కావాలంటే నేను నిరూపిస్తాను!" అన్నాడు కిరీటి దృఢంగా.

క్షణం ఆగి మీనాక్షి అంది.

"అయితే వచ్చే ఆదివారం మీ ఇంటికి వస్తాను. నాకు వయొలిన్ నేర్పిస్తారా?"

"ష్యూర్! అంతకంటేనా." అన్నాడు.

మీనాక్షి ఏదో ఆలోచిస్తూ వుండిపోయింది. ఆటో మీనాక్షి ఇంటిముందు ఆగింది.

మీనాక్షి ఆటో దిగి—

''గుడ్ నైట్ కిరీటిగారూ!" అని— రహీమ్‌తో "అయ్యగారిని వాళ్ళింటి దగ్గర దింపేసి వెళ్ళిపో'' అంది.

''అలాగే అమ్మాయిగారూ!" అన్నాడు రహీమ్ ఆటో స్టార్ట్‌చేస్తూ.

''ఆటో కదలిపోయింది!''

* * *

మర్నాడు వుదయం వయొలిన్‌తీసి వాయిస్తుంటే హఠాత్తుగా అతనికొక సందేహం కలిగింది.

"మీనాక్షి ఆదివారంవస్తానంది కానీ ఆమెకు తన ఇల్లు తెలీదే ఎలా?" అనుకున్నాడు.

కాలేజీకి వెళ్ళి చెప్పాలనుకున్నాడు కానీ కల్చరల్ ప్రోగ్రామ్ వలన కాలేజీకి శెలవలిచ్చారనే విషయం గుర్తుకువచ్చి దిగులు కలిగిందతనికి!

మీనాక్షి ఇంటికెళ్ళి చెప్పాలనిపించింది కానీ మీనాక్షి తననెప్పుడూ వాళ్ళ ఇంటికి ఆహ్వానించలేదు. పిలవకుండా వెళితే బాగుండదని ఆ ఆలోచనని విరమించుకొన్నాడు. "మీనాక్షి ఇక ఆదివారం రాదు" అని విచారించాడు. ఆ దిగుల్లోనే రెండు రోజులు అతి భారంగా గడిచాయి.

ఆ రోజు శనివారం—

కిరీటికి మధ్యాహ్నం బ్యాంకులేదు. మూడు గంటలకు బ్యాంకులోనుండి బయటకిరాగానే అతనికి మీనాక్షి ఆటో దిగుతూ కన్పించింది.

ఆమెని చూడగానే అతనికి ప్రాణం లేచొచ్చినట్లయింది.

గబగబా ఎదురెళ్లాడు.

''ఏమిటండీ ఇలా వచ్చారు?'' 'అన్నాడు.

''మీకోసమే! ఇవ్వాళ మీకు ఆఫ్ అని మర్చిపోయాను'' అంది మీనాక్షి.

"ఏమిటీ విషయం?"

"రేపు మీ యింటికి వస్తానని చెప్పాగానీ, మీ ఇంటి అడ్రసు కనుక్కోలేదు! చూశారా ఎంత తెలివిగలదాన్నో" అంటూ మీనాక్షి నవ్వింది.

కిరీటి తేలిగ్గా వూపిరిపీల్చుకున్నాడు.

"నేనూ! అదే అనుకుంటున్నాను! మీకు ఇంటి అడ్రసు తెలీదుగదా! ఎలా వస్తారా అని. హమ్మయ్య నా బెంగ తీరిపోయిందిప్పుడు!"

''అడ్రెసు చెప్పండి!''

కిరీటి కాగితంమీద వ్రాసిఇచ్చాడు.

"ఇంటి నెంబరు ప్రకారం తెలుసుకోవడం కష్టం! అందుకే గుర్తులు వ్రాసిచ్చాను" అన్నాడు కిరీటి.

''మీరెలా వ్రాసినా ఫర్వాలేదు. మా రహీమ్‌కి ఈ వూరంతా కొట్టిన పిండి. అతనకి తెలీని గల్లీయేలేదు!" అతడిచ్చిన కాగితం బ్యాగులో పెట్టుకుంది.

''ఇక వెళ్ళొస్తాను'' అని వెనుదిరగబోయింది.

''ఇప్పుడు మీకేవన్నా పనివుందా?'' కిరీటి అడిగాడు.

''అవునండీ! నేను రేపు వస్తాను. మీ వయొలిన్ సిద్ధం చెయ్యండి'' నవ్వుతూ అని ఆటో ఎక్కింది మీనాక్షి.

ఆటో కదిలిపోయింది.

కిరీటి మనస్సిప్పుడు మబ్బులు విడిన ఆకాశంలా వుంది. ఇంటివేపు చకచకా నడవసాగాడు.

* * *

మర్నాడు సరిగ్గా మూడు గంటలకు మీనాక్షి కిరీటి ఇంటికి వచ్చింది.

''రండి రండి. ఇల్లు తేలిగ్గానేదొరికిందా" కిరీటి అడిగాడు.

"ఆ! మా రహీమ్‌కి మీ ఇంటి అడ్రెసు చెప్పగానే నేరుగా తీసుకొచ్చి మీ ఇంటి గుమ్మం ముందు ఆపాడు'' అంది నవ్వుతూ.

''కూర్చోండి ఇప్పుడే వస్తాను'' అని లోపలకు వెళ్ళాడు కిరీటి.

మీనాక్షి కుర్చీలో కూర్చుని చుట్టూచూసింది. అది రెండు గదుల పోర్షను. గుమ్మాలకు, కిటికీలకు గులాబీరంగు తెరలు రెపరెప లాడుతున్నాయి. గదంతా నీట్‌గా సర్దివుంది. గది మధ్య టీ పాయ్! దానిమీద తాజా గులాబీ పువ్వులతో నున్న ఫ్లవర్‌వాజ్.

గోడకి ఒక పక్కగా ఎర్రటి తివాచీపరిచి వుంది. దానిమీద బ్రౌన్ కలర్‌లో మెరిసిపోతున్న వయొలిన్. సున్నితంగావున్న ఆ తీగలమీద అద్భుతమైన రాగాలు ఎలా పలుకుతాయా అని అనుకుంటూ దానివేపే చూస్తూ ఆలోచిస్తోంది మీనాక్షి!

"మీనాక్షిగారూ!" కిరీటి పిలుపుకు వులిక్కిపడి తల త్రిప్పింది.

''తీసుకోండి'' అంటూ కిరీటి ఒక గ్లాసు

అందించాడు.

"ఏమిటండీ ఈ మర్యాదలు!"

"మరేంలేదు ఎండలో అలసిపోయివచ్చారు. కొద్దిగా చల్లబడాలని యాపిల్ జ్యూస్! అంతే. ప్లీజ్! తీసుకోండి."

మీనాక్షి తీసుకుంది.

కిరీటి ఆమె కెదురుగానున్న కుర్చీలో కూర్చున్నాడు.

"మీ ఇల్లు చాలా అందంగా వుందండీ" అంది మీనాక్షి

"పొగడకండి! పొగడ్తలంటే నాకిష్టం వుండదు." అన్నాడు కిరీటి, ముఖం సీరియస్‌గా పెట్టి!

మీనాక్షి నవ్వింది.

"ఉన్న విషయాలు చెప్పినా మీకు పొగడ్తల్లానే వుంటాయా!"

"మీరు అనేది నిజమేనా! అయితే చాలా థాంక్స్" అన్నాడు కిరీటి.

మీనాక్షి జ్యూస్ తాగి గ్లాసు క్రింద పెట్టింది.

"ఇక అసలుకార్యక్రమానికి వద్దాం!"అంది.

"అలాగే"

కిరీటి కుర్చీలోంచి లేచి తివాచీ మీద కూర్చున్నాడు. మీనాక్షి కూడా లేచి అతని కెదురుగా కూర్చుంది. కిరీటి వయొలిన్ చేతిలోకి తీసుకుని శ్రుతిచేస్తూ మీనాక్షి వేపు చూశాడు.

మీనాక్షి వయొలిన్ వేపే తదేకంగా చూస్తోంది! కిరీటి తనకు వయొలిన్ వచ్చినందుకు మొదటిసారిగా గర్వించాడు. ఈ సౌందర్యరాశి తన శిష్యురాలు. కొన్నాళ్ళకు ఈ శిష్యురాలే ప్రియురాలైతే... అంతకంటే అదృష్టమేముంది అనుకున్నాడు.

ఆ ఆలోచనకే కిరీటి మనస్సు పులకించిపోయింది.

ఆ పులకింత చేతులకు వ్యాపించి-కమాన్‌తో తీగలమీద మధుర ధ్వని పలికించింది!

"ఏదైనా మంచి పాట వాయించండి!" మీనాక్షి అడిగింది.

కిరీటి తనని తాను సంబాళించుకుని - "అలాగే" అన్నాడు.

తీగలు శ్రుతిచేసి — తనకిష్టమైన కదన కుతూహల రాగాన్ని పలికించాడు.

పరిసరాలన్నీ ఆ మధురమైన రసజలధిలో ఓలలాడాయి. మీనాక్షి మనసంతా అనిర్వచనీయమైన ఆనందంతో నిండిపోయింది. అప్రయత్నంగా కళ్ళు అరమోడ్పులైనాయి.

అరవైనాలుగు కళల్లో - ఇంద్రియానందం కలిగించే కళలని నాలుగింటిని వేరుచేసి వాటికి లలిత కళలని పేరుపెట్టారు. ఆ నాలుగింటిలో కూడా సంగీతానికి మిగతావాటికంటే ప్రాముఖ్యం అధికం. శిశువులు, పశువులు కూడా గానానికి తలలూపుతారు. చెట్లు కూడా సంగీతాన్ని విని బాగా పెరుగుతాయట. మానసిక వ్యాధులకు సంగీతం పరమౌషధమని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అంతేకాదు భగవంతుని చేరడానికి దగ్గర మార్గం సంగీతాన్ని ఆశ్రయించడమే.

ఇంతటి గొప్పదనాన్ని సంతరించుకున్న సంగీతాన్ని నేర్చుకోవడం కూడా కష్టమే. సంగీతంలో తాదాత్మ్యం చెందితే కానీ అది లభ్యం కాదు.

కిరీటి ఇంకో రెండు కీర్తనలు వాయించి వయొలిన్ కిందపెట్టేశాడు.

మీనాక్షి వేపు చూసి ఆశ్చర్యపోయాడు. "అరే! అదేమిటండీ. మీ కళ్ళల్లో నీళ్ళు?" అనడిగాడు.

మీనాక్షి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుని—


"మీ సంగీత ప్రభావమండీ కిరీటిగారూ! మీ వయొలిన్ వాదన నన్ను ప్రపంచపు అంచులకు తీసుకెళ్ళింది. సుందరమైన దృశ్యాల్ని చూపింది. ఎన్నెన్నో జన్మలలోని మధురమైన అనుభూతుల్ని గుర్తుకుతెచ్చింది!" అంది మీనాక్షి తన్మయత్వంగా.

ఆ మాటలు విని కిరీటి పొంగిపోయాడు. "నేనూ నా సంగీతం ధన్యమయ్యాం!" అనుకున్నాడు.

"కిరీటిగారూ! చిన్నప్పుడు అభిజ్ఞాన శాకుంతలములోని కాళిదాసు శ్లోకం ఒకటి చదివాను. మా మాష్టారు దానికర్థం చెప్తున్నప్పుడు అది చాలా అసహజంగా వుందనుకున్నాను కానీ దాని యధార్థ తత్వం ఇప్పుడు తెలిసింది!" అంది మీనాక్షి.

"ఏమిటా శ్లోకం" అనడిగాడు కిరీటి.

శ్లోకం జ్ఞాపకంలేదుగానీ అర్థంచెప్తాను "సుందరమైన వస్తువును చూచినపుడు గాని, మధుర సంగీతమును విన్నప్పుడుగానీ, ఎంతో సుఖాన్ని అనుభవిస్తున్న ప్రాణికైనా, తనకు తెలీకుండా తన మనస్సునందు నిల్చిన ప్రేమ భావాలు గుర్తుకువచ్చి ఏదో తెలీని బాధ కలుగుతుందిట!" చూశారా ఎంత గొప్పగా వుందో! నాకు కూడా ఇప్పుడు అదే అనుభూతి కలిగింది.





కలనిజమైతే...!

"మీనాక్షి మీరు కూడా సంగీతాన్ని నేర్చుకోండి. నాకంటే అద్భుతంగా వాయించగలరు!" అన్నాడు కిరీటి.

మీనాక్షి ముఖం ఎందుకో క్షణకాలం మ్లానమైంది.

"నేను నేర్చుకునేటప్పటికి బహుశా నా జీవితకాలం ముగిసిపోతుందేమో!" అంది మీనాక్షి ఎటో చూస్తూ.

"ఛ! అలా నిరాశపడకండి? ఈ గురువుగారి గురించి మీకు తెలీదు! అనుకున్నది సాధించేవరకూ నిద్రపోడు. మీరు అతి తక్కువ కాలంలో నన్ను మించిపోయేటట్టు చేస్తాను! అది నా ప్రతిజ్ఞ!" అన్నాడు సీరియస్‌గా కిరీటి.

మీనాక్షి నవ్వి "మీ అభిమానానికి థాంక్స్! కానీ ఒక్క షరతు ..." అంది.

"ఏమిటండీ అది?"

"అదుగో అదే.... గురువు శిష్యురాలిని మన్నించకూడదు!"

"ఓ .. అదా" నవ్వేస్తూ — "అలాగే" అన్నాడు.

"పాఠం ఇవాళ నుండీ మొదలెడదామా?" అనడిగాడు కిరీటి.

"మీ ఇష్టం!" అంది.

కిరీటి వయొలిన్‌మీద సరిగమలు వాయించి చూపి మీనాక్షికిచ్చాడు.

అరగంట తర్వాత-మీనాక్షి అతి ప్రయత్నం మీద వాటిని పలికించగలిగింది. అప్పటికే ఆమె ఒళ్ళంతా చెమటలు పట్టాయి.

అది చూసి కిరీటి — "ఇక ఇవ్వాల్టికి చాల్లెండి. చాలా అలసిపోయారు" అన్నాడు.

మీనాక్షి లేచి కుర్చీలో కూర్చుంది. కిరీటి వేడి వేడి కాఫీ కలిపి తీసుకొచ్చాడు. అది త్రాగాక మీనాక్షి స్థిమిత పడింది.

అయిదు నిమిషాలు కూర్చొని లేచింది "వెళ్ళొస్తానంటూ!"

"అరె వుండండి .. మీ ఆటో రావొద్దూ!" అన్నాడు.

"ఈపాటికి వచ్చేవుంటాడు లెండి!" అని బయటకి వచ్చింది మీనాక్షి.


నిజంగానే ఆటో వచ్చి ఆగివుంది.

"మనసులో అనుకోగానే వచ్చేశాడే! మీకు తగిన వ్యక్తే దొరికాడు" అన్నాడు కిరీటి.

మీనాక్షి నవ్వుతూ వెళ్ళి ఆటో ఎక్కింది.

(ఇంకా వుంది)


హోటళ్లూ - తిళ్లూ
బాపు
అబ్బే! ఎంగిలి గారె కాదు సార్! తూకానికి పది గ్రాములు ఎక్కువయితే తుంచి పట్టుకొచ్చానంతే!
ఇంటికి ఖర్చు విషయంలో పొదుపుగా వుండమని లక్షసార్లు చెప్పా - అది నీ చేత కాదుగాని - ఇకనుంచి హోటల్లో తిందాం!
వన్‌బైటూ కాఫీగాని టీగాని ఇమ్మని రూల్సులో ఎక్కడా లేదండీ!
గవర్నమెంటు గారె లేదు - స్పెషల్ గారె - రూపాయున్నర - తెమ్మంటారా!
గిట్టుబాటు కావటం లేదని - సాంబారు చట్నీ పదిరోజులకు సరిపడే తయారు చేస్తున్నాం సార్!
నూనె లేకుండా వడ - గారె - దోసెలు తయారు చేయటానికి - పరిశోధన చేస్తున్నారు!



ఎక్స్‌ప్రెస్ బస్ శరవేగంగా పరుగెడుతూంది.

ప్రయాణీకులలో చాలామంది కునికిపాట్లు పడుతున్నారు. ఒకరిద్దరు మండిపోతున్న ధరల గురించి తీవ్రంగా చర్చించుకుంటున్నారు. డబుల్ సీటులో ఆశీనులై ఉన్న ఖద్దరుశాల్తీలు తాజా రాజకీయాలను నెమరువేస్తున్నారు. కార్నరు సీటు కాలేజి కుర్రాడు...కిటికీలోంచి బయటకు చూస్తున్న పల్లెటూరి పిల్లవైపు దొంగచూపులు విసుర్తున్నాడు.

ఇవేవీ పట్టించుకోనట్లు బస్సు వేగంగా పరిగెడుతున్నది.

ఇంతలో...కునికిపాట్లు పడుతున్న వాళ్ళు, ధరల గురించి, రాజకీయాల గురించి ఊరికే మథనపడి పోతున్నవాళ్ళు, దొంగచాటుగా బీటు కొడుతూన్న కాలేజి కుర్రాడు, డబ్బులెక్కచూసు కుంటున్న కండక్టరు—అందరూ వక్కసారి తూలి పడబోయి నిలదొక్కుకున్నారు.

ఒక్కసారిసడెన్‌బ్రేకు పడటంతో...కీచుమని మూలుగుతూ ఆగిపోయింది, బస్సు. ఏంజరిగిందో నని అందరూ తలలు నిక్కించి చూశారు...! అప్పటికే డ్రైవరు బస్సు దిగేశాడు

బస్సు ముందు జనం...

రక్తపుమడుగులో గిలగిల కొట్టు కుంటున్నాది...కోడిపుంజు ! కొన్ని క్షణాలు అలా కొట్టుకున్న తర్వాత, మరి కొట్టుకోవడం మానేసింది

"పాపం.. సచ్చిపోనాది..." అన్నారెవరో, గుంపులోనుండి.

"ఇయ్యాల దాని జీవుడి కీ బస్సుకింద రాసిపెట్టుంది. ఎవుడాపగలడు..." అన్నాడు మరొకడు, మొదటివాడిని వేదాంత ధోరణిలో బలపరుస్తూ ..

ఇంతలో ఓ వ్యక్తి పరుగు పరుగునవచ్చాడు.

"అయ్యో నాకోడి.. నా బంగారు కోడి... పందెం కోడి...నిష్కారణంగా చంపేశారు..." అంటూ గుండెలు బాదుకొని, బస్సు వైపు... దాని డ్రైవరు వైపు, బస్సులోని జనాలవైపు 'ఈ తప్పంతామీదే' అన్నట్టు గుడ్లురిమిజూశాడు.

డ్రైవరు ఇబ్బందిగా కదిలి.. "అయితే ఈ కోడి నీదా..."అన్నాడు. ఇంకేమనాలో తోచక !

"నాదికాప్పోతే, నీదా! పందెం కోడిపుంజుది. పంటపిల్లాడ్ని సాగినట్లు సాకాను. నా సొంత బిడ్డనాగ సూసుకున్నాను నీకు మట్టించీడానికి నా కోడే దొరికిందా .." అన్నాడా వ్యక్తి గట్టిగా! అలా అంటూనే రెండడుగులు ముందుకువేశాడు.

అసంకల్పితంగా డ్రైవరు కొంచెం వెనక్కి తగ్గాడు. తగ్గి ."రోడ్డుమీద కోళ్లని, కుక్కల్ని బలాదూరుగా వొగ్గేస్తే ఎలాగ? ఇది ట్రంకు రోడ్డు..." అన్నాడు కాస్త బింకంగా !

"అలాగే నాయనా...ఇది ట్రంకురోడ్డే... నీ బాబేయించాడు దీన్ని. అందుకని రోడ్డెక్కిన

పెతీదాన్నీ మట్టించి! మట్టించిసి దర్జాగా కబుర్లాడు...''—అంటూ గుంపును తోసుకొని ముందుకు వచ్చాడు, ఓ వ్యక్తి.

వచ్చి, కోడిపుంజు ఓనరు వీపుతట్టి... ''నువ్వుండరా, వెంకాయ్. ఈ యవ్వారమేదో నేను తేలుస్తాను...'' అన్నాడు, గుప్ గుప్పున చుట్టపొగ వదులుతూ!

అతను నల్లగా, ధృఢంగా ఉన్నాడు. అతను మాట్లాడుతూంటే అసలే చిన్నవైన కళ్లు మరింత కుంచించుకుపోయి గమ్మత్తుగాఉన్నాడు. అతన్ని చూసిన ఎవరైనా అతనో చిన్నసైజు రాజకీయ నాయకుడని ఇట్టే తెలిసిపోతుంది. ఏ సమితి ప్రెసిడెంటో...కాకపోతే కొంపదీసి జిల్లాపరిషత్ చైర్మనో అన్నట్లున్నాడు, అతను. అతనా గుంపుముందుకు రాగానే...గుంపు...అతని పట్ల గౌరవసూచకంగా అన్నట్టు కొంచెం వెనక్కి తగ్గింది.

అతను చుట్టూ కలియజూసి, నోటిలో నుండి చుట్టతీసి, తుపుక్కున వుమ్మి, నడుం మీద చేయివేసి ఠీవిగా నిలబడి ఏమంటావన్నట్లు చూశాడు, డ్రైవరువైపు.

అతనెవరో...అతనితో ఎలా మాట్లాడాలో తెలీని డ్రైవరు కాస్త తికమకపడ్డాడు. తికమక పడి గొంతుసవరించుకొని...''కోళ్లూ, కుక్కలూ బస్సు కిందపడితే కేసు లేదండి...'' అన్నాడు. వెనుకటి బింకం అతనికి తెలీకుండానే సడలి పోయింది.

''ఓహో...'' అన్నాడా వ్యక్తి... భుజాలు ఎగరేసి! తరువాత గట్టిగా, వెటకారంగా నవ్వాడు. ''అదీమాట.. ఇనండయ్యా. ఈయనగారు బస్సు తోల్తే రోడ్డుమీద ఎవరూ ఉండకూడదట. ఉంటే...కాలికింద నల్లిని నలిపేసినట్లు మనల్ని బస్సు సెక్రాలకింద పెట్టి మట్టించిస్తాడన్న మాట. ఇదేటి న్యాయంరా బాబూ...అంటే, దిక్కున్నకాడికి సెప్పుకోమంటన్నాడు...'' అని, మళ్లీ...మరింత వెటకారంగా నవ్వేడు.

''అదికాదండి... '' డ్రైవరు ఏదో చెప్పబోయాడు.

''ఏదికాదండీ...! మరి నువ్వేం సెప్పకండి. ఆకాడి కొస్తే రూల్సు మాకూ తెలుసండి. నిజవేనండి. కోడి బస్సుకింద పడితే కేసునేదండి! నిజవే... లేదు! మరయితే ఆకోడి నీ బస్సుకింద పడిపోడానికన్నెప్పి రోడ్డుమద్దెన కూకొని జెపం సేస్తన్నదా? లేదే...! ఉన్నట్టుండి తుర్రున రోడ్డెక్కింది. అదీబాబూ ఇసయం. ఇయ్యాల ఈ కోడయింది. రేపెవడో గుంటెదవడు టపీమని రోడ్డెక్కేస్తాడు. ఎక్కేస్తాడు, బాబూ. ఎక్కేస్తాడు...ఎవడు సెప్పగల్డు! చెప్పలేం, నీలాటి దొరబాబులు బస్సులు తోల్తా ఉంటారని ...గుంటెదవ...ఆడికి తెలవదు కదా! అందుకని రోడ్డుమీదికి లగెత్తుకొస్తాడు. అప్పుడు నువ్వీ కోడిని నంజేసుకున్నట్టే...ఆడినీ నంజేసుకో...నీ

కడ్డేటి...'' అన్నాడతను చుట్టూచూసి, చేతులు తిప్పుతూ!

అతని మాటలకు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ గుంపులోని జనాలు తలలాడించారు. చిన్నగా నవ్వేరు, కూడా!

అంతవరకూ తతంగాన్ని చూస్తున్న బస్సులోని ఖద్దరు శాల్తీలు గబగబా బస్సు దిగేశారు. దిగి...ఆ వ్యక్తి దగ్గరకు వచ్చారు.

''బాబూ...తమరెవరోగాని చాలా బాగా సెలవిచ్చేరు. అహింసా సూత్రాన్ని ఆచరించిన గాంధీగారి దేశంమనది. వారి అడుగుజాడల్లోనే నడుస్తున్నాం, మన నాయకులందరం. ఈ రోజు బస్సుకిందపడింది కోడేకావచ్చు. కానీ...అదికూడా మనవంటి ప్రాణే! దానికీ ప్రాణముంది. దానికీ నిండు జీవితముంది. అటువంటి నిండు జీవితం క్షణంలో యిలా రోడ్డుమీద అంతమైపోడం భరించరాని విషయం. ఈ కోడి చనిపోవడం ద్వారా...ఈనాడు మనమొక ప్రాణిని పోగొట్టుకున్నాం. దాని ఆత్మకు శాంతి కలుగుగాక!'' అన్నాడు వారిలో ఒకడు.

''అదండీ, మాటంటే... రూల్స్ తెలవక్కాదు మేమిక్కడికొచ్చింది. అన్నేయం జరిగిపోతా వుంటే ఎవుడూ సూస్తూ ఊరుకోడు కదా!'' అన్నాడు, చుట్టశాల్తీ.

అతనలా అనగానే ఖద్దరువాలాల్లో రెండో అతనికి ప్రాణం లేచివచ్చినట్లయింది... ''నిజం, నిజం! అన్యాయమనేది ఎక్కడ, ఎప్పుడు, ఎవరికి జరిగినా... మనలాటి లీడర్లు కలిగించుకోక తప్పదు...'' అన్నాడు, ఉత్సాహంగా!

అదే సమయంలో కార్నరు సీటు కాలేజి కుర్రాడు కంట్రీ బ్యూటీవైపొకసారి చూసి, సదరు చిన్నది తనవేపే చూస్తూన్నదని గ్రహించగానే హుషారుగా కిందికి దిగేశాడు.

''అయ్యా లీడర్లూ! మీ వాదనలు, సమర్థింపులు బాగానే ఉన్నాయిగాని, మీరెంత మొత్తుకున్నా ఆత్మాహుతి చేసుకున్న కుక్కుట వీరుడు బ్రతకడు, కదా! అందుకని కోడిపుంజును బ్రతికించే షరతు మినహాయించి, ఈ బస్సు కదలడానికి ఏంచేయాలో చెప్పండి...'' అన్నాడు.

అని, క్రీగంట అమ్మణ్ణి వైపు చూశాడు.

అమ్మణ్ణికి అబ్బాయి మాటలు నచ్చినట్లున్నాయి. కిసుక్కున నవ్వింది.

చుట్టశాల్తీ... కుర్రాడివైపు ఎగాదిగా చూసి, కాస్త చిరాకు, మరికాస్త కోపం మొహం లోనికి తెచ్చుకోబోయి... ఏమనుకున్నాడో... ఏమో, ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. విరమించుకున్న తర్వాత... ''అదేగదా... ఆలోసిస్తన్నాం...'' అని కొంచెం ఆలోచించి... ''ఏముందీ... కండక్టేరుబాబు కోడి కరీదు ఇచ్చుకుంటే, సరి...'' అంటూ చిటికెలో తేల్చిపారేశాడు.

కండక్టరు ఇంతవరకూ మాట్లాడకుండా తతంగమంతా చూస్తున్నాడు. చుట్టశాల్తీ ఇవ్వబోయే తీర్పు అతని కెప్పుడో తెలుసు. ఆ విధంగా యిటువంటి కేసుల్ని పరిష్కరించడం అతని సర్వీసులో యిది మొదటిసారి కాదు. ఇదే ఆర్టీసీ బస్సయితే చచ్చిన కోడి కోసం అసలు బస్సు ఆగనే ఆగదు. కానీ తమది ప్రయివేటు బస్సు. రోజుకి నాలుగుసార్లు ఆ రూటు వెంట తిరగాలి. కాబట్టి యిటువంటి అవాంతరాలు వచ్చినపుడు పాతికో, పరకో పారేయడం పరిపాటే!

కాబట్టి చుట్టశాల్తీ సూచించిన పరిష్కారాన్ని విని కండక్టరు కంగారు పడలేదు!

''కోడి కరీదు ఎంతేమిటి ...'' అన్నాడు, కలెక్షన్ బ్యాగ్‌లో చేయిపెట్టి!

చుట్టశాల్తీ... విలాసంగా చుట్టపొగ గుప్.. గుప్పున వదిలాడు. వదిలి, విచిత్రంగా నవ్వాడు... నవ్వి....

''అలా ఉన్నమాటున అడిగిస్తే...గభిక్కున ఎలాగ సెప్పేమంటావ్! అసలా కోడి కథేటి... సంగతేటి. ఇయన్నీ ముందు ఆలోచించుకోవాల. మనిషి రోడ్డుమీద సస్తే వక రేటు, రైలు పెమాదంలో కునికిస్తే ఓ రేటు, ఇమానం కూలిపోయి బొగ్గయిపోతే యింకో రేటు ... అవునా, కాదా ...'' అన్నాడు.

''సెబాష్! అయితే మీ కోడి విమానం కింద పడిందంటారు. అంతేనా ...'' అన్నాడు కాలేజి కుర్రాడు, హుషారుగా!

''ఇమానం కాదు. బస్సే! అయితే మాత్తరం... మనం కోడి హిస్టరీ కూడా ఆలోసించాల. అసలది ఏం కోడి! పందెం కోడి. కోడి పందెమంటే ఏంటి! డబ్బు!! ఈ కోడి బతికుండి రేప్పొద్దున పందెం గనుక కొట్టుంటే మా ఎంకాయ్‌గాడికి వెయ్యిరూపాయలు లాభం. ఏమంటారు ...'' అన్నాడు చుట్టశాల్తీ, చుట్టూ చూసి!

''అవ్... నువ్వన్నదే నిజెం, అన్నా! ఈ పుంజును కొట్టే పుంజే లేదీ వూళ్లో ...'' అన్నాడొకడు, కించిత్ ఆవేశంగా!

'ఏమంటావ్ ...' అన్నట్టు చూశాడు చుట్టశాల్తీ, కండక్టరు వైపు.

కండక్టరు గుండె గుభేలుమంది... ''వెయ్యి రూపాయలా...'' అన్నాడు, నోరు వెళ్లబెట్టి!

చుట్టశాల్తీ చిద్విలాసంగా నవ్వాడు; నవ్వి... ''వెయ్యిరూపాయలంటే ... వెయ్యే! అయితే నాకు న్యాయం ముఖ్యం. కోడి సచ్చినందుకు ఆడికీ, పొరపాటున తొక్కించేసినందుకు మీకూ...ఇద్దరికీ న్యాయం జరగాల. అందుకని... ఓ అయిదొందలు... పారెయ్యి,అం...'' అన్నాడు.

''అయిదు వందలా! కోడి అయిదు వందలయితే నేనూ పట్టుకొస్తా ఓ పది కోళ్లు. డ్రైవర్‌గారూ... పారాహుషార్! లాభం చెరి సగం...'' అన్నాడు కాలేజి కుర్రాడు చప్పట్లు కొట్టి, గట్టిగా నవ్వుతూ.

కండక్టరు కెటూ పాలుపోలేదు.

కోడిపుంజు వోనరు ముఖం దివిటీలా వెలిగి

పోతున్నాది. చుట్ట లీడరు పుణ్యమా అని. ఈ రోజు మంచి గిట్టుబాటే !

"ఏదో .. పాతికో అయితే యివ్వగలం. అయిదొందలంటే కుదర్దు. అయినా కోడి ఖరీదు అయిదొందలా ?" అన్నాడు, కండక్టరు గొంతు పెగల్చుకొని.

చుట్టశాస్త్రి కండక్టరు వైపు జాలిపడుతున్నట్లు చూశాడు, "మే మడిగింది కోడి ఖరీదు కాదు, బెదరూ ! దాని ప్రేణం కరీదు. దాన్ని అన్నేయంగా మడ్డరు చేసేసినారుసూడూ.. అందుకు మీకు జెరిమానా అన్నమాట ! ఇష్టమయితే అయిదొందలూకట్టి ..బండితోలుకెళ్లు! లేదా. బండెలా కదులుద్దో మేమూజూస్తాం..." అన్నాడు, మొండిగా !

ఇంతలో ఖద్దరు శాస్త్రులు రెండూ కండక్టరుతోనూ, చుట్ట శాస్త్రితోను, ముందు విడివిడిగా... తర్వాత ఉమ్మడిగా మంతనాలు సాగించారు. సాగి సాగి... చివరికెలా అయితేనేం.. ఓ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం, అదే బస్సులో చుట్టశాస్త్రి ఆ బస్సు వోనరు దగ్గరకు వెళ్లి మాట్లాడతాడు. బేరం సెటిల్ చేసుకు వస్తాడు.

సై... అంటే... సై... అన్నారంతా !

బావుందంటే... బావుందనుకున్నారు.

అందరూ... పాలో అంటూ బస్సు ఎక్కారు.

"ఒరేయ్ వెంకాయ్... పుంజును తీసికెళ్లి మా యింట్లో పడెయ్ ! మీ పిన్ని కూరతెస్తానని చూస్తా వుంటుంది. నే పట్నంబోయ్ అంతా సక్కబెట్టు కొస్తాను..." అంటూ కేకేశాడు, చుట్టశాస్త్రి బస్సెక్కుతూ !

"అలాగే, బాబాయ్..." అంటూ హుషారుగా అరిచాడు, సదరు వెంకాయ్ !

బస్సు రొదచేసుకుంటూ కదిలి... వెళ్లిపోయింది

* * *

"మీ కోడి ఖరీదు అయిదువందలన్న మాట..." అన్నాడు బస్సు ప్రొప్రయిటరు, చుట్టశాస్త్రి వైపు సూటిగాచూస్తూ !

"అయ్. . అంతేనండి, మరి !" అంటూ నాన్పుడు వ్యవహారంలాంటి పని చేశాడు, చుట్ట శాస్త్రి ! ఇప్పుడతని చేతిలోగాని, నోటిలోగాని చుట్టలేదు.

ప్రొప్రయిటరు సావకాశంగా సోఫాలో కూర్చొని ఉన్నాడు. చుట్టశాస్త్రి నిలబడే ఉన్నాడు. ప్రొప్రయిటరు తనను కూర్చోబెట్టి మర్యాదలు చేస్తాడని అతను వూహించాడు. కానీ అలా జరగలేదు. చుట్టశాస్త్రి నిలబడే ఉన్నాడు, పాపం, ఇబ్బందిగా !

ప్రొప్రయిటరు కాస్సేపు ఆలోచిస్తున్నట్టు మౌనంగా ఉండిపోయాడు. తర్వాత హఠాత్తుగా అడిగాడు.

న్యాయం

"డబ్బివ్వకపోతే..."

"బస్సు ఆ రూట్లో తిరగదు..." చుట్టశాస్త్రి, ధైర్యాన్ని కూడదీసుకొని, అన్నాడు.

"తిరగదా ! ఎవరు ఆపుతారు నా బస్సును నువ్వేనా !" కటువుగా అన్నాడు, ప్రొప్రయిటరు.

ఈ అకస్మాత్ ఏకవచన ప్రయోగానికి, దానికి తోడు ప్రొప్రయిటరు మాటల్లోని తీక్షణతకు చుట్టశాస్త్రి ఖంగుతిన్నాడు.

పల్చగా నుదుటిమీద చెమటపట్టింది.

"చిత్తం . ఇది నా మాటకాదండి. మా వూరివాళ్లమాట..." మెల్లగా నసిగాడు !

"వాళ్ల లీడరెవరు ? నువ్వేనా ?"

నిర్వాసితులు

కాలిపోతున్న
ట్రాన్స్‌ఫార్మర్ల మంటల్లో
కడుపు మాడుతున్న రైతన్నల గగ్గోలు.
కొత్తరకం దోపిడీలు
అవినీతి—పక్షపాతం,
కులమత భేదంలేని
జలగల సంతానం.
బాహాటంగానే
జీవితాల్ని పీల్చి పిప్పిచేసే
రైతులపాలిటి రాక్షస యంత్రాంగం.
అప్పుల పాలై
పస్తులకు లోనై
నగరాల నయవంచనలో
పుట్టిన భూమిలోనే
వలస బాధితుడై
అన్యాక్రాంతమైన శ్రమలో
దిక్కును వెదుకుతున్న చేతులు.

— విఖిలేశ్వర్

'కాదు' అనడానికి చుట్టశాస్త్రికి అభిమానం అడ్డొచ్చింది.

"అయ్ ... నేనే అనుకోండి ... కానీ..." అంటూ నాన్చేశాడు.

ప్రొప్రయిటరు పర్సులో నుండి ఐదు పదులు లెక్కపెట్టి తీశాడు. పక్కనే ఉన్న కండక్టరు చేతికి డబ్బు అందించి ...

"ఈ యాభై ... వాడి మొహానకొట్టు. గోటితో పోయేదానికి గొడ్డలెందుకని, ఈ ముష్టి! కై, కుయ్ ... మంటే మెడపట్టి బయటకు గెంటు. రేప్పొద్దున మామూలుగా మీ ట్రిప్పులు వేసుకోండి. మన బస్సును ఆపగలిగే దమ్మున్న వెధవెవడో చూద్దాం ! అసలు ... కోళ్లను, కుక్కల్ని రోడ్డుమీదికి వదిలి ట్రాఫిక్‌కు అడ్డు పడినందుకు వీడిని, వీడి వెంట ఎవడైనా వస్తే వాడిని, లాకప్‌లో తోయించి తోలు వలిపించేస్తాను ..."

అని తీవ్రంగా అని, చుట్టశాస్త్రి వైపు కనీసం చూడనైనా చూడకుండా, లేచి లోనికి వెళ్లిపోయాడు, విసవిసా !

కండక్టరు దగ్గర డబ్బు తీసుకుని, ముఖాన నవ్వులాంటి వెకిలి భావాన్ని పులుముకుని, పైకండువాతో నుదుట పట్టిన చెమట తుడుచుకుంటూ ఆ యింటి నుండి బయటపడ్డాడు, చుట్టశాస్త్రి !

ఆ మర్నాడు ...

అదే ఎక్స్‌ప్రెస్ బస్సులో తన వూరిలో దిగిన చుట్టశాస్త్రిని చూడగానే కోడిపుంజ వోనరు పరుగులాంటి నడకతో అతని దగ్గరకు చేరుకున్నాడు.

తనను అక్కడ దిగవిడచి వెళ్లిపోతున్న బస్సువైపు ఒకసారి చూసి, అప్పుడు వెంకాయ్ వైపు చూశాడు చుట్టశాస్త్రి ! చూసి —

"నిన్నకోడినేంజేశావ్..."అంటూఅడిగాడు.

"నువ్వు సెప్పావుగదా...ఇంట్లో యిచ్చీశాను. ." అన్నాడు, వెంకాయ్.

చుట్టశాస్త్రి జేబులోనుండి చుట్ట తీసి వెలిగించాడు. వెలిగించి అడిగాడు "ఎవరింట్లో?"

"ఇంకెవరింట్లో ..! మనింటికాడే! నువ్వే జెప్పావ్‌గా, పిన్ని సూస్తావుంటది, ఇచ్చిరారా, అని..." అన్నాడు, వెంకాయ్ సంబరంగా!

"అవ్...అవ్..." అని తలాడించి, ఏమీ తెలియనట్లు ముందుకు అడుగేశాడు,చుట్టశాస్త్రి.

అతని వెనుకే రెండడుగులు వేసి..."ఇంతకీ మన యవ్వారమేటయిందేటి ?" అంటూ, ఇక ఉండబట్టలేక అడిగేశాడు, వెంకాయ్.

"ఏ యవ్వారం..." అని, ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా..."ఓ,అదా"...అంటూనే కించిత్ గంభీరంగా మారిపోయాడు, చుట్టశాస్త్రి !


"నా కొంప మునిగింది గదరా, నీ ఎదవ యవ్వారంతో ! ఆ బాబు నిన్ను పోలీసోల్ల కప్పజెప్తానన్నాడు. మనోడివికదాని ఆయన్ని బతిమలాడి చల్లబర్చినా ! మధ్యవర్తిత్వం జరిపినందుకు నామీద ఎగిర్నాడు. అదురుష్టంబాగుండి పోబట్టిగాని...లేకుంటే ఈపాటికి నిన్నూ, నీకు మద్దతిచ్చినందుకు నన్నూ కైదులతోసి బొమికలు ఇరగ్గొట్టి ఉందురు. ఈపాటి కేదో అయిపోనాదిగాని, ఇంకెప్పుడూ కోళ్లని రోడ్ల మీద వొగ్గమాకు." అని నోట్లోంచి చుట్టతీసి, తుపుక్కున వుమ్మి, తిరిగి చూడకుండా పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్లిపోయాడు, చుట్టశాస్త్రి !

వెంకాయ్... వెర్రిమొహం వేసుకుని చూస్తూ వుండిపోయాడు.

ప్రొప్రయిటరు యాభై రూపాయలిచ్చినట్లు, ఆ మొత్తం ప్రభుత్వ సారా దుకాణానికి, రంగమ్మ డిపోకి జమై పోయినట్లు వాడికి తెలీదు. ★


వడ్డే కిషోర్ సమర్పించు
విజయమాధవీ పిక్చర్స్
బాబులుగాడి దెబ్బ
నిర్మాత: వడ్డే శోభనాద్రి
దర్శకత్వం: కె.వాసు
నిర్వహణ: వడ్డే రమేష్
సంగీతం జె వి రాఘవులు
కెమెరా: కన్నప్ప కళ. భాస్కరరాజు
కూర్పు. డి.జి.కృష్ణారా
అన్నపూర్ణ ఫిలిమ్స

పరిశోధనల పేరిట కొనసాగుతున్న
జంతుహింస!




ముందుగా ఓ మాట

ఒక్క నత్తను సృష్టించే శక్తిలేని నేను కొన్ని వేల నత్తలను చంపి పి. హెచ్. డీ. సంపాదించుకోవడం ఎంతగానో బాధిస్తుంది. పరిశోధనల్లో జంతు హింస అనివార్యమైతే అది శాస్త్రీయమవుతుందా అన్నది ప్రశ్న. ప్రకృతిని ఆరాధించడంలో సహజీవులతో కలసి ఆనందంగా జీవించడంలో మనిషి మంచితనం గొప్పతనం దాగి ఉంటాయని మన సనాతన ధర్మం తెలియజెబుతుంది. అది అక్షరసత్యం ! పోతే రీసర్చ్ పేరుతో టెక్నాలజీ మాటున కొనితెచ్చుకొనే టెన్షన్ ప్రళయాంతకమే అవుతుందని చెప్పడానికి సందేహపడనక్కరలేదు సైన్స్ సైన్స్ కోసం కాదు. మనిషి జాతికి శాశ్వతమైన భద్రతను కల్పించడం దాని విధి. మరైతే నేడు జరుగుతున్న పరిశోధనలన్నీ శాస్త్రీయమైనవేనా ? ఆలోచించమని మనవి కార్టూన్నిచ్చిన వాసుగారికి కృతజ్ఞతలు ! - రచయిత

జంతుహింస ఈనాటిది కాదు. అహింస పరమ ధర్మమని భూతదయే పరమార్థమని జీవకారుణ్యభావమే మానవ లక్షణమని ఎందరు సెలవిచ్చినా ఏదో ఒక విధంగా జంతు హింస కొనసాగుతూనే ఉంది. భయంతో మూర్ఖత్వంతో ఆదిమానవుడు జంతువులను వేటాడేవాడు. ఆహారంకోసం విచక్షణలేకుండా జంతుహింసకు ఒడిగట్టేవాడు. నేడు మనిషి ఎదిగిపోయాడు ఎంతో మార్పు తెచ్చాడు. అయితే జంతుహింస మాత్రం తప్పలేదు. అప్పుడు అనాగరికంగా మొరటుగా ఈటెలతో కత్తులతో జంతువులను చంపిన మనిషి ఇప్పుడు ఎంతో నాగరికంగా చాకచక్యంగా సిరింజిలతో ఎలక్ట్రిక్ పరికరాలతో పరిశోధనలపేరిట జంతువులను చిత్రహింస పెడుతున్నాడు. పరిశోధనలపేరిట జంతుహింస అనివార్యమనే స్థాయికొచ్చాడు. ఇదెంతగానో గర్హించవలసిన విషయం పరిశోధనకు జంతు హింసకు ఒక అర్థమంటూ ఉండాలి. ఏ విషయం లోనైనా మోతాదనేది ఉంటుంది ఆ మోతాదు విలువ మీరితే ప్రకృతి వ్యవస్థ దెబ్బతింటుంది. పర్యవసానంగా మానవజాతి మనుగడకే అభద్రత ఏర్పడుతుంది. దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం విశ్వశాంతినికోరే ప్రతి మనిషికీ ఉంది

జంతువులకు మనుష్యులకు అవినాభావ సంబంధముంది అంతుబట్టని జన్య సంబంధమైన అనుబంధముంది. మనిషి స్థాయి మెరుగు




నిత్యం కొన్నివేల కప్పలు రిసెర్చికి బలైపోతున్నాయి !


పరచాలనే ఏకైక తాపత్రయంలో మిగతా జంతువుల స్థితి అగమ్యగోచరం చేయడం జరిగింది మనిషికి అత్యంత దగ్గర సంబంధముందని భావించిన కోతులు, చింపాంజీలు వంటివి పరిశోధనల వాత బడ్డాయి. మాలెక్యులార్ బయాలజి అభివృద్ధి చెందేకొద్దీ రీసర్చ్‌పేరిట ఎన్నో క్షీరదాలు – గినీ పందులు, కుందేళ్ళు, చుంచెలుకలు, హ్యామ్‌స్టర్‌లు వంటివి ఆహుతి కాసాగాయి బేసిక్ జువాలజి స్టడీకోసం ఎన్నో జంతువులు నిత్యం వేలసంఖ్యలో చంపబడుతున్నాయి. ఒక్క త్రివేండ్రం ప్రాంతంలో సుమారు 75 వేల మందికిపైగా కప్పలు పట్టేవాళ్ళు ఉన్నారని ఇటీవల అంచనా వేయడం జరిగింది. పాఠశాల స్థాయి మొదలుకొని పరిశోధనాస్థాయివరకు రోజూ కొన్నివేల కప్పలు కత్తెరలకు గురిచెయ్యబడుతున్నాయి కొన్ని రకాల కోతి జాతులు నశించిపోయే ప్రమాదముందని కూడ హెచ్చరిస్తున్నారు. దీనికి కారణం ఏమిటన్నది చర్చించుకోవాలి అర్థం పర్థం లేకుండా పరిశోధన పేరుతో ఇష్టమొచ్చిన జంతువులపై ఇచ్ఛగించిన రీతిలో ప్రయోగాలను కొనసాగించడం వల్ల జంతుహాని విపరీతంగా పెరిగి జాతి నశించిపోవడం జరుగుతున్నది. సేకరించిన జంతువుల అవసరాలను సరిగా చూడక ప్రయోగశాలలలో వాటిని అస్థిపంజరాలుగా మార్చడం జరుగుతున్నది. జంతువులను సరిగా చూచుకొనే సామర్థ్యం లేకపోవడం ఒకటి. అంటే జంతువుల పెంపకానికి సంబంధించిన సాంకేతిక శిక్షణ కొరబడి ఉండడమన్నమాట. జంతువే కదా అన్న తూష్ణీంభావంకొద్దీ దానిని నిర్లక్ష్యంగా చూడడమొకటి. అంటే కప్ప గుండె మాత్రమే తీసుకొని మిగతా దేహాన్ని కాకులుపాలు చేయడమన్న మాట. ఇలాంటివి అరికట్టడం శాస్త్రజ్ఞుల కనీసపు బాధ్యత.

జంతు హింసకు సంబంధించిన దాఖలాలు ప్రపంచ పర్యంతంగా ఉన్నాయి. న్యూయార్క్‌లో క్రీ. శ. 1970 లో హెపాటైటిస్ – బి – వ్యాక్సిన్ పరీక్షల కోసం కొన్ని చింపాజీలను వాడడం జరిగింది. వాటి విచ్చలవిడి వాడకంపై

జీవకారుణ్య సంఘం వారు పెద్ద దుమారం కూడ లేపారు. నిమ్, ఆలీ అనే పేర్లు గల తెలివైన చింపాజీలను వ్యాక్సిన్ పరీక్షల నుంచి శాస్త్రజ్ఞులు తప్పించవలసి వచ్చింది. అమెరికాలో క్రీ. శ. 1957 లో రశ్మిద్వారక పరీక్షలకు కోతులను ఉపయోగించడంపై ప్రాథమిక క్షీరదాల రక్షణ సంఘం వారు విరుచుకుపడ్డారు. మేరీలాండ్‌లో రేడియేషన్ ప్రక్రియలను పరీక్షించే నిమిత్తం 2000 క్షీరదాలు బలైపోయాయట. షాక్ ట్రీట్‌మెంట్ వివిధ దశలలో వివిధ అంగాలకు ఇవ్వడం వంటి చర్యలను ఎవరూ హర్షించలేరు. దీన్ని సహించలేక టెక్సాస్ లోని బ్రూక్స్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌కు చెందిన డాక్టర్ డోనాల్డ్ బార్నెస్ రాజీనామా కూడ చేసాడు. క్రీ. శ. 1980 మొదట్లో ఈ విషయం ఒక వివాదగ్రస్తమైన చర్చనీయాంశంగా మారింది. బెకెన్ హ్యామ్‌లో పోలియో పరీక్షల కోసమని సైనోమోల్‌గస్ జాతి కోతులను 300 దాకా చంపడం కేంబ్రిడ్జిలో సర్వసాధారణమైన పరీక్షల కోసం 1342 మామూలు జాతి కోతులను చంపడం వంటి చర్యలను ఎంతోమంది ఖండించారు. ఈ సంఘటన క్రీ. శ. 1978 వ నాటి మాట. మెదళ్ల మార్పిడిని చింపాంజీలలో ఇష్టమొచ్చినట్లు చేయడాన్ని క్లీవ్‌లాండ్ లోని మేధావర్గం వారు నిరసించారు.


ఇండోనేషియా, బ్రిటన్, ఫిలిప్పైన్స్, మలేషియావంటి దేశాలు కూడ జంతు హింసలో తక్కువ తినలేదు. పనామా ప్రాంతంలో పోలియో మహమ్మారి పరీక్షల కోసం ఒకటిన్నర మిలియన్‌ల కోతుల ప్రాణాలను హరించడం పరమ కిరాతకం. పోలియో ప్రోగ్రామ్‌లో భాగంగా లండన్ విమానాశ్రయానికి నిత్యం 1600 కోతులు భారత్ నుండి వచ్చేవట. ఈ కోతులలో ఎన్నో నిర్లక్ష్యం వల్ల మరణించినట్లు సాక్ష్యాధారాలున్నాయి. జనవరి 1955 లో లండన్


ముచ్చటగా మనిషితో సహజీవనం చేయవలసిన ఈ అమాయకజీవి పరిశోధనలకి ఆహుతై పోతున్నది !



నుంచి న్యూయార్క్‌కు బయలుదేరిన వ్యాన్‌లో గాలి సరిగా చొరబడనందువల్ల 394 కోతులు చనిపోయినట్లు ఒక వార్త. శాస్త్రజ్ఞుల నిర్లక్ష్యానికి ఇంతకంటే వేరే తార్కాణ మక్కర లేదు. బంగ్లాదేశ్ కూడ ఇటీవల కోతుల ఎగుమతిని ప్రారంభించినట్లు తెలుస్తోంది. భారత్ మాత్రం జంతు హింసను దృష్టిలో పెట్టుకొని కొన్ని ఆంక్షలు విధించడం గొప్ప సంగతే.

జంతు హింసపట్ల వ్యతిరేకం ఇటీవల బాగా ఉధృతమైంది. జీవకారుణ్య సంఘాలు, ప్రాథమిక క్షీరదాల రక్షణ సంస్థలు బాగా వెలసి పరిశోధనల పేరిట అవసరానికిమించి జంతువులు బలికావడం పట్ల ఎన్నో షరతులు విధించడం మొదలు పెట్టాయి. మన దేశంలో కూడ అలవి మాలిన జంతుహింసపట్ల ఏవగింపు మొదలైంది. పరిశోధనలు మానవక్షేమాన్ని ఆశించి చేసేవే అయినా మానవునికి ఉపయోగకరమైన జంతువులకు హింస కలిగించే విధంగా ఉండ కూడదు. ప్రకృతిలో ప్రతి జంతువుకూ ఒక



విశిష్టమైన స్థానముంది. మనిషికి వాటికి ఉన్న బంధం అత్యంత సున్నితమైంది. ఏ ఒక్క జంతుజాతి నశించినా మనిషిపై ప్రభావం తప్పకుండా ఉంటుంది. అందుకే ఎన్నోజబ్బులకు మూలమైన దోమలను కూడ నూటికి నూరు శాతం చంపే ప్రయత్నం చేయకూడదని శాస్త్రజ్ఞులంటూ ఉంటారు. ఇట్లాగే మెదడు వాపు వ్యాధి పేరిట పందులను చంపడం కూడ !

ఇప్పటికే జంతుహింస తారస్థాయి నందు


...జంతుహింస

కొంది. మనిషితో అన్యోన్యంగా సహజీవనం చేయవలసిన జంతుజాతు లెన్నో దీనావస్థలో హీనాతిహీనంగా ఉన్నాయి. ఇప్పటికైనా కళ్ళు తెరచి నిజం గ్రహించకపోతే మనకు ముప్పు తప్పదు. మానవజాతి మనుగడ పటిష్టతకోసం మాన్య మానవ భావోదయ వికాసం కోసం మనిషి జంతు హింసను విడినాడక తప్పదు.

డా. గుమ్మమూరు రమేష్‌బాబు ★

ఫిల్టరు సిగరెట్లు కూడా ప్రమాదకరమే !

పశ్చిమ జర్మనీలో 1960 నుండి సిగరెట్లు తాగేవారి సంఖ్య తగ్గుతున్నది. కానీ సిగరెట్లు అమ్మకాలుమాత్రం తగ్గటం లేదు. అంటే సిగరెట్లు తాగేవారే ఎక్కువగా కాలుస్తున్నారని స్పష్టమవుతున్నది. నికోటిన్ తక్కువ మోతాదులో ఉండే సిగరెట్లను తయారు చేయటం వలన ఈ విధంగా జరుగుతున్నది. దీనిని గురించి ప్రొఫెసరు ష్మిట్ వ్యాఖానిస్తూ, సిగరెట్లలో నికోటిన్ కంటే ఇతర విష పదార్థాలను తగ్గించటమే మంచిదని అన్నారు. అందువలన సిగరెట్లు ఎక్కువగా తాగరు, కార్బను మోనాక్సైడ్ వంటి విష పదార్థాలు శరీరంలోకి ఎక్కువగా ప్రవేశింపవు. ఫిల్టర్ సిగరెట్లు తాగే వారిలో ఫిల్టర్ లేని సిగరెట్లు తాగేవారిలో కంటే మరణాలుతక్కువగా ఉంటున్నాయి. అయితే ఫిల్టర్లవల్ల ఏమీ ఉపయోగం లేదనీ ఫిల్టర్లు కాన్సరు నుండి ఎటువంటి రక్షణను కల్పించలేవని ఆయన అన్నారు.



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి.యస్ ఆర్. — హైదరాబాద్

మా తమ్మునికి 14 సంవత్సరములు అతనికి 10 నెలలనుండి రెండు పిక్కలు, ఎడమ తుంటిలో, ఎడమ తొడలో, భుజములో, మెడ నెప్పి వచ్చుచున్నది. ఎన్ని మందులు వాడిన తగ్గుటలేదు. ప్రస్తుతం పెనిడ్యూర్ – 6 ఇంజక్షన్‌లు వాడుతున్నాడు. ఈ నెప్పి ఎందువల్ల వస్తుంది ? ఈ నెప్పి ఎలా నివారణ అవుతుంది ?

★ రుమాటిక్ ఆర్‌థ్రైటిస్ అనే కీళ్ళనెప్పి ఎందువల్ల వస్తుందనేది ఖచ్చితంగా చెప్పలేము. తరచూ స్ట్రెప్టోకాక్కస్ అనే బాక్టీరియా ప్రభావంవల్ల గొంతునెప్పి వచ్చేవారికి ఈ రోగం వస్తుందని ప్రస్తుత అభిప్రాయం. ఈ రోగం ఉన్నవారికి రోజుకొక కీలు వాయటం, నెప్పి పెట్టడం, జ్వరం రావటం జరుగుతుంది. ఈ రోగాన్ని నిర్లక్ష్యంచేస్తే కొంతకాలం తర్వాత హృదయంలోని కండరాలు దెబ్బతినటం, అక్కడి కవాటాలు సరిగా పనిచేయక పోవటంవల్ల మరి కొన్ని విధాలయిన హృద్రోగాలు రావటం జరుగుతుంది. ఈ కీళ్ళ నెప్పులకి లాంగ్ ఏక్టింగ్ పెన్సిలిన్ అయిన పెనిడ్యూర్, వైద్యుల సలహా ప్రకారం కనీసం ఆరు వారాలపాటైనా వాడవలసి ఉంటుంది. నెప్పులకి సాలిసిలేట్ మాత్రలు పనిచేస్తాయి.

ఎం. కె. ఆర్. చిట్టూరు

నా వయస్సు 16 సం॥లు. ఒక బీజంలోని నరాలు వాచినవి. పెద్దదిగా అయింది. నాకే దుర్వ్యసనాలు లేవు. సంకోచంతో ఎవ్వరితోనూ చెప్పలేదు. మనోవ్యథతో పరీక్షలు వ్రాయలేదు.

★ శరీరంలో ఏదైనా రోగం వస్తే వైద్యులకి చూపించి చికిత్స చేయించుకోవలసి ఉంటుందిగాని మనోవ్యథవల్ల రోగం పోయే అవకాశం ఉండదు. ఆస్పత్రిలో శస్త్ర వైద్యులకి చూపించండి.

ఎస్ పి. ఆర్. — గుడ్లవల్లేరు

నా వయస్సు 27 సం.లు. పెళ్ళై రెండు సం లు అయింది. ఇంతవరకు పిల్లలు లేరు. యూరిన్ పోయేటప్పుడు చివర తెల్లని ద్రవం వస్తోంది. మంటగా ఉంటుంది. నా భార్యతో తప్ప ఇతరులతో రతిలో పాల్గొనలేదు?

★ ఆ తెల్లని ద్రవాన్ని మైక్రోస్కోప్‌లో పరీక్షించటం ద్వారా రోగనిర్ధారణ జరుగుతుంది. ఫైలేరియా రోగం వల్ల కూడా ఇలా తెల్లని ద్రవం వచ్చే అవకాశం ఉంది. స్త్రీల జననేంద్రియాలలో ట్రైకోమోనస్ వెజైనలిస్ అనే క్రిముయి ఉండటం వల్ల పురుషులకి మూత్ర విసర్జన సమయంలో మంట ఏర్పడే అవకాశం ఉంటుంది.

కె. డి. బి. — మచిలీపట్నం

మా అబ్బాయికి 20 సం.ల వయస్సు, ఈమధ్య పెదవులు పగులుతున్నాయంటూ మెత్తగా అవటానికి గత సం.గా తరచు కోల్డ్‌క్రీము వ్రాస్తున్నాడు మంచిదేనంటారా?

★ కోల్డ్‌క్రీము వాడటంవల్ల తప్పేమీ లేదు.

వై. వి ఎల్. - నిరకారపూర్

నా వయస్సు 19 సంవత్సరములు. వేసవి ప్రారంభించగానే నా అరికాళ్లు, అరిచేతులు మండుతాయి. కళ్లు మండుతాయి కళ్లవెంబడి నీళ్లు కారుతాయి. ఇలా వేసవి అంతా ప్రతిరోజూ వుంటుంది.

★ కొన్నాళ్ల తర్వాత శరీర తత్వంలో మార్పు వస్తుంది. పై లక్షణాలు ఎక్కువగా మానసికంగా బలహీనం కలవారికి వస్తాయి తాత్కాలికంగా బికాంప్లెక్స్ మాత్రలు వాడటం లాభదాయకంగా ఉంటుంది. వేడి ఎక్కువగా ఉన్న రోజులలో నీరు, సోడియం క్లోరైడ్, పొటాసియం క్లోరైడ్, సోడియం బైకార్బొనేట్ మొదలయిన లవణాలు కలిపి తాగటం మంచిది.

వి ఎస్ కె. - మండపేట


నా అంగము మీది చర్మం వెనక్కి లాగినప్పుడు పొక్కు లాంటిది ఉంది. దీనిని వార్ట్స్ అనే వి. డి. అని డాక్టర్లు చెప్పారు. ఏ మందు వాడాలి ?

★ వైద్యులు ఆ భాగం మీద పోడోఫిల్లం రెసిన్ అనే మందు కొద్దిగా అద్ది ఈ వార్ట్సులను తొలగించటం జరుగుతుంది. ఈ చికిత్స వైద్యులు మాత్రమే చేయవలసి ఉంటుంది

ఎల్. జె. - పొన్నూరు

నాకు కొన్ని రోజులక్రితం పచ్చకామెర్లు అయినవి. అప్పటినుండి విరేచనం రెండుసార్లుగా అవుతుంది. ఒక్కోరోజు అసలు కాదు ఆకలి మందగించింది. ఏ మందులు వాడాలి ?

★ రోజూ లివ్–52 మాత్రలను పూటకి ఒకటి వంతున రెండు పూటలు వాడండి మల పరీక్ష చేయించి ఫలితాలను వైద్యులకి చూపించండి. ★



మారేడు దళం

జొన్నలగడ్డ లలితాదేవి

సీరియల్



(గత సంచిక తరువాయి)

బయిటికి వచ్చాక "ఇదేమిటి సమతా! ఇలాంటివి మనం ఎన్నడైనా వూహించామా ?" అని అడిగాడు.

"అదే బావగారూ ! అనుకోని సంఘటనలు ఎదురవడం అంటే"– అంది సమత.

"బాగానే వుందనుకో–కాని మనకి పూజారి పనేమిటి ? అందులో ఓనమాలు కూడా రావు గదా !"

"ఎవరికీ ఏవీ పుట్టుకతోనే రావు బావా ! ఏదైనా నేర్చుకుంటేనే వస్తాయి" "కాదనను. కాని నేను ఆ పని సరిగ్గా చేయగలనా అని. నువ్వు నన్ను ఎందుకు ఒప్పుకోమన్నావో అర్థం కావడంలేదు."

"ఎందుకు చేయలేవు ? నువ్వు ఒప్పుకోలేదనుకో– మరెవడినో పెడతాను– అతను మంచివాడయితే ఇబ్బంది లేదు– పేకాటలు వగైరాలతో జూద గృహం క్రింద మార్చితే ఆ భగవంతుడి ఖర్మ ఏం చెప్పమంటావు ?

పూజా పునస్కారాలు లేక– పవిత్రమైన దేవళంలో అనాచారాలు సంభవిస్తే అరిష్టం గదూ ! అప్పుడా పాపంలో కొంత మనకీ భాగం వుంటుంది.

ఇది ఎందుకు వచ్చిందో మనకి తెలియదు– పిలిచి రామాలయం ఇచ్చాడు– ఇది నీ జీవితానికి ఒక మంచి టర్నింగ్ పాయింట్ అనుకోరాదూ."

"అనుకుంటాను డియర్ – అనుకోవడమేగా!" అంటూ చిలిపిగా నవ్వాడు అమలేశ్వర్.

అతను అనే పద్ధతికి ఆమెకి నవ్వువచ్చింది. అయినా చిన్న చిరునవ్వుతోనే ఆపివేసింది.

"అయితే రేపటినించి గుండు కొట్టించి – పిలక పెట్టమంటావా ?"

"తప్పదుమరి. చక్కగా ఈ పోలిస్టర్ ప్యాంట్లు పెట్టెలోపెట్టి పట్టుబట్ట చుట్టుకో– మెడలో ఓ రుద్రాక్షమాల వేసుకుంటే పరమేశ్వరుడిలానే వుంటావు."

"మరే ! నేనెలాగో సన్యాసి నవుతానని మా డాడీ ముందే వూహించి వుంటాడు – అందుకే అమలేశ్వర్ అని శివుడి పేరు తగిలించాడు. దానికి తగినట్లే మెడలో రుద్రాక్షలు – చేతిలో రాగి చెంబు – కొల్లాయి గుడ్డ – భేష్ – ఇప్పుడు గదా నా జన్మ చరితార్థమయింది" అన్నాడు నవ్వుతూ.

"సన్యాసి అయితేనేం బావా ! శివుడు శివుడేగా ?" అంది నవ్వుతూ.

"కాదని ఎవరన్నారు ?" అన్నాడు అమలేశ్వర్.

ఇంటికి వచ్చాక తండ్రితో ఎలాచెప్పడమాని ఆలోచనలో పడింది సమత.

"నేను ఎదురుగా వుంటే మామయ్య తిడతాడేమో ! నేను బయటకి పోతాను. నువ్వు ఎలాగో సర్దిచెప్పు" అన్నాడు అమలేశ్వర్ బ్రతిమాలుతూ.

అలాగే నన్నట్లు తల వూపింది

"ఇతగాడింత అమాయకుడయితే – ఇంత భయస్తుడైతే ఎలా బతుకుతాడా అని" మనసులో దిగులు పడింది సమత బావని తల్చుకుని. ఆ రాత్రికి ఇంటికి వచ్చాక తండ్రితో తనే చెప్పింది సమత.

"నాన్నా ! బావకి ఒక ఉద్యోగం దొరికింది" అంది ఉపోద్ఘాతంగా.

"ఉద్యోగమా ! ఎక్కడ " అని అడిగాడు ఆశ్చర్యంగా పరాత్పరరావు.

"రామాలయంలో"

" రామాలయంలోనా ? " అన్నాడు తెల్లబోయి.

"మరే రామాలయంలోనే, పూజారిగా."

"ఏడిసినట్టుంది తెలివి, పూజారి అవడానికి వీడికేంవచ్చు ? కనీసం కేశవ నామాలురావు – సంధ్య వార్చడంరాదు. అసలు దేవుడికి సాష్టాంగపడటమే రాదు. అలాంటివాడు పూజారి ఏమిటి నా బొంద ? "

"అదేమిటి నాన్నా అలా అంటావు. నేర్చుకుంటాడు. వూరికే వుండేకంటే ఏదో వ్యాపకంలో వుంటాడు గదా."

"ఆ ! వుంటాడు. ఎందుకుండడు ? ఏదో గవర్నమెంటు వారి ఆధీనంలోది ఏ దేవస్థానమో అయితే ఏదో కాస్త అర్చకులకు జీతం అనేది వుంటుంది. ఈ ప్రైవేటు దేవాలయంలో అతనికేం వస్తుంది ? " అన్నాడు బొత్తిగా యిష్టంలేనట్టు.

"ఏదోలే నాన్నా ! కొద్దిరోజులు ఆ అనుభవం కూడా సంపాదించనీ."

"ఏమో మీ యిష్టం, అక్కడ నైవేద్యాలవీ ఎవరు వండిపెడతారు మడి కట్టుకుని ? " అని అడిగాడు పరాత్పరరావు విసుగ్గా.

"అవి నేను వండిపెట్టి వస్తాలే నాన్నా !" అంది సమత భరోసాగా.

జరిగిన కథ – 5 : నవలా రచయిత నవీన్‌ను అభిమానిస్తుంటుందిసింహాళాదేవి స్వప్నతో హోటల్ కెళ్లిన అమలేశ్వర్ వినోద్‌బాబు రాకతో బిల్లు బాధనుంచి బయటపడతాడు సింహాళ మనస్సు నవీన్ చుట్టూ, నవీన్ ఆలోచనలు సింహాళ చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. నవీన్ సింహాళని మద్రాసుకు ఆహ్వానిస్తాడు. హరి తల్లి అంత్యక్రియలకు సమత తను కొంత ధన సహాయం చేయడమే గాకుండా తన స్నేహితులు దగ్గర కూడా ఇప్పిస్తుంది. సింహాళ నవీన్‌ను కలుసుకోను మద్రాసు వెళుతుంది. మద్రాసులోని ముఖ్యమైన ప్రదేశాలు నవీన్‌తో కలిసి చూసి మద్రాసు నుంచి తిరిగి వచ్చేస్తుంది సింహాళ. అమలేశ్వర్ తన స్నేహితుడు హరికి వచ్చిన సమస్యకు పరిష్కార మార్గం చూపమని సమతను అడుగుతాడు. హరి, అమలేశ్వర్ సమత దగ్గరకు బయలుదేరుతారు. సింహాళ నవీన్‌ను వివాహం చేసుకోడానికి నిశ్చయించుకుంటుంది. దానికి సింహాళ తల్లి తన అసమ్మతిని వెల్లడి చేస్తుంది. సింహాళ తన పెళ్లి విషయంలో తల్లిదండ్రుల మాటను లెక్క చేయదలచుకోలేదు. సాధ్యమైనంత త్వరగా నవీన్ దగ్గరకు వెళ్లను నిశ్చయించుకుంటుంది. సమత, అమలేశ్వర్–జాలయ్య దగ్గరకు వచ్చి వెండి గ్లాసు తాకట్టుపెట్టి యాభై రూపాయలు తీసుకొని హరి దగ్గరకు వెళుతారు. జాలయ్య దగ్గరి వెండి సామానంతా దొంగలించుకు వస్తాడు హరి. దానిని సమత, అమలేశ్వర్, హరి మూడు బాగాలుగా చేసి అమ్మేసారు. సమత తన భాగం డబ్బు అమలేశ్వర్‌కు ఇచ్చేస్తుంది. హరి తన భాగం డబ్బుతో టీ షాపు పెడతాడు. సింహాళ, నవీన్ మద్రాసులో కాపురం పెడతారు. నిర్మాత సినీ దర్శకులు అయిన చక్రధరరావు నవీన్ రాసిన కథను పిక్చరు తీయాలనుకుంటున్నట్లు, ఆ సంగతి మాట్లాడను చక్రధరరావు నవీన్‌ను ఆహ్వానించినట్లు నవీన్‌తో చెపుతాడు సంజీవరావు. వినోద్ అమలేశ్వర్‌కు గుడిలో పూజారి ఉద్యోగం ఇచ్చాడు.

"అంతేలే ! బోలెడు డబ్బులు పోసి డిగ్రీలు పుచ్చుకుని ఈ విధంగా భగవధ్యానంతో దేవాలయాల్లో రాంభజన చేసుకుంటూ గడపండి'' అంటూ అవతలకి వెళ్లబోయాడు.

"ఏదైనా మన మంచికే అన్నారు పెద్దలు. అది ఎందుకు వచ్చిందో కానీయండి.'' అంది రామభక్తురాలైన ప్రసన్నలక్ష్మి. ఆ మాటతో ధైర్యం పుంజుకుంది సమత.

"అవును నాన్నా ! వేరే ఏదన్నా ఉద్యోగం దొరికేదాకా ఇలా రోజులు గడవనీయండి— ఎక్కడన్నా ఉద్యోగం మంచిది దొరికితే అప్పుడే మానేయచ్చు. ఈలోగా కాస్త రామనామంతో బావని పునీతుడవనీయండి'' అంది నవ్వుతూ. ఇంక ఆ మాటతో పరాత్పరరావు పూర్తిగా తగ్గిపోయాడు.

ఆ మర్నాడే పూజారిగా గుళ్ళో ఛార్జి తీసుకున్నాడు ది గ్రేట్ అమలేశ్వర్ బి.ఏ. గారు. వినోద్ వచ్చి అన్నీ చెప్పి తాళాలిచ్చి వెళ్ళిపోయాడు.

ఆ గుడి చుట్టూ చక్కని చెట్లు— పూవుల మొక్కలు— ఒక ప్రక్కగా పంపు, ఒక పక్క చక్కని తులసి చెట్టు వుంది. ఆ చెట్టు పక్కన ఏం పెట్టాలనో ఒక గొయ్యి తవ్వి పెట్టారు. అది పూడ్చలేదు. అలాగే వుంది.

ఇవన్నీ పరిశీలించడం అయ్యాక "బావా ! నీ దగ్గర వున్న వెండి సామాన్లు అమ్మగా వచ్చిన డబ్బు బ్యాంకీలో వేశావా ?'' అని అంది సమత.

"వేయడం దండగ. నెలకి వంద తీసుకోందే జరగదు. వంద వంద చప్పున తీస్తే మనిద్దరి డబ్బు కలిపి వెయ్యి రూపాయలేగా ! పది నెలల్లో అయిపోతాయి. ఏదన్నా కొట్టు పెట్టుకుందామని అనుకున్నాంగదాని అదలాగే వుంచాను'' అని జవాబిచ్చాడు అమలేశ్వర్.

"ప్రస్తుతం ఓ రెండు వందలు దగ్గర వుంచుకో—ఎనిమిది వందలు బ్యాంకిలో వేస్తాను. నీకు వేరే ఖర్చులు ఏం వుంటాయి? తిండికి— పడకకి వెతుక్కోనక్కర్లేదుగా !''

"ఆ పద్ధతిలో మొత్తం వేసేయి—కాఫీలకి సిగరెట్లకి ఈ గుడిలో భక్తులు సమర్పించే వాటితో ఏమన్నా జరుగుతుందేమో చూస్తాను'' అన్నాడు అతను.

అలాగేనన్నట్టు తల ఆడించి ఆ పూటకి తడి బట్టలతో వంట చేసి పెట్టింది. సంధ్యావందనం పుస్తకం తెప్పించాడు.

రామష్టోత్తరం— సహస్రనామం వగైరా లున్న పుస్తకం—ఆంజనేయ సహస్రనామం వున్న పుస్తకాలు తెప్పించాడు. అక్కడే ఒక పక్క చిన్న శివలింగం వుంది.

అంత క్రితం పూజారి వుపయోగించినవన్నీ అధ్యయనం చేయసాగాడు.

"అభిషేకం చేయాలండీ'' అంటూ వస్తే అతను సమతకేసి దీనంగా చూశాడు.

"చేయిస్తారు.'' అంటూ సమతే అందుకుని చెప్పింది.

తను వెనక గుడిలో చేయించిన అభిషేకం పద్ధతిచెప్పి "ఈపుస్తకం చదువుతూ చేసేయి.'' అంటూ అవతలకి తీసుకుపోయి చెప్పింది.

స్వతహాగా సూక్ష్మగ్రాహి కనుక గ్రహించి అలాగే చేసి మాట దక్కించుకున్నాడు.

10

"హల్లో ! ఎవరండీ మాట్లాడేది ?'' సింహళ కంఠం మృదువుగా వినిపించింది.

"నేను సింహళా ! నవీన్‌ని.''

"మీరా ! ఏమిటి విశేషం ?''

"రాత్రికి నేను భోజనానికి రాను. జాగ్రత్తగా భోజనం చేసి పడుకో !'' అంటూ అవతల ప్రక్కనించి నవీన్ కంఠం వినిపించింది.

"అలాగే లెండి'' అంటూ ఫోన్ పెట్టేసింది సింహళ.


ఇలా అతను రాత్రికి రాను అంటూ ఫోన్ చేయడం ఈ వారంలో ఇది రెండవసారి.

సింహళ మెల్లగా గదిలోంచి ఇవతలకు వచ్చే సరికి వీధి గుమ్మం దగ్గర ఎవరో తారట్లాడటం గమనించి ఎవరన్నట్లు బయటకు వచ్చింది.

"నవీన్‌బాబుగారి యిల్లు ఇదేనాండి'' అని అడిగాడు అతను.

"అవును. మీరెవరు ?'' అంది సింహళ ఇంచుమించు నవీన్ లాగేవున్న అతన్ని చూస్తూ.

"నేను ఆయన తమ్ముడ్ని — నా పేరు ప్రవీణ్'' అన్నాడు పరిచయం చేసుకుంటూ.





జనవరి 30న ఆం.ప్ర. గవర్నర్ శ్రీ రామ్‌లాల్, ఆయన సతీమణి శ్రీమతి రామ్‌ప్యారీ అవనిగడ్డలోని గాంధీక్షేత్రాన్ని సందర్శించినప్పుడు తీసిన చిత్రం. శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి ప్రభావతీదేవి, కృష్ణాకలెక్టర్ శ్రీ హరినారాయణ, శ్రీ మండలి బుద్ధప్రసాద్‌లని కూడా చిత్రంలో చూడవచ్చు.

''అలాగా; రండి లోపలికి'' అంది ఆహ్వానిస్తూ.

అతను అనడమే తడవుగా సూట్‌కేస్ తీసుకుని లోపలకి వచ్చి సూట్‌కేస్ ఒక పక్కగా పెట్టుకుని కుర్చీలో కూర్చున్నాడు.

ఫ్లాస్కులోంచి కాఫీ కప్పులోకి వంచి అతనికి అందించింది సింహళ.

అలా వస్తున్న ఆమెనే రెప్ప వేయకుండా చూడసాగాడు ప్రవీణ్.

''అబ్బ! బంగారం బొమ్మలా వుంది.'' అనుకున్నాడు మనసులో.

''ఆయనకి ఫోను చేస్తాను.'' అంటూ లేచి వెళ్ళి ఫోను అందుకుంది.

''హలో నవీన్‌గారున్నారా ?''

''ఇప్పుడే అలా బయటకు వెళ్ళారు.''

''ఆయన వస్తే వారి తమ్ముడు ప్రవీణ్ వచ్చారు, రమ్మని చెప్పండి'' అంటూ ఫోను పెట్టేసింది.

ఈలోగా కాఫీ త్రాగడం పూర్తిచేసి కప్పు బల్లమీద వుంచాడు ప్రవీణ్

అతను ఆమెకి కొత్త. ఏం మాట్లాడాలో— ఎలా సంభాషణ పొడిగించాలో అసలు అర్థం కాలేదు.

''అన్నయ్య ఎక్కడికి వెళ్ళారు ?''

''ఆయన స్టూడియోకి వెళ్ళారు. ఆయన కథ ఏదో సినిమా తీస్తున్నారు గదా! రచయిత కూడా పక్కన వుండాలని అన్నారట డైరక్టరు గారు. మాటలు రాయమన్నారనుకుంటాను'' అంది సింహళ.

''అలాగా, ఈవిషయం నాకు యింతవరకూ తెలియదు'' అన్నాడు సంతోషంగా.

''మీరు ఎక్కడ వుంటారు ?''

మారేడుదళం

''నేను కువైట్ నించి వచ్చాను. అక్కడ నాకు ఉద్యోగం — శలవుపెట్టి వచ్చాను.'' అన్నాడు ప్రవీణ్.

''ఇదేనా మీరు రావడం ?''

''ఇంచుమించుగా అంతే చెప్పాలి. వస్తూ మామూలుగా ఇదివరకున్న ఇంటి దగ్గరకు వెళ్ళాను — అక్కడ అన్నయ్య వుండటంలేదని తెలిసింది. ఎంక్వయిరీ చేస్తే ఇక్కడి అడ్రసు దొరికింది. చూసి పోదామని వచ్చాను.''

ఆ మాటతో ఇతను అన్ని విషయాలూ తెలుసుకునే వచ్చాడని గ్రహించింది సింహళ.

''మీరు కాసేపు విశ్రాంతి తీసుకోండి''

కృత్రిమ గుండె!

జపానుకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు కృత్రిమ గుండెను తయారుచేశారు. ఇది చిన్న సైజులో మోసుకొనిపోవటానికి వీలుగా ఉండగలదు. దీని తయారీలో ముగ్గురు హార్డ్‌వేర్ వ్యాపారస్థులు సహకరించారు. ఈ కొత్త కృత్రిమ గుండెను శరీరం సజావుగా స్వీకరించగలదని వీరు తెలియచేశారు. దీనిలోగల మైక్రో కంప్యూటర్లు, విడి భాగాలు కలసి 16 కి.గ్రాముల బరువు ఉంటుంది. దీని బరువును 10 కి.గ్రాములకు తగ్గించటానికి కృషి చేస్తున్నారు. ఇది ఒక మోటారు సహాయంతో పనిచేస్తుంది. దీనిలో ఒక సిలిండరు, నాలుగు స్టార్టర్లు ఉంటాయి.

అంటూ మంచం వాల్చి దుప్పటి దిండు వేసింది.

ప్రవీణ్ మాట్లాడకుండా పడుకున్నాడు.

సింహళ గబగబా వంట గదిలోకి వెళ్ళింది.

కాస్త శనగపిండి వుంటే నాలుగు ఉల్లిపాయలు తరిగి పకోడీలు వేయడానికి ఉపక్రమించింది.

పనిమనిషిని పంపి పాలు తెప్పించింది. ఇవన్నీ ఒక కంట గమనిస్తూనే వున్నాడు ప్రవీణ్.

ఈ అమ్మాయి చాలా అందమైంది — చురుకైంది. చిన్నవయసు. ఇలాంటి పిల్ల అన్నయ్యకి దొరికిందంటే అదృష్టమేమరి.

అనూరాధ వదిన ఈమెతో పోలిస్తే అనాకారి అనే అనవచ్చు. కాని అన్నయ్యకి ఈమెకి వయస్సు చాలా తేడావుంది. ఎందుకీ ప్రణయాలు అన్నయ్యకి ? అనుకున్నాడు మనసులో.

వేడివేడి పకోడీలు సర్దిన ప్లేటు, గ్లాసు నిండా నీళ్ళు తీసుకుని అతని ముందుపెట్టింది సింహళ.

''ఎందుకండీ ఇప్పుడింత శ్రమపడి చేశారు ?'' అని అడిగాడు.

ఆమె తనకంటేకూడా చిన్నదిలా కనిపిస్తోంది. అలాంటి ఆమెని వదినా! అని పిలవబుద్ధి కావడం లేదతనికి.

''శ్రమేముందిలెండి'' అంటూ చిరునవ్వుతో జవాబిచ్చి తిరిగి వంటగదిలోకి వెళ్ళిపోయింది.

వంట చేస్తున్నా ఆమె మనసంతా నవీన్ మీదే వుంది. తన ఫోన్ అతనికి అంది అతను త్వరగా వచ్చేస్తే బాగుండు అనుకుంటోంది మనసులో.

వంట అయింది —

''ఏమండీ! స్నానం చేస్తారా ?'' అని అడిగింది.

''ఆ! చేస్తాను.''

ఆ మాట విని బాత్‌రూంలో నీళ్ళు పెట్టడానికి వెళ్ళిపోయింది సింహళ. సూట్‌కేస్ తెరచి అందులోంచి లుంగీ, టవలు తీసుకుని ఆమె వెనకే పెరటిలోకి వచ్చాడు.

ఆమె తప్పుకోగానే అతను బాత్‌రూంకి దారి తీసాడు.

అతను స్నానంచేసి వచ్చాక తను వెళ్ళి స్నానాదికాలు ముగించుకుని చక్కగా ముస్తాబయింది సింహళ. వద్దు వద్దను కుంటూనే ఆమెకేసి చూశాడు ప్రవీణ్. ఆ ముస్తాబు పెద్దగా లేకపోయినా స్వతహాగా అందమైన సింహళ ఆ చీరలో అతని కళ్ళకు రంభలానే కనిపించింది.

''ఇంతవరకూ రాలేదేం అన్నయ్య ?'' అని అడిగాడు.

''అసలీ రాత్రికి రావడం ఆలస్యం అవుతుందని ఆయన ముందే ఫోను చేశారు.

మీరు వచ్చారని రమ్మని నేను ఫోనుచేశాను. అప్పుడసలు ఆయనలేరు. ఎక్కడికి వెళ్ళారోమరి. వస్తే చెప్పమని చెప్పాను'' అంది సింహాళ.

''అలాగా ! అయితేనేనలా ఓ పావుగంట బయటకు వెళ్ళిరానా ?''

''మీ యిష్టం – వెడితే వెళ్ళండి. కాని వంట అయిపోయింది. భోజనానికి పెందరాళే రాకపోతే వేడి చల్లారిపోతుంది'' అంది నవ్వుతూ.

''వస్తాను. ఒక పావుగంటే'' అంటూ చెప్పులు వేసుకుని బయటకి వెళ్ళిపోయాడు.

సింహాళ పుస్తకం చేతపట్టుకుని కూర్చుంది.

సరిగ్గా చెప్పినట్టుగానే పావుగంటలో వచ్చేశాడు ప్రవీణ్.

''అన్నయ్య రాలేదుగా !''

''లేదు.''

''పోనీ స్టూడియోకి వెళ్ళిరానా ?''

''మీరు ఇటు బయలుదేరగానే ఆయనటు బయలుదేరితే ?'' అని అడిగింది సింహాళ.

''నిజమేలెండి'' అన్నాడు ప్రవీణ్ కుర్చీలో కూర్చుంటూ.

మరో అరగంట గడిచిపోయింది.

''మీరు రండి... భోజనం వడ్డిస్తాను.'' అంది పుస్తకం మూస్తూ.

''అన్నయ్య రాలేదుగా ! మీరూ తింటానంటే వడ్డించండి – ఇద్దరం కలిసి భోంచేద్దాం'' అన్నాడు ప్రవీణ్.

సింహాళ గడియారంకేసి చూసింది. ఎనిమిది అయింది.

పుస్తకం బీరువాలో వుంచి మెల్లగా భోజనం వడ్డించడానికి లేచింది సింహాళ.

ఇద్దరికీ వడ్డించడం చూసి తనలో తనే సంతోషపడ్డాడు.

భోజనం కూడా కొసరి కొసరి వడ్డించింది. తృప్తిగా భోజనం చేశాడు. ఫాన్ ఆన్ చేసి ''పడుకోండి'' అని చెప్పి తన గదిలోకి వెళ్ళిపోయింది సింహాళ.

సరిగ్గా రాత్రి పదిన్నరకి వచ్చాడు నవీన్ – అదీ ఎలాగ ? ఫుల్ డోసుమీద.

అటు తిరిగి పడుకున్న తమ్ముడిని అతను గుర్తించలేదు. సింహాళ చేసిన ఫోను కూడా అతనికి అందలేదు.

ఎవరో వచ్చి తన యింట్లో పడుకున్నాడని అనుకున్నాడు. దాంతో ఉగ్రుడయి పోయాడు.

''సింహాళా ! ఎవడే వాడు ? ఎవడిని ఇంట్లోకి రప్పించుకుని కులుకుతున్నావు ? నేను ముసలాడినైపోయాననా ?'' అంటూ ఇష్టం వచ్చినట్టు అరుస్తుంటే ఉలిక్కిపడి లేచాడు ప్రవీణ్.

ఆ అరుపులకు హడిలిపోయింది సింహాళ.

''ఏమిటండీ ఆ మాటలు ? అతనెవరనుకుంటున్నారు? మీ తమ్ముడు.'' అంది రోషావేశాలను అదుపులోకి తెచ్చుకుంటూ.

'మూడ్' రకాలు

కోకిలలు మూడు రకాలు.
మంత్రిగారి
మనవరాలి బాలసారెకి
పద్యాలు రాసే కవులు
ఏలినవారి సొంత కోకిలలు.
విపణివీధిలో
ఏ చెత్త పగిలే ఆ చెత్త రాసి
సొమ్ము చేసుకునే కవులు
సంత కోకిలలు.
జన జీవిత శిశిరంతో పోరాడే
కవులు
వసంత కోకిలలు
చైతన్య వసంత కోకిలలు.

— రామసూరి

ఆ మాటకి కాస్త తగ్గాడు నవీన్.

అయినా ఏదో సామెతగా క్రిందపడినా పైన చెయ్యి తనదే వుండాలన్నట్టు అంత త్వరగా సింహాళ ముందు తగ్గిపోవడం ఇష్టం లేక,

''మా తమ్ముడా ! మా తమ్ముడెందుకు వస్తాడిక్కడికి ? అసలు మా తమ్ముడెవరో నీకు తెలుసా ?'' అని అడిగాడు తీక్షణంగా.

''ఏం ? మీ తమ్ముడెందుకు రాకూడదిక్కడికి ?'' ఎదురు ప్రశ్న వేసింది సింహాళ.

''వాడికి ఈ బ్రాంచి సంగతి తెలియదు – హెడ్‌క్వార్టర్స్ గాని !''

ఆ మాటకి నసాళం అంటింది సింహాళకి.

''ఆ విషయం లేచాక ఆయనగారినే అడగండి'' అంది మంటగా.

''అడగుతాను''. అంటూ గదిలోకి వెళ్ళిపోయాడు నవీన్ తూలుతూ.

ఈ సంభాషణంతా వింటూనే వున్నాడు ప్రవీణ్.

అతని మనసంతా వికలమైపోయింది. ఆ సమయంలో అతనికి లేవాలని గాని– అన్నగారిని పలకరించాలని గాని అనిపించలేదు అలాగే పడుకున్నాడు.

అతని కళ్ళముందు అనూరాధ గిర్రున తిరిగింది. ఆ క్షణంలో తను వచ్చిననాటి సంఘటన మనసులో మెదిలింది.

అతను సరాసరి అన్నగారింటికి వెళ్ళినప్పుడు బట్టలు సర్దుకుంటూ అనూరాధ కనిపించింది

''ఏమిటి వదినా ఎక్కడికి ప్రయాణం?'' అంటూ ముందుగా తనే పలకరించాడు.

తనని, తన రాకని ఆమె ఏమంత హర్షిస్తున్నట్టు కనిపించలేదు.

''నేను మా పుట్టింటికి వెడుతున్నాను'' అని జవాబిచ్చింది.

''అలాగా ! మా అన్నయ్య ఏరి ?''

''మీ అన్నయ్యా ! ఆయనగారి విషయం ఎవరిని అడుగుతావు ?'' అంది ముఖం గంటు పెట్టుకుని.

''ఏం ?'' అన్నాడు ఆశ్చర్యంగా.

''ఏముంది? ఆయనగారో గోపాలకృష్ణుడు. ఆయనగారిచుట్టూ గోపికలు. ఏ గోపికతో ఏ బృందావనం పోయాడో ఎవడికి తెలుసు ?'' ఫెడేలుమని జవాబిచ్చింది.


ఆ మాటకి తెల్లబోయాడు ప్రవీణ్ !

వెంటనే ఏం మాట్లాడలేకపోయాడు.

''ఏం ఆశ్చర్యంగా వుందా ?''

''ఆశ్చర్యమే మరి.''

''ఈ చిన్న మాటకే ఆశ్చర్యపడితే ఇంకేముంది ? ఆయనా, నేనూ విడిపోయాం. ఆయన నేను విడాకులు తీసుకున్నాం– అన్నీ అయ్యాయి– అందుకే నేను వెళ్ళిపోతున్నాను ''



మారేడు దళం

''అదేమిటి వదినా ? కథ అంత దూరం వెళ్ళిపోయిందా ?''

''ఆ ! ఆయనగారు ఓరంభని పెళ్ళాడాడు. ఈ మద్రాసులోనే త్యాగరాయనగర్‌లో కాపురం పెట్టారు— ఇంక నేనెందుకిక్కడ ? అది తెలిసి నేను విడాకులిచ్చాను— ఆయనసలు ఈ గుమ్మం తొక్కడం లేదు'' అంది అనూరాధ.

''అయితే ఆ అడ్రసు తెలుసా నీకు ?''

''ఆ రోడ్డు పేరు తెలుసు — ఏ నెంబరు ఇల్లో ఆ సందంతా తిరిగి కనుక్కో'' అంటూ వీధి పేరు చెప్పింది

ఒకవిధంగా అనూరాధే సుఖపడుతోందేమో!

పాపం ! ఈ అమ్మాయి ఎన్నెన్ని మాటలు భరిస్తోంది ? అనుకున్నాడు మనసులో దిగులు పడుతూ

తెల్లవార్లూ సింహాళ తన గదిలో పడుకుంది గాని నవీన్ గదిలోకి వెళ్లలేదు అది కూడా గ్రహించాడు ప్రవీణ్

తెల్లగా తెల్లవారి ముందు సింహాళే లేచింది అన్ని పనులూ చకచకా చేసుకుంటోంది

ఆ తర్వాత ప్రవీణ్ లేచాడు. అతను తమ సంభాషణంతా విన్నాడేమోనని భయపడి వంచిన తల ఎత్తలేకపోయింది సింహాళ. కాఫీ కలిపి తల వంచుకునే అతని ముందు పెట్టింది.

ఆ సమయంలో అతనికి ఆమెని చూడగానే చాలా జాలి వేసింది

ఆ తర్వాత సావకాశంగా ఏడున్నరకి లేచాడు నవీన్

అతన్ని ముందు ప్రవీణే పలకరించాడు ''బాగున్నావా అన్నయ్యా'' అంటూ

అతన్ని చూసి కాస్త తడబడినా సర్దుకున్నాడు నవీన్

''నువ్వుఎప్పుడు వచ్చావు ?'' అని అడిగాడు

''నేను ఇక్కడికి రావడం మటుకు నిన్న సాయంత్రం వచ్చాను'' అన్నాడు తాపీగా

నవీన్ మాట్లాడలేదు

''అయితే కువైట్‌నించి ఎప్పుడు వచ్చావు?''

''నిన్న ఉదయం మద్రాసులో అడుగు పెట్టాను ''

''ఓహో ! అయితే నిన్న పగలంతా ఎక్కడ వున్నావు ?''

''హోటల్లో భోజనం చేసి సావకాశంగా 3 గంటలకి వచ్చాను ''

''ఇక్కడ వుంటున్నామని ఎవరు చెప్పారు, నా అడ్రసు.''

''అనూరాధగారు ''

ఆ మాటకి మళ్ళీ నోరెత్త లేదు నవీన్.

''అయితే ఆవిడ అన్నీ చెప్పిందన్నమాట!''

''ఆ! ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది.''

''మరి పాప?'' కంగారుగా అడిగాడు నవీన్.

''ప్రస్తుతం ఆవిడలోనే వెళ్ళింది తర్వాత పంపిస్తుందట.''

నవీన్ మాట్లాడలేదు.

సింహాళ ముభావంగా తన పని తను చేసుకుంటోందే గాని ఈ సంభాషణలో కలగజేసుకోలేదు.

గబగబా కాఫీలు పెట్టడం—ఇడ్లీ వేయడం—వంట ప్రయత్నాలు చేసుకోవడం వీటితోనే ఆమె ఆ వంటగదిలో వుండిపోయింది.

సింహాళ వంట చేస్తున్నా మనసంతా వేదనా భరితంగానే వుంది

ఒక్కోసారి తల్లి కనిపిస్తోంది — మరోసారి తండ్రి కనిస్తున్నాడు — తన చదువు — తన స్నేహితురాళ్ళు అంతా తలా కాసేపు కళ్ళముందు గిరగిరా తిరుగుతున్నారు

సమత ఎలా వుందో, స్వప్న ఎలా వుందో అనుకోసాగింది. కాసేపు తన క్లాసును తల్చుకుని సంతోషపడుతోంది. భగవంతుడి దయవల్ల తను పరీక్ష ప్యాసయింది సెకండ్ క్లాస్‌లో. ఆ పైకి చదవాలంటే తనవల్ల అయ్యేపని కాదు కనక అంతటితో చదువు ఆగిపోయినట్లే.

తన హృదయం అంతా పూలమాలగా చేసి అర్పించిన నవీన్ చివరకు ఈ విధంగా తయారయ్యాడు.

తాగుడు — నోటికి వచ్చిన వాగుడు—తగని అనుమానాలతో తనని చంపుకు తింటున్నాడు.

''ఎలా బతకాలో ఏమో !'' అనుకుంది దీర్ఘనిశ్వాసం విడుస్తూ ఆనాడు ఉన్న ప్రేమ ఈనాడు లేదు తనంటే

చీటికీ మాటికీ కసురుకోవడం — ఎవరితో మాట్లాడినా అనుమానం. నోటికి వచ్చినట్టల్లా అనడం — నరకం రుచి చూపుతున్నాడుగాని స్వర్గం కాదు

మొదట్లో బాగానే వుండేవాడు — అతగాడి కథలు సినిమాకి ఎన్నుకున్న దగ్గర్నించీ పట్టుకుంది పాడురోగం అంతా.

డబ్బు వచ్చినా రాకపోయినా తాగుడు అలవాటయింది. దాని ప్రభావం కాబోలు — కనపడిన ప్రతి మగవాడితో తనకి సంబంధం అంటగడతాడు కూచున్నా — నుంచున్నా — ఏం చేసినా అతని దృష్టిలో తప్పే !

ఏదో ఆ అనేది నెమ్మదిగా అన్నా బాగుండు వూరంత కంఠంతో యాగీచేయడం

చివరికి కన్నవారిని ఎదిరించి అతన్ని నమ్ముకున్నందుకు, ఇంతదూరం వచ్చినందుకు తగినశాస్తి చేశాడు దేవుడు అనిపిస్తోంది

ఎందరి సమస్యలకో పరిష్కారాలు చూపిస్తూ ఎన్నో అద్భుతమైన నవలలు రాసి— ఉన్నతమైన పాత్రలను చిత్రించి పాఠకులను ఉర్రూతలూగించిన అతను —


తన స్వంత సమస్యలను జటిలం చేసుకుని— అనరానిమాటలతో చిత్రహింస పెడుతూ కన్నీటి కెరటాల మధ్య బతకమంటున్నాడు తనని, వలచిన వనితని.

ప్రేమించిన దానికోసం ప్రాణమైనా వదలాలి అంటూ పేజీలకి పేజీలు రాసిన అతను తన ప్రేమని తనని సుడిగుండాలపాలు చేస్తున్నాడు మరి తనది ప్రేమగా కనిపించడం లేదో — లేక తను అతని దృష్టిలో తన పాత్రల వంటి హీరోయిన్‌గా కనిపించడంలేదో — మరీ ఇంత దురదృష్టవంతమైన జాతకమా తనది— అనుకుంది బాధగా కళ్ళు వత్తుకుంటూ

(ఇంకా వుంది)

ఇటీవల న్యూఢిల్లీలోని తెలుగు కళాజ్యోతి ఆధ్వర్యంలో భరతనాట్య అరంగేట్రం ప్రదర్శించిన కుమారి తంగిరాల జయశ్రీ కర్నాటక గాత్ర సంగీతంలో కూడా ఎన్నో బహుమతులందుకున్న ఈ బాలిక వయస్సు 12 సంవత్సరాలు





ఈ ఏర్‌కండిషనర్‌నకు ఎలెక్ట్రిసిటీ అక్కరలేదు, భరించు ఖర్చులు చాలా తక్కువ, కంటికి కనబడదు, చూచుటకు హుందాగా వుంటుంది.

కాయర్: (కొబ్బరి పీచు)

ప్రజలు యీ దినములలో దీనిని అద్భుతమైన క్రొత్త విధములైన ఉపయోగములకు వాడుచున్నారు. "ఏర్‌కండిషనర్", యిలాంటి వానిలో మచ్చునకొకటి. కాయర్ (కొబ్బరి పీచు) ఉష్ణము నుండియు శబ్దము నుండియు కాపాడగల ఉత్తమమైన సాధనం, అంతే యిది మిమ్ము వేసవియందు చల్లగాను, చలికాలమనందు వెచ్చగాను వుంచుతుంది. శబ్దమును దూరం చేస్తుంది. కాయర్ (కొబ్బరి పీచు) తివాసీలు, గోడ చాపలు, ఫాల్స్ సీలింగులు, మీకు స్వాభావికమైన ఏర్‌కండిషనర్లుగా అనుకోవచ్చు.

మీరు ఆధారపడదగిన సుఖము:

రబ్బరుతో కలిసిన కాయర్ (కొబ్బరి పీచు) ఫోమ్‌మేట్రెస్ యిచ్చునంతటి సుఖము నిచ్చును. ఇంతేగాక అనేక విధాల ఆరోగ్యకరమైనది. మీ వెన్నుకు ఆధార మిచ్చుటకై యిది కొంచెం గట్టిగా వుంటుంది.

ఇందులో గాలి సులభంగా "యిటునటు" వస్తుంది. ఎక్కువ వెచ్చదనముగాని యెక్కువ చల్లదనముగాని పొందదు. ప్రపంచమంతటాగల యెముకల నిపుణులు మరియు డాక్టర్లు ఫోమ్‌న కంటే రబ్బరు కలిసిన కాయర్ (కొబ్బరి పీచు) నే యెన్నుకొంటారు.

మీరుకూడా రబ్బరు కలిసిన కాయర్ (కొబ్బరి పీచు)ను మీ ఇంటియందు, కారునందు ఆఫీసు నందు వాడుకొనవచ్చు.

20వ శతాబ్దంలో కాయర్ (కొబ్బరి పీచు)

కొంతకాలంగానే శబ్దం దూరంగా వుంచుటలో పరిమితమైన ఖరీదుగల ఉత్తమమైన సాధనంగా ప్రపంచమంతటా ప్రత్యేక అభిమానమును పొందింది. ఇది ఏర్‌కండిషనర్లలో ఏర్ ఫిల్టరుగా కూడా వుపయోగింపబడుచున్నది.

ఇక యిప్పుడు కాయర్ (కొబ్బరి పీచు)ను అనేక విధములైన క్రొత్త పద్ధతులలో ఉపయోగించుటకై కాయర్ బోర్డ్ పరిశోధనలు చేస్తున్నారు,

నూనెకు లేక నీటికి ఫిల్టరుగాను,

బొగ్గు గనులందు మరియు గొట్టపు బావులందు ఉపయోగించుటకు.

కొబ్బరిచెట్టు, మానవునికి ప్రకృతి ప్రసాదించిన బహుమతులలో యెంతో చక్కనిదిగా వేరుగాంచింది. అత్యుత్తమైన సరిక్రొత్త అవధులు అందుకొన మానవుడు అభివృద్ధి చెందుకొలది, వాని నమ్మకమైన పాత మిత్రము కూడా, వానితోనే ముందుకు సాగిపోవుచున్నది.

SAA/CB/3102/Tel



కాయర్ – కంటికి హుందాగా కనుపించుటయేకాదు, ఇది మీ కొఱకు పనిచేస్తుంది.

కాయర్ బోర్డ్

కొచ్చిన్-682 016

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. పి. ఎస్. – మట్టూరు

మనకు నచ్చని వ్యక్తులను గురించి ఆలోచనలు వద్దన్నా వెంటాడుతాయి. అవి రాకుండా కంట్రోల్ చేయడం ఎలా ?

★ వాళ్లని గురించి 'నచ్చిన' వేవేనా దొరుకుతాయా అని ఆలోచించడం ప్రారంభిస్తాను – నేనైతే !

పి. ఎన్. పి. – కార్వార్

దేశంలో యింకే సమస్యా లేనట్టు ప్రేమే కన్పిస్తుందేమిటి మీ శీర్షికలో ?

★ దేశానికేమోగాని మనిషికి ఆకలి తరవాత యిదే కద పెద్ద సమస్య ?!

వాస్తవానికి సత్యానికి తేడా ?

★ వాస్తవం జరిగినది; సత్యం జరగవలసినది !

పి. పి. ఎస్. – నందికుంట

నీతి కొందరికి బలహీనతగా వుంటుంది. అవినీతి కొందరికి బలహీనతగా వుంటుంది ఏది అసలైన బలహీనత ?

★ ఈ రెండింటికీ అతీతంగా వుండాలని అనుకోవడం

మీరు ఎలాంటి మనుషులను ప్రేమిస్తారు ? ఎవరిని ద్వేషిస్తారు ?

★ నేను అడ్డమైన వాళ్లనీ ప్రేమించను' అనవసరంగా ద్వేషం పెంచుకోను !

ఆత్మ – పరమాత్మ అంటే ?

★ ఆత్మ ఆకలిదప్పులతో అవసరాలతో అలమటిస్తుంది. అంతరాత్మ వీటి కతీతంగా వుండాలని ప్రయత్నించమంటుంది !

కె. ఎస్. ఆర్. – శివం

నేటి రోజుల్లో మీ దృష్టిలో ఆడదానికి అతి బరువైన పిశాచి ఏమిటండీ ?

★ ఆలోచించే బుర్ర

కె. ఎస్ ఆర్. – దామర

సుమారు పది సంవత్సరాల నుండి పెళ్లి ప్రయత్నాలు జరుగుతూవున్నా ఇంతవరకు వివాహం కాలేదు కాని నేను నిరాశ, నిస్పృహలతో గడుపుతున్నాను నేను చేసుకున్న పాపమా ?

★ ఏమిటి పెళ్లి కాలేదనే ?! పిచ్చి పిల్లా —ఆడపిల్ల అనేసరికి పెళ్లి ప్రయత్నాలు చేయడం ప్రారంభించడం తల్లితండ్రులు తమ బాధ్యతగా భావిస్తారు. కాని పెళ్లి కానంత మాత్రాన కృంగిపోవడం దేనికి ? పెళ్లైనా ఆడదానికి జీవిత ధ్యేయం ఆమె జీవితంలోనూ—అది ఒక భాగమే అనుకోగల్గాలి ఈ పదేళ్లలో—హాయిగా చదువుకుని, మంచి ఉద్యోగం చేస్తూ వుండి వుంటే – యిలాంటి నిరాశ వుండదు సరికదా – ప్రాణానికి హాయిగా వుండి వుండేది

ఎస్. పి. ఆర్. – ఫవర్ సిటీ

ఒకరికి పెట్టకుండా, ఒకరి నుండి తీసుకొనకుండా, ఏ చెడు అలవాట్లు లేకుండా, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రాత్రి భోజనం చేస్తూ పొదుపుగా కుటుంబాన్ని పోషిస్తూ నాలుగు డబ్బులు ఆదా చేసే వాడిపై మీ అభిప్రాయం క్లుప్తంగా చెప్పండి ?

★ బోర్ !

పి. బి. ఆర్. కె. – భువనేశ్వర్

మనిషికి కులానికి దగ్గిర సంబంధం వుందంటారా ?

★ మనిషన్నాక ఏదో కాలంలో పుట్టక తప్పదు, గిట్టకా తప్పదు ! కాని ఈ రెండింటికీ మధ్య కులాన్ని పట్టుకు వేలాడడం – ఒక్క రాజకీయ వాదులు చేసే పని

ఎస్. ఆర్. ఎల్. – ఇచ్ఛాపురం

మీ సహనాన్ని పరీక్షించే ప్రశ్న ఎవరేనా అడిగితే సమాధానం యిస్తారా ? వూరుకుంటారా ?

★ చూడ్డంలే – కొందరి ప్రశ్నలు ! సహనానికి గాడిదని. (భూమాతని కాదు ! గాడిద ఎప్పుడో ఒకప్పుడు తన్ననైనా తన్నుతుంది !)

ఎ. ఆర్. జి. – శ్రీకాకుళం

ధనమే అన్నిటికీ మూలం అంటారు, ధనమే అందరికీ విరోధం పెడుతుందంటారు ఏది నిజం ?

★ రెండూను సుఖం దుఃఖం కూడా ధనాన్ని అనుకునే వుంటాయి.

వాయుడు – హొన్నూరు

న్యాయవాది నల్లకోటు ధరించడంలో అర్థం ?

★ మనసు స్వచ్ఛంగా – ఎలాగా న్యాయంలాగా తెల్లగా వుంటుందని కబోలు – నాకు నిజంగా తెలియదు.

సామాజిక మర్యాదల నుంచి స్వతంత్రాన్ని కోరే ప్రేమ శ్లాఘనీయం అని మీరెలా అంగీకరిస్తారు ?

★ అంటే మీ ఉద్దేశ్యం – లేచిపోయిన వారిని ఎలా సమర్ధిస్తారనా ?! చిన్నవాళ్లని అర్థం చేసుకుందుకు ప్రయత్నించాలి. వాళ్లని వినడం కూడా అవసరమే ★





వాడాంమేం దిగుమతిచేసిన 6-12 కొసల్ని-మా టూత్ బ్రష్‌లోని ఆ కొసలు తాకిన ప్రతిసారీ మీ చిగుళ్ళకూ పళ్ళకూ యిక ఆరోగ్య చికిత్స

మాయాలు కొసలైతే, మీ చిగుళ్ళను గాయపరుస్తాయి మి పళ్ళ తాలూకు జీవిత కాలాన్ని తగ్గించేస్తాయి
అందుకే మరి ఒజెట్ సూపర్ డీలక్స్ టూత్ బ్రష్‌ను తయారు చేసేందుకోసం కేవలం దిగుమతిచేసిన 6-12 కొసలనే వాడతాం అంటే, ప్రపంచమంతటా సున్నితమైన నాణ్యతగల టూత్ బ్రష్‌లను తయారుచేసే వారు వాడే వాటినే వాడతాం మరి

ఒజెట్ టూత్ బ్రష్ కొసలు తాకిన ప్రతిసారీ, అవి మీ చిగుళ్ళను మర్దనచేసి, వాటిని ఆరోగ్యవంతంగా, దృఢంగా తీర్చిదిద్దుతాయి ఆరోగ్యవంతమైన చిగుళ్ళంటే, దృఢమైన గట్టిపళ్ళన్నమాట
ఒజెట్ కేవలం టూత్ బ్రష్ మాత్రమేకాదు- అది మీ చిగుళ్ళూ, పళ్ళూ-వీటి ఆరోగ్య చికిత్స.

ఇది **వోల్టాస్** ఉత్పాదన



ముట్టుకు చూడండిక ఆ అనుభవం పొందండిక. నొక్కి చూడండిక. అలా వొదిలెయండిక. చూడండిక. ఆ టూత్ బ్రష్ కొసలు యిక నెలల తరబడి ఎలా పనిచేస్తాయో ముచ్చటగా.

ఒజెట్ సూపర్ డీలక్స్ పళ్ళకి, చిగుళ్ళకి పూర్తిగా పనికొచ్చే బ్రష్



SPEER 88/83 TEL



ప్రతి జీవి పుట్టుకకూ ఒక అర్ధముంటుంది. పరమార్ధముంటుంది. భగవంతుని దృష్టిలో అందరూ సమానులే. అందరూ ప్రేమ పాత్రులే. ఆయన దృష్టిలో నిష్ఫలమూ- నిరుపయోగమూ, నిరాసక్తమూ గల వస్తువూ, ప్రాణీ వుండదు.

ఐనా – జన్మసంస్కారం – పూర్వజన్మ సుకృతం, జన్మజన్మల కర్మ ఫలమూలం విధికృతంగా మానవత్వంలో దైవాన్ని స్థాపించటం, మానవతతో దైవంకోసం ఆక్రోశించటం – దైవత్వంలోనే సంయోగం చెందటం అరుదు కాదు.



భవ బంధాలను త్రెంచుకుని రాగానురాగాల కతీతంగా దైవ సన్నిధికి వెతుక్కుంటూ వెళ్ళటం –

ప్రేమనూ, అభిమానాన్నీ – అనురాగాన్నీ, సర్వస్వాన్నీ భగవదర్పితం చేసి -

ఆయనకు దగ్గరవలేకా–దూరంగా వుండలేకా– విచిత్ర విరహంతో–

మృత్యువునే ప్రాణప్రదంగా, ప్రేమాతిశయంతో ఆహ్వానించే వాళ్ళుండటం అరుదు కాదు.

నిత్యజీవిత సంఘర్షణను తట్టుకుంటూ –

బంధాల మధ్యా–అనుబంధాల మధ్యా చిక్కుకుని కూడా –

భగవదర్పితమైన మనసుతో –

నిష్కామంగా–

జీవితాన్ని నడిపించుకుని–

ఆశించిన గమ్యం వైపుకు దారి తీసిన అదృష్టవంతులకు ఈ పుణ్య భూమిలో కొదవలేదు

ఐనా వారి ఆదర్శపు అడుగు జాడల్లో ఎందరు నడువగలుగుతున్నారు? ఎందరు జీవితాన్ని సాఫల్యం చేసుకుంటున్నారు !!!

" సర్వ ధర్మాన్పరిత్యజ్య మామేకం
శరణం వ్రజ
అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి
మా శుచః. ."

గీతామృతం ధారలుగా వర్షిస్తోంది ఆ మహనీయుని పెదాలు తన్మయతతో మధురంగా అందంగా కదులుతున్నాయి

తేనెలు కురుస్తున్నాయి

ఆ కళ్ళల్లో తేజస్సు వెలుగుతోంది కాంతులు కురుస్తున్నాయి. దయా, క్షమా, జాలీ, శాంతం, మృదుత్వం, అన్నీ కల్గిన దైవత్వం – పోటీలు పడుతున్నాయి.

ఆ విశాల ఫాలభాగం విచిత్ర కాంతితో మెరిసిపోతోంది – అతను గీతాచార్యుడా ? –

కాదు –

పామరులకు అర్ధమయే యోగీశ్వరుడా ? –

కాదు

అజ్ఞానులకు సులభసాధ్యుడా ? –

అంతకన్నా కాదు

మరి ఎవరు ? ? ?

*   *   *

కృష్ణారావు –

ఆయన చిన్నతనమంతా దుఃఖపూరితమే. ముద్దులు మూటగట్టే పసివాడిని తల్లి గుండెల మీద వేసుకుని 'జయదేవుని' అష్టపదులూ, కృష్ణతత్వాలూ – భాగవత కధలూ–కధలుగా–గీతాలుగా – శ్రావ్యంగా చెపుతుంటే వయసు కతీతమైన మానసిక పరిపక్వతతో – ఊకొట్టే వాడు అర్ధమైనట్టే చిరునవ్వు నవ్వేవాడు

గోరు గోరు ముద్దలతో కృష్ణతత్వాన్ని జీర్ణించుకునేవాడు – వేడి వేడి అన్నంతోబాటు గీతాసారాన్ని వంటబట్టించుకునేవాడు

ఇంట్లో నిత్యాగ్ని హోత్రం వెలిగేది – వేదాలతో – పురాణ ఘోషతో – గీతామృత ధారలతో – ఆ ఇల్లు వైభవోపేతంగా వుండేది

అన్న రామకృష్ణయ్య –

మహా పండితుడు, జ్ఞాని, మోక్షమార్గం తెల్సినవాడు. అగ్నిహోత్రంలా అపురూపంగా అన్పించేవాడు అరుదుగా మహోన్నతంగా కన్పించేవాడు అర్ధంకాని వ్యక్తిత్వంలో అతడు ఇముడ్చుకున్న తత్వాన్ని అర్ధం చేసుకోటానికీ – అతనిని అనుసరించటానికీ – చేసే ప్రయత్నం లోనే – తనకు తానే ఆ శ్రీకృష్ణుడికి అంకితమై పోయాడు కృష్ణారావు.

రామకృష్ణయ్య నమ్మిన దైవం శ్రీకృష్ణుడు.

రాధా మాధవుని కంకితమై అతనే లోకంగా – తన స్వామి కోసం – తన జీవిత లక్ష్యంకోసం– ఆశించిన పరమార్ధంకోసం వివాహితుడైయుండీ, విరాగిగా మారిపోయాడు మిగిలిపోయాడు

"రామకృష్ణయ్యా, ఇదేం ఖర్మరా– లక్షణంగా పెళ్లి చేసుకున్నావ్ పిల్లలతో కళకళ లాడుతూ నీ సంసారాన్ని నిలుపుకోవల్సింది–చివరికి నీ పాండిత్యం ఏన్నీ స్థితికి తెచ్చిందేమిరా –"

తల్లి కళ్ళల్లో తడి ఆరకపోవటం పాడిగా చూసేవాడు రామకృష్ణయ్య

"మా లక్ష్మికి పిల్లలంటే ప్రాణం. ఆ కృష్ణుడికే పుస్తె కట్టిన వాడివి– దాని గొంతు క్కెందుకూ ఉరి బిగించింది ? కాపరానికొచ్చిన

మొదటిరోజునుంచే— 'కన్నయ్యా— నల్లనయ్యా' అంటూ మంచం వదిలి ఎటో వెళ్ళిపోయే వాడివిటగా, అంతకాడి కెందుకయ్యా పెళ్ళి చేసు కున్నావూ. మెత్తటి కత్తితో గొంతు కొయ్య టానికా దాన్నెందుకలా ఉసురుపెట్టటం ? అది నిన్నేం చేసిందీ ?—''

''అరచేతిలో పువ్వులా పెంచుకున్నాం నీ నిత్యాగ్నిహోత్రంలో శలభంలా మాడిపోతోంది నీ కఠోర బ్రహ్మచర్యంతో నిలువునా కమిలి పోతోంది. ఏం పనయ్యా ఇది నీ కృష్ణుడిలాగే చెప్పాడా ? తను లక్షణంగా కాపురం చేసుకో లేదూ. ఒకరితో కాదూ— ఇద్దరితోకాదూ— వేల మందితో. నీ ప్రాణానికి మరో ప్రాణాన్ని అఘో రించమని చెప్పాట్టయ్యా—''

బావమరుదుల వంక నిర్లిప్తంగా చూసేవాడు.

నిజానికి వాళ్ళేనాడూ— ఈ గడప తొక్క లేదు చెల్లెలి యోగక్షేమాలు విచారించలేదు పెళ్ళిచేసి చేతులు కడుక్కున్న వాళ్ళేవిధంగానూ— ఏ రూపంగానూ ఈ ఇంటి బాధ్యతలు చూడ టానికి సిద్ధంగా లేరు ఇప్పటివరకూ

''రామకృష్ణయ్యా— అడక్కూడదుగానీ— ఈ వయసులో బ్రహ్మచర్యమేమిటయ్యా— వల్లకాడూ— అనకూడదుగానీ మీతో పెళ్ళైన వాళ్ళందరూ పుచ్చకాయల్లాంటి పిల్లలతో ఇంటికి నిండుదనాన్నీ— వంశానికి సార్థకతా తెస్తున్నారయ్యా-- పుట్టినందుకు అదేనయ్యా సార్థకత—నీకు తెలియందేముంది? అపుత్రస్య .''

శ్రేయోభిలాషులు చెవినిల్లుకట్టుతున్నా చెక్కు చెదరలేదు రామకృష్ణయ్య

జీవిగా పుట్టినందుకు— కర్మానుసారంగా వివాహం జరిగినందుకు— పిల్లల్ని కనే తీరాలా? వాంఛలేని సంసారం చేసే తీరాలా ?

కాస్తైనా చలించేవాడు కాదు

తన నియమంలో, నిష్ఠలో, రోజువారి

కర్మయోగి

కార్యక్రమంలో ఏమాత్రం మార్పుని అంగీకరిం చేవాడు కాదు

లక్ష్మితో జరిగిన వివాహం కేవలం దైవ సంకల్పంగా భావించాడు ఆ తరువాత తనలో వచ్చిన మార్పుకీ, మానసిక సంఘర్షణకీ, కళ్ళ ముందు కన్పించే దృశ్యాలకీ— మనసు పొరల్లో కలవరపెట్టే సంఘటనలకీ— భాష్యం చెప్పకోలేక పోయేవాడు

లక్ష్మిలో తన తల్లే కన్పించేదెందుకు ?— ఆ అందమైన కళ్ళల్లో, విశాల ఫాలభాగంలో — ఆప్యాయతను కురిపించే చూపులలో—అనురాగాల్ని వర్షించే భావనలో — అభిమానాన్ని చూపించే అంతరంగంలో ఆ గీతమాతే సాక్షాత్కరించే దెందుకని ?—

క్రొత్త పెళ్ళికూతురుగా—నునుసిగ్గుతో — పాల గ్లాసుతో— తన దగ్గరకొచ్చింది లక్ష్మి

అర్ధాంగీకారంతో జరిగిన పెళ్ళి తల్లి బలవంతం మీద వంశాభివృద్ధి కోసం చెయ్యబడిన పెళ్ళి

తన మనసుతో — తన పూర్తి అంగీకారం లేకుండానే—అందుకు నిమిత్తం లేకుండానే జరిగి పోయిన వివాహంలో తన కర్తృత్వం ఎంత వరకుందో తెలియకపోయినా — ఇంక ముందైనా బాధ్యతను స్వీకరించాలనే ఉద్దేశ్యంతో లక్ష్మికి దగ్గరవబోయాడు మనసుకు విరుద్ధంగా తల్లి ప్రోద్బలంతోనే— కానీ —

ఆవిడ కళ్ళల్లో కన్పించిందేమిటి?— ఎవరు కన్పించారు ?—

ఆ నీలమేఘశ్యాముని దివ్యమంగళరూపం — ఆ గీతాచార్యుని భువనైక రూపం జ్ఞానులకైనా అసాధ్యమై — అగోచరమయే ఆ జగన్నాథుని అపూర్వతేజం —

అవాక్కైపోయాడు —

నిశ్చేష్టుడైపోయాడు —

శరీరం వశం తప్పతోంది

మనసులో ఆ దివ్యాకృతే హత్తుకుని పోతోంది —

రామకృష్ణయ్య చూస్తున్నాడు —

లక్ష్మిని కాదు —

గీతాచార్యునిలో అంతర్గతంగా కన్పిస్తున్న గీతామాతని —

రామకృష్ణయ్య అణువణువూ తపించి పోతోంది —

కామంతో కాదు —

తమకంతో —

భవబంధాల కతీతమైన అనూహ్య స్థితిలో-

భావాతీతమైన విచిత్ర స్థితిలో —

భాష్యాని కందని వినూత్న స్థితిలో —

రామకృష్ణయ్య శరీరం— పండుటాకులా— వొణికి పోతోంది

చిరుగాలికైనా తట్టుకోలేని చిగురాకులా — చెలించిపోతోంది

అప్పటి దాకా అస్థవ్యస్థంగా వున్న మనసులో — గమ్యం సుగమం అవుతోంది — అంధకార బంధురమైన అంతరంగంలో — చిరు దీపపు వెలుగు వెన్నెలలా విస్తరిస్తోంది

అంతరాత్మ గమ్యం వైపుకు పరుగు తీస్తోంది

ఆత్మ అయోమయ స్థితిలోనే అంతరాత్మను అనుసరిస్తోంది.

నిస్సారమూ—నిరుపయోగమూ అయిన ఈ ఎముక గూడు చెలిస్తోంది.

ఆ చిరుదీపం ఆరిన మరుక్షణంలోనే — క్రుళ్ళి — నాశనమై — నామరూపాలు లేకుండా అంతరించిపోయే—ఈ శరీరంలో చలనం వస్తోంది

మరుక్షణంలోనే నిశ్చలమైపోతోంది.

ఆత్మ —అంతరాత్మల పరిధిని జేరుకోలేక— అవస్థలు పడుతోంది

అంతరాత్మ అఖండజ్యోతిలా వెలుగుతోంది

ఆత్మ నివురులా కప్పెయ్యబోతోంది

ఈ సంఘర్షణ ప్రాణాంతకం


ఈ అనుభూతి సామాన్యుల కసాధ్యం —

భావనల కతిదూరం

భాష్యాని కతీతం —


రామకృష్ణయ్యకి తెలుస్తోంది రామ కృష్ణయ్యకే తెలుస్తోంది. తనలోంచి ఒక అదృశ్యరూపం — ఒక శూక్ష్మరూపం — ఒక అఖండ తేజం — బలవంతాన వేరౌతోంది ఈ తుచ్ఛ శరీరానికి మరణ బాధను అందిస్తోంది అవ్యక్తమైన అనుభూతిని ఆత్మపరం చేస్తోంది— అంతరాత్మ జయిస్తోంది జయించింది

రామకృష్ణయ్య కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి — మనోమాలిన్యాన్ని తడిసిన ఆ కళ్ళలోనూ — విషయవాంఛల పొరలు తొలగిన ఆ హృదయంలోనూ —



పునీతమైన ఆ మనసులోనూ —
ఆ గీతాచార్యుడే కన్పిస్తున్నాడు —
ఆ జగన్నాథుడే అభయమిస్తున్నాడు —
అందంగా — ముద్దుగా—ఠీవిగా — భువనైక మోహనుడైన ఆ పుణ్యమూర్తి పెదాలు చెలిస్తున్నాయి —
వాత్సల్యంతో కదలాడుతున్నాయి —
''తపస్వి భ్యోఽధిలో యోగీ జ్ఞాని భ్యోఽపి యతోఽధితః
కర్మిభ్యశ్చాధికోయోగీ తస్మాద్యోగీ భవార్జున''
తన్మయతతో — తన్మయత కలితమైన దివ్యభావనతో కళ్ళు మూసుకుని నిశ్చేష్టుడై — స్థాణువై — యోగిలా నిలబడిపోయాడు రామకృష్ణయ్య —
తన కృష్ణయ్య — హెచ్చరిస్తున్నాడు — బోధిస్తున్నాడు—కురుక్షేత్ర మహా సంగ్రామంలో
ఆ ధర్మక్షేత్రంలో ఆ పుణ్యభూమిలో ఆ దివ్య రథంనుంచి — కోటి సూర్య ప్రభాత మానుడైన ఆ నీలిమేఘశ్యాముడు
ఆ లీలామానుషుడు —
ఆ జగన్మోహనుడు
ఆదరంతో — చెయ్యి అందించి — ఆసరా ఇచ్చి — తనని రథం దింపుతున్నాడు —
ఏమిటీ ఆశ్చర్యం ?
ఏమిటి అనుభూతికి అర్థం ?
తనకు ఆసరా ఇస్తున్నదెవరు ?
అంత అదృష్టానికి అర్హుడైన తనెవరు ?
ఆ పార్థుడి రూపం తనలోనూ—
పార్థసారథి రూపం— ఆ ఆకృతిలోనూ స్పష్టంగా కన్పిస్తోంది—
—వున్నదేమిటి ? —
ఐతే తను అర్జునుడా ? —
తను నరుడా ? ? ? —
ఆ నారాయణుడి ఆత్మబంధువు తనేనా ?—
నర నారాయణులకున్న — అవినాభావ సంబంధం ఇంత బలవత్తరమైనదా ? —
ఇంత అనూహ్యమైనదా !!!! —
తెరిచూడలేని ఆదివ్యమూర్తిని ధైర్యంగా చూశాడు—
ఆశ్చర్యంతో చూడగలుగుతున్నాడు —
ముకుళిత హస్తుడై క్రిందకు వాలిపోయాడు—
అపస్మారకంలో కూడా చెవుల్లో అమృత ధారలు కురుస్తున్నాయి—
''యోగి ఐనవాడు—
తపస్వి కన్ననూ— శాస్త్ర జ్ఞాన ప్రవీణుని కన్ననూ — కర్మలు చేయువాని కన్ననూ — శ్రేష్ఠుడు—
శ్రేష్ఠుడు !!! —
శ్రేష్ఠుడు !!! —
అందుకే నువ్వు యోగివి కావాలి !!! —
యోగివి కావాలి—
నువ్వే యోగివి కావాలి— !!!!
రామకృష్ణుడు అపస్మారకంలో వున్నాడు—
ఐనా—మేధస్సులో చలనం —
అంతర్గతమైన ఉద్వేగం
అంతరాంతరానుగతమైన స్పందన—
—విచిత్రంగా వదలటంలేదు —
అశరీర వాణిలా నీడలా వెన్నాడుతూనే వుంది.
బాహ్యస్మృతి లేకపోయినా—
అంతర్గత శక్తి మనసును స్వాధీనపరుచుకుంటోంది—
మైనపు ముద్దలా తనలో ఇముడ్చుకుని —తన ఇచ్ఛ ప్రకారం మలచుకోటానికి ప్రయత్నిస్తోంది—
అశక్తమైంది మనస్సు కూడా —
''ప్రయత్నాద్యత మానస్తుయోగీ సంశుద్ధ కిల్బిషః
అనేక జన్మసంసిద్ధస్తతోయాతి పరాంగతమ్ ''
''పట్టుదలతో ప్రవర్తించు యోగి— పాపరహితుడై, అనేక జన్మలలో చేసిన అభ్యాసముతో యోగసిద్ధిని పొందిన వాడై—
చివరన—మహోత్కృష్టమైన మోక్షాన్ని అందుకుంటున్నాడు,''
అది నీ కెందుకు సాధ్యం కాదు ???
ఎందు కసాధ్యమౌతుంది ?
''యేహి సంస్పర్శజాభోగా
దుఃఖయోనయ ఏవతే—
ఆద్యన్త వన్తః కౌన్తేయన
తేషు రమతే బుధః.''
విషయ భోగముల ఫలం దుఃఖం వీటికి బీజమే దుఃఖమయం. బుద్బుద ప్రాయాల కోసం విజ్ఞులు ప్రాకులాడరు—
విజ్ఞుడివికా—
విజ్ఞుడివికా—
విజ్ఞుడివికా— !!!
రామకృష్ణయ్య ఈ లోకంలో లేనట్లు వొరిగిపోతుంటే— క్రొత్త పెళ్ళికూతురు లక్ష్మి బిత్తరపోయింది
ఆ సమయంలో - అటువంటి సమయంలో ఏం చెయ్యాలో. . ఏది చెయ్యాలో అర్థం కాని స్థితిలో అతనికి ఆసరాగా నిల్చింది. భయాన్ని దుఃఖాన్నీ దిగమింగుకుని తన్లో తనే ధైర్యం చెప్పుకుంది. తన భవిష్యత్‌ని ఏ రకంగా మలుచుకోవాలో ఆ క్షణాన్నే తలచి ఊహించుకుంది.
ఆ మొదటి రోజును రామకృష్ణయ్య ఎప్పుడూ మర్చిపోలేదు.
మర్చిపోడు.
ఇష్టంలేక తను వేసిన అడుగు తన ఇష్టానికి వ్యతిరేకంగా మాత్రం వెళ్ళనివ్వని





క్షమ లక్ష్మిలో కన్పించింది.

అది చాలు తనకి—

తనని పూర్తిగా అర్థంచేసుకోగల స్థోమతా శక్తి కృష్ణారావు కున్నాయి.

ఇంకేం కావాలి తనకి ?

"కృష్ణ...—"

ఆ పిలుపులో వున్న తియ్యదనం ఆర్తితో, పిలిచింది.

"కృష్ణ...—"

"అన్నయ్యా—"

"నీకన్నీ తెల్సు... మీ వదినకు కొంతైనా తెల్సు...—"

"... ... ..."

"నువ్వు నన్ను అందర్లానే అనుకుంటున్నావా ?... అనుకోటంలేదు కదూ—"

అన్నయ్యలో అంతర్గతంగా అఖండ జ్యోతి వెలుగుతోంది.

అది గుర్తించిన కృష్ణారావు చిన్నగా నవ్వాడు.

"ఎందుకలా...—"

"అన్నీతెల్సీ తెలియనట్టడుగుతుంటేనూ." రామకృష్ణయ్య చిరునవ్వు నవ్వేవాడు.

"పోనీ నీకు తెల్సింది చెప్పు —"

కృష్ణారావు పెదాలు మధురంగా విచ్చుకున్నాయి.

"బంధురాత్మాత్మనస్తస్యయేనా
త్మైమేవాత్మనాజితః
అనాత్మనస్తు శత్రుత్వేవర్తే
తాత్మైమేవశత్రువత్."

ఎవరి మనసు ఇంద్రియములను జయించునో — ఎవరి ఇంద్రియాలు మనస్సుచే జయించబడినవో — అవి బంధువుల్లా ఉద్ధరిస్తాయి. ఎవని ఇంద్రియములు వోడిపోతాయో — అవి శత్రువుల్లా సాధిస్తాయి. ఈ నిజాన్ని ఆచరణలో పెట్టినవాడివి నిజమైన బంధువులూ — శ్రేయోభిలాషులూ ఎవరో — ఎవరు శాస్వతమైన సుఖాన్నీ — అనంతమైన శాస్వతానందాన్నీ అందించగలరో — అటువంటి ఆత్మబంధువులకి— ఆత్మబంధువునికి ఆప్తుడివి. నిన్ను నువ్వు జయించుకున్న నిజమైన విజేతవి. ఆ భగవంతుడ్ని — హృదయంలోనే బంధించుకున్నావు. అశాస్వతమైన బంధాలకి నేనూ అతీతంగా వుండగలనా ? —

నీ స్థాయిని అందుకోగలనా ? —

ఆ గోపాలుని కళ్ళ చూడగలనా ? —"

కృష్ణారావు కళ్ళు నీళ్ళతో తొణికేవి.

గుండెల్లో అవ్యక్తత భారంగా పేరుకునేది.

కృష్ణారావు చిన్నవయసులోనే మెట్రిక్ మొదటి శ్రేణిలో పాసయాడు. తప్పటడుగులే సరిగమలు పల్కించినట్టు — హృదయతంత్రులే వీణానాదాన్ని స్వంతం చేసుకున్నట్టు — రసానుభూతితో నిండిన అతని మనసు పసితనంలోనే సంగీత సాహిత్యానికి ఆత్మబంధువై నిలిచింది.

అతని చేతిలో వీణ రససిద్ధిని పొందేది అతని గళంలో నాదం కాలాన్ని స్తంభింపజేసేది సంగీతాన్ని పవిత్రమైన వరంగా — తపఃఫలంగా భావించిన అతనికి పరిపూర్ణత నందుకోవటానికి ఎక్కువ కాలం పట్టలేదు పరిపూర్ణ భక్తి భావాన్ని పుణికి పుచ్చుకున్న అతని గళంలో రాగం పవిత్రతని సంతరింపజేసుకుంది కృష్ణారావు దగ్గర ప్రత్యక్షంగా సంగీతం నేర్చుకునే అవకాశం లేని ఎందరో ఏకలవ్య శిష్యులయారు

కానీ — తులశమ్మ కొడుకుమీద పెంచుకున్న ఆశలు మరో పంథాలో నడిచేవి కృష్ణారావు తపస్సుగా భావించే ఈ సంగీతం తన ఆశలకు గొడ్డలిపెట్టు కావచ్చని భయపడింది పండిత వంశం వేదపురాణాలతో — నిత్యం పునీతమయే పవిత్ర గృహం చిన్నారి కృష్ణని చిలిపి చిందులతో — గీతాచార్యుని గంభీర వాగ్దేవితో ధన్యత చెందిన పవిత్ర స్థలంలో పుట్టి పెరిగినా — రామకృష్ణయ్యలా కాక ఈ కృష్ణయ్య — ఇంగ్లీషు కూడా చదవాలనీ — సరికొత్త సాంప్రదాయాన్ని సృష్టించాలనీ ఆశపడేది — అందుకే కృష్ణారావు చదువు మెట్రిక్‌దాకా సాగింది — ఐతే తల్లి ముచ్చటకి ఎన్నో అవరోధాలు వచ్చాయి

వివేకానందుని ప్రభావం కృష్ణారావుని నీడలా వెన్నాడింది

నిజమైన విద్యకి అర్థాన్ని స్ఫురింపజేసింది

గీత తత్వం—కృష్ణతత్వం, అర్థం చేసుకునే ప్రయత్నంలోనే కొంతకాలం గడిచిపోయింది గడిచిన కాలం తిరిగిరాదు ముందున్న కాలాన్ని మరింత సద్వినియోగం చేసుకోవాలి


కళ్ళు అశ్రుపూరితాలయాయి

చదివినవే తిరిగి చదవమనీ — మరింత అర్థం చేసుకుని, ప్రయోజనాన్ని సాధించమనీ — శాసిస్తున్నాయి

పరమార్థం ఆచరింప జెయ్యమని ప్రబోధిస్తున్నాయి గీతాచార్యుని ప్రళయకాల గర్జన, వివేకానందుని సింహగర్జన— మూలవిరాట్టులైన రాధామాధవుల అమృతమయ అనురాగ స్రవంతి— ఉక్కిరిబిక్కిరి చేశాయి కర్తవ్యం గ్రహించాక— గమ్యం కనిపించాక విరక్తి కలిగింది

''అన్నయ్యా— దేహి అంటూ ఒకడిముందు చేతులు కట్టుకుని, వాడి ఉదుగులకు మడుగులొత్తుతూ — వ్యక్తిత్వాన్ని చంపుకుని — పరమార్థాన్ని మరచి— బానిస బ్రతుకు బ్రతకాల్సిన అగత్యం నాకూ కలగకూడదనే అనుకుంటున్నాను పై చదువులు చదవకూడదనుకుంటున్నా నన్నయ్యా ఉద్యోగం అందించేది బానిసత్వం బానిసత్వాన్ని అందించే చదువు — తుచ్ఛమైందని తెల్సుకున్నాక — ఈ చదువు చదవలేనన్పిస్తోంది — ఆత్మనెందుకు చంపుకోవాలి ?— ఆత్మపరమైన దివ్యానుభూతులకు ఎందుకు దూరం కావాలి ?''

ఇ'వేమన' పద్యాలు



సిగ్గు విడువకున్న శివసౌఖ్యములు లేవు
తగ్గి మొగ్గకున్న సిగ్గువిడదు
సిగ్గువిడచువాడు స్థిరకాల జీవిరా
విశ్వదాభిరామ వినుర వేమ.

కృష్ణారావు ఎంతో విసిగినట్టు కన్పిస్తున్నాడూ — ఇంకా — ఇంకా — ఎంతో ఎదగాలని ఉవ్విళ్ళూరుతున్నాడు

నిశితమైన ఆలోచనా సరళీ —

పటిష్టమైన ప్రణాళికల తీరూ

నిర్దిష్టమైన ఆశలరూపం స్పష్టంగా కన్పిస్తున్నాయి

ఆ విశాలమైన కళ్ళల్లో విపరీతమైన కాంక్ష
ఆ కాంక్షలో తపన —
ఆ తపనలో జిజ్ఞాస —
ఆ జిజ్ఞాసలో వివేకం
ఆ వివేకంలో అమరత్వం —
ఆ అమరత్వంలో ఆత్మతత్వం —
చూసినకొద్దీ కన్పిస్తుంటే —
మళ్ళీ మళ్ళీ చూడాలన్పిస్తుంటే —
రామకృష్ణయ్య కళ్ళు చమర్చాయి

(ఇంకా వుంది)

కర్త - నీకు జోహార్లు

తులసి బాలకృష్ణ



ఓ వెలుగు వెలిగి అస్తమిస్తూన్న సంధ్యా సమయపు సూర్యబింబంలా వుంది ఆ వ్యక్తి ముఖారవిందం. చెరగని చిరునవ్వుతో, అరమూసిన కళ్లతో, రెప్పపడుతూండగ ఫోటో తీసినట్లుంది—

ఏ వూరివాడో
ఏ తల్లి బిడ్డడో
ఏ బిడ్డలకు తండ్రో

ఇక్కడ ఇలా ఎవ్వరూ గుర్తుపట్టలేని వూళ్లో ఎవ్వరికీ చెందని వ్యక్తిలా దిక్కులేని శవమై !! ఇంత అని ఖచ్చితంగా చెప్పలేం కాని, ఏభయి దాటి అరవయ్యో పడిలో పడ్డ వయస్సు విశ్వరహస్యాన్ని అర్థం చేసుకున్నంత తేజస్సు గుబురుగా పెరిగిన నల్లటి గడ్డంలో అందంగా తీర్చిదిద్దినట్లున్న తెల్లటి పాయలు పైకి విసిరేసినట్లు రోడ్డుమీద పరచుకున్న సముద్ర కెరటాల్లాంటి దట్టమైన కురులు పాలభాగాన చెరిగీ చెరగని బొట్టు అందమైన పంచెకట్టు పైన లాల్చీ కొద్ది దూరంలో పడ్డ శాలువా భుజం నుంచి జారి ముంజేతికి చుట్టుకున్న చేతిసంచీ, పాదాలకు అరజారిన ఆకు చెప్పులు, కాళ్లు బురద పట్టి వున్నాయి.

కళ్లప్పగించి, తెరుచుకున్న నోళ్ల మీద వేళ్లేసుకుని, శవం చుట్టూ దూరంగా వలయాకారంలో నిలబడి, వింతగా చూస్తున్నారు జనం అప్పటికే చాలాసేపు చూసిన వాళ్లు, పెద్ద మనుషులు అనిపించుకునే వాళ్లూ కింకర్తవ్యం అనే ఆలోచనలో పడ్డారు

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వాన కురిసి, చెరువులు, వాగులు పొంగి, వూళ్లకు వూళ్లు మునిగిపోతూండటంతో దారులు తెలుసున్న వాళ్లే ఇళ్లు కదలకుండా, ముడుచుకుని, ముసుగుతన్ని పడుకున్నారు ఈ ప్రొద్దున్న కదా తెరిపి ఇచ్చింది అల్లాంటిది—ఈ అభాగ్యుడు పాపం

ఒక్కళ్లూ తమకు తెల్సంటంలేదు — ''ఎవ్వరికీతెలవని వ్యక్తి ఈవూరెందు కొచ్చుంటాడబ్బా ? !'' తెరిచిన నోరు మూత పడలేదు ఆశ్చర్యంతో ఒక పల్లె యువతికి.

''అందులో రేత్రంతా ఏంవోనా ఏం లోకం ? శుబ్బరంగా నానిపోయాడు. జంఛన్ కాడ బస్సుదిగి, ఈ అయిదు మైళ్లూ వోన్లో తడుతూ, బురదలో పడుతూ లేస్తూ, సీకట్లో ఒంటరిగా వచ్చుంటాడు పాపం. పెద్ద పేణం, జీబురుమనే సీకటి, కంకర బెడ్డలెట్టి కొట్టినట్టు వోన, ముళ్లు, తొడలోతు బురద, ఎన్నడెరగని కొత్తదారి, దార్లో రెండు వాగులు. . పిచ్చిమడిసి పాపం గుండాగి పోదామరి ?'' అన్నాడొక తాత జాలిగా చూస్తూ.

''అస్సరే ఇప్పుడేటి సెయ్యడం — అది సూడండి ముందు'' చి(రుబు(రుమందొక కంఠం

''ఏటుందీ — ఈ ర బ ద్రు డు గో రి కి కబురంపితే సరి.''

''సర్లే. నానేవన్నా పంచాయితీ పెసిడెంట్నా శవాలు తగలెట్టేవోణ్నా నా కొడుకల్లారా అంటే? పైగా తూర్పు తెల్లారకుండా ఈసావు కబుర్లేంట్రా లమ్డీకొడకల్లారా అంటాడు ''

''ఛఛ అది కాదెస్. అసలు పరిత్తితి ఇదీ అని ఆరికి సెప్పడం ఇదాయకం కదామరి. సెప్పాక ఆరేటి సెయ్యమంటే అది సెయొచ్చు కాన్నువ్వన్నట్టు మహాకోపిట్టి మడిసి తిట్టినా తిడతాడు. అలాగని సెప్పకపోతే వూర్లో ఇంతిసేసం జరిగితే మొదట నాకు సెప్పాలని తెలవంద్రటా సవటనాకొడకల్లారా అంటాడు ఏటయితే అవుతుంది పదండి సెబుదారి ''

వీరభద్రుడుగారింటికి కబురు చేరిన విధం బెట్టిదనిన — ముందు పరుగులు తీసింది ... పిమ్మట వేగం తగ్గించి నడిచింది . ఆపైన సంశయించింది . ఆగింది . తెగింపుగా పరుగెత్తింది . భయం భయంగానే చేరింది.

వార్త వింటూనే వీరభద్రుడుగారి భ్రుకుటి ముడివడింది చెయ్యి ఫోనుమీద పడింది. రిసీవరు చెవిని చేరింది — ధ్వనిలేదు.

''చచ్చింది'' స్వగతంగా అన్నట్లుగా అన్నారు గుబురు మీసాల క్రిందుగా గంభీరంగా.

''లైన్లుపాడయిపోయుంటాయండి'' అన్నాడొక యువకుడు గబుక్కున

'మరే' అన్నట్లుగా కనురెప్పలుకొట్టారు వీరభద్రుడుగారు

అందరూ ఆ యువకుడివైపు జానపద హీరోని చూసినంత గొప్పగా చూసారు. వాడి ఛాతీ వుబికింది.

''పట్నం ఫోను కొట్టి పోలీసోళ్లకు చెబుదామనుకున్నాను ఇది కాస్తా చచ్చింది '' అని ఓ క్షణం తల పంకించి, ''మన వూరి మీదుగా చింతకాయల పల్లిగ్గాని వెళ్తున్నాడేమో ? ఆ వూరికి కబురెట్టండి ఎవళ్లైనా గుర్తుపడ్తారేమో చూడండి'' చుట్టూ ముట్టించి, పడక్కుర్చీలో వాల్తూ ఆదేశించారు.

''సింతకాయలపల్లికూ్కడా దారి సరిగ్గా లేదండిప్పుడు ''అన్నాడు యువకుడు హుషారుగా

చ్రరున వాడివైపు వీరభద్రుడుగారి చూపు పడడంతో "నువ్వు నోర్మూయ్యరా ఎదవా" అని వాడ్ని కసిరి, అన్నాడు తాత, "సిత్తం అయ్యా సింతకాయలపల్లికూడా మునిగిపోయిందనే సెప్పాలండి. అసలీ దచ్చినపు దిక్కున్తప్ప తతిమ్మా మూడు దిక్కులూ దారి లేదండి వాగులు పొంగిపోయి అంతా నీరేనండయ్యా"

"ఊ" అన్నారంతే కొడిగట్టిన చుట్టని విదుల్చుతూ ఆయన ముఖంలో బాధగాని, సానుభూతిగాని, ఆందోళనగాని ఏ కోశానా లేవు గంభీరంగా వున్నారు, అలవాటు ప్రకారం

అయిదు నిముషాలు చీమ చిటుక్కుమంటే వినిపించేంత నిశ్శబ్దం అందరూ నెమ్మదిగా మొహాలు చూసుకున్నారు తాత ధైర్యం చేసి అన్నాడు, "పోనీ పాపం పెద్ద మడిసి ఊరుగానూరు మనవే దహన సంస్కారం జరిపించేత్తే బాబయ్యా ?"

ఓసారి బెదురుతూన్న తాత కళ్లల్లోకి ప్రశాంతంగా చూసి, "చివరకి చేసేదదేలే కాని ఏ కులపోడో తెలియదుకదా చూడండి — మరో రెండు మూడు గంటలు ఎవ్వరూ గుర్తుపట్ట లేకపోతే ఎవడో ఒహడి చేత తీయించేస్తాంగాని, శవాన్ని అలా వుంచంకదా అంతకంటే మనమేం చేస్తాం" అనేసి, లేచి లోపలకు వెళ్లిపోయారు

అందరూ తెల్లబోయి మొహాలు చూసుకున్నారు ఎవడో ఒకడిచేత తీయించేయడానికి ఈయనగారి అవసరం, పెద్దరికం ఏముందీ ?! అంత కర్కశత్వమా మరీనూ ? చనిపోయిన వ్యక్తి వున్నతవంశానికి చెందినవాడులాగ, ఉత్తమ సంస్కారిలాగ, విద్యాధికుడులాగ కనబడుతున్నాడు కనీసం ఒకటి రెండు రోజుల్దాక శవాన్ని ఏదో విధంగా పట్నం చేర్చడానికయినా వీలుపడదు అక్కడయినా ఎదరొచ్చి గుర్తుపట్టుతారనే నమ్మకముందీ ? పెద్దలు పూనుకుని శాస్త్రోక్తంగా దహనం చేయించడం ప్రస్తుత కర్తవ్యం నీరుతీసి, ఊరుకి ప్రపంచంతో సంబంధాలు ఏర్పడ్డాక, పేపరు ప్రకటనద్వారాను, ఇతరత్రాను ఆయన బంధువులకి తెలియపరచొచ్చు కానీ ఎవరో ఒహరిచేత ! దారుణం !! నోరు మెదిపే ధైర్యం ఎవరికుందీ ?! తలొంచుకుని లేచారు

శవం చుట్టూ జనం సంఖ్య ఇప్పుడు బాగా పెరిగింది ఊరి అశేషజనం అక్కడే వున్నారు చ ·డగలిగినంతసేపు అదేపనిగా శవాన్ని చూడడం, ఆపైన దూరంగా జరిగి, జాలిపడడం, వేదాంతం చెప్పకోవడం తప్పించి, దహన సంస్కారం మేం జరిపిస్తామని ఎవ్వరూ ముందుకు రాలేదు కులం తెలియని వ్యక్తి కావడం కొందరికి, తెగించి ముందుకొస్తే వీరభద్రుడుగారికి ఏం కోపం కలిగించినవాళ్ల మవుతామోనని కొందరికి, భవిష్యత్తులో ఏ వివాదాల్లో చిక్కుకోవలసి వస్తుందోనని కొందరికీ అడ్డంకులయ్యాయి

తాత — శవానికి దగ్గరగా కూర్చుని, ముఖంమీద ఈగలు వాలకుండా తలగుడ్డ తీసి విసురుతున్నాడు క్రమేపీ ఎండెక్కుతోంది రెండ్రోజుల తర్వాత ఆ వూరిమీదపడ్డ మొదటి ఎండ

"ఎడ్మాష్టరుగోరొత్తున్నారు" అన్నాడు కిళ్లీబడ్డీ కూర్మావతారం గబుక్కున అందరూ గబగబా లేచి అటు దిక్కు చూసారు దూరంగా పంచె పైకెగ్గట్టి హెడ్మాష్టరు, వెనగ్గా ఆ వూరినుంచే వచ్చే మరి ఇద్దరు మాష్టర్లు గబగబా వస్తున్నారు

"ఎవరట్రా — ఎవరూ గుర్తుపట్టలేదా ఇంకా ?" వస్తూనే గాభరాగా అడిగారు హెడ్మాష్టరు

"అయ్ బాబప్పుడే తమ వూరుదాకా వచ్చేసిందేటండీ ఈ ఇసయం ?"

"చెరువు దగ్గర సూరబ్బాయి కనిపించి చెప్పాడు ఇంతకీ ఏ వూరువాట్ట ? ఎవ్వరూ గుర్తుపట్టలేదా ?" అంటూ శవం దగ్గరగా నడిచి, స్థాణువై నిలబడిపోయారు ఆ మూర్తిని చూస్తూ

"ఎవ్వరూ గుర్తుపట్టలేదండీ ఇలా మట్టిలోనే పడుంది శవం" అన్నదొక ఆడమనిషి కళ్లు ఒత్తుకుంటూ

"వీరభద్రుడుగారికి చెప్పారా ఎవరన్నా ?"

"సెప్పావండి మ[illegible]టసేపు చూసి, ఎవ్వరూ గుర్తుప[illegible]తే ఎవడోడిసేత ఈడ్పించేద్దాంలే అన్నార[illegible] [illegible]ాలిగాడు తాత

అందరి గుండెల్లోనూ కలుక్కుమంది

కాని ఎవ్వరూ బయటకు తేలలేదు

ఎవ్వరికీ ఏంచెయ్యడానికీ పాలుపోవడంలేదు

"మూడ్డానికి సామాన్యుడిలా లేడు ఎవరో మహానుభావుడిలాగే వున్నాడు ఇక్కడ అర్థాంతరంగా కన్నుమూసాడు పాపం" — హెడ్మాష్టరు అన్నారు

"బేంకి మేనేజరుగారొత్తున్నారు" అన్నాడొక కుర్రాడు హుషారుగా అన్ని తలలూ అటు తిరిగాయి మేనేజరుగారు స్కూటరు మీదొచ్చి అందరి మధ్య ఆగారు ఆ వూరికి ఒక్కటే బ్యాంకు, ఆయనొక్కడే మానేజరు, ఊరికంతకీ అదొక్కటే స్కూటరు

తోసుకుని తోసుకుని ముందుకొచ్చి విషయం చెప్పారు ఆయనకి

స్కూటరు స్టాండేసి, శవం దగ్గరకు నడుస్తూ, హెడ్మాష్టరు పెట్టిన నమస్కారాన్ని యధాలాపంగా అందుకుని, శవాన్ని పరీక్షిగా చూస్తూ, "ఈయనా ఈయన్నెక్కడో చూసానండి" అంటూ తల పంకించి, "ప ట్నం లో నా . ఉఁహుఁకాదు. మద్రాసులో మరే మద్రాసులోనే అక్కడ నేను క్యాషియర్‌గా పనిచేస్తున్నప్పుడీయన మా కష్టమరని నా అనుమానం" అంటూ హెడ్మాష్టరివైపు తిరిగి, "దిస్ ఫేస్ ఈజ వెరీ ఫెమీలియర్ వన్ టు మి మేష్టారూ" అన్నాడు

"నిజమే — ఎందుకో నాకూ చూసినట్లుగానే అనిపిస్తోంది సార్ కాని నేనెప్పుడూ ఈ జిల్లాదాటి వెళ్లరుగనే మీరు మద్రాసంటు. న్నా . రూ ? ఊఁ...?" అంటూ మూతి చుట్టూ కండువా తిప్పుకుని ఆలోచనలో పడి, చటుక్కున ఏదో మెరుపు మెరిసినట్లు అయి, గబుక్కున శవం దగ్గరగా కూర్చుని, చేతినుంచి సంచీ వేరుచేసి, అందులోని సరుకుని బయటకు తీసారు

అందరూ ఉత్కంఠతతో కళ్లార్పకుండా అటే చూస్తున్నారు

ఒక పంచె, లాల్చీ, తువ్వాలు, ప్లాస్టిక్ కాగితంలో చుట్టిన కొన్ని కాగితాలు బయట కొచ్చాయి బట్టలు ప్రక్కకుపెట్టి, ప్లాస్టిక్ కాగితం విప్పి, పుస్తకాల్ని పొందిగ్గా పట్టుకుని, సంచీలోకి చూసారు. ఇంకేమీ లేవు మేనేజరు గారుకూడా గొంతుక్కూర్చుని ఆత్రంగా చూస్తున్నారు పుస్తకాల్లో కొన్ని అచ్చయినవి, కొన్ని వ్రాత ప్రతులు. పుస్తకంమీద పేరు చదువుతూనే కళ్లెగరేసి, అన్ని అచ్చుపుస్తకాల మీద అదే రచయిత పేరుండడం గమనించి, గబుక్కున శవం ముఖంలోకి పరికించి చూసి, "అయ్యబాబోయ్, ఈయన సామాన్యుడు కాడండోయ్" అని గావుకేక పెట్టారు హెడ్మాష్టరు అందరికీ ఆత్రుత మరీ ఎక్కువ అయ్యింది "ఈయన 'కృత్తిక' అండీ" అనరిచారు మళ్లీ

అందరి నొసళ్లలోను భ్రుకుటి ముళ్లు పడ్డాయి "అంటె ?!" అన్నారు కొందరు "మీకు తెలుసా ?" అని కొందరు, "ఎవరో తొందరగా చెప్పండి" అని మరి కొందరు

"ఈయన మహాకవి అండి మా టెన్త్ క్లాస్ కుర్రాళ్లకు ఈయన పద్యాలున్నాయి కూడా"

"ఎవరూ మహాకవి కృత్తిక అంటారా ?" అన్నారు ఒక మాష్టారు ముందుకొస్తూ

"నిస్సందేహంగా ఇదుగో చూడండీ పుస్తకాలు, మిత్రుల కివ్వడానికి దగ్గర పెట్టుకున్నారు. అయ్యయ్యయ్యో చ్ఛచ్ఛ ఎంత ఖర్మ కాలిపోయిందీ ఏం మేనేజరు గారూ మద్రాసులో చూసిన జ్ఞాపకం అన్నారుగా — గుర్తుకు రావటంలేదూ ?"

మేనేజరుగారి కళ్లు మెరిసాయి "చెప్పాగా ఇందాకే—బాగా పరిచయమున్న ముఖమని."

"ఈయన కృత్తికే అంటారా ?"

"ఇంకా సందేహమా ? మద్రాసులో మా బ్యాంకి కష్టమరీయన ఈయనకోసం దాచి అన్నీ క్రొత్త నోట్లిస్తూ వుండేవాడిని. చటుక్కున గుర్తు రాలేదు కాని ఆ మూర్తి మాత్రం మనస్సులో వుండిపోయింది సినిమా

కవిగా ఈయనకు తిరుగులేదు నిర్మాతలు సంవత్సరాల తరబడి ఈయనింటి చుట్టూ తిరుగుతూంటారు'' అన్నారు మేనేజరుగారు — ముందస్తుగా తాను గుర్తుపట్టలేక పోయినందుకు తెగ బాధపడిపోతూ

''సినిమాల్లోనే ఏవిటండీ— యావదాంధ్ర దేశంలో ఈయన కసలు పోటీ వుందా ? ఏం కవిత్వం ఏంకవిత్వం. ఇలా అర్ధాంతరంగా ఖర్మకాలి ఈ మారుమూల దిక్కుమాలిన పల్లెటూళ్లో జీవితయాత్ర ముగించాడు కాని, ఇదే మద్రాసో హైద్రాబాదో అవుతే తెలుగువాడైన ప్రతివాడూ గుండెలవిసేలా రోదిస్తూ ఈయనగారి అంతిమయాత్రలో పాల్గొనేవారు కదండీ ?''

''మరే మరే అంత భారీఎత్తున మనం ఎలాగూ ఏమీ చెయ్యలేంకాని, శాస్త్రోక్తంగా దహనక్రియలు జరిపించి, హృదయ పూర్వకంగా నివాళులర్పిద్దాం వీరభద్రుడుగారి దగ్గరకు వెళ్దాం పదండి''

* * *

విషయం వింటూనే వీరభద్రుడుగారు విస్మయంగా చూసారు వాళ్ల ముఖాల్లోకి. ''కృత్తిక అనే పేరు పేపర్లలోనూ పత్రికల్లోనూ, కనబడుతూనే వుంటుంది ఆయన గురించి చాలా మంది చెప్పగా గొప్ప కవి అని నేనూ విన్నాను అయితే అంత గొప్పవాడు కేవలం చావడానికా అన్నట్లు మన వూరెందుకొస్తాడు ? ఒక్కళ్లకీ ఆయన బంధువుగాని, మిత్రుడుగానీ కాడే ?!! ఈ శవం, కృత్తిక ఒకరు కారని నా నమ్మకం'' అన్నారు ముఖం అడ్డంగా తిప్పుతూ

''లేదండీ. నేను పట్నంలో పని చేస్తున్న రోజుల్లో ఓసారాయనని మా స్కూలు వార్షికోత్సవాలకు ఆహ్వానించారు. ఇంకా ఒకటి రెండు సార్లు వేదికల మీద కూడా చూసాను'' అన్నారు హెడ్మాష్టరు నమ్మకంగా.

''అంతెందుకు నాకు బాగా పరిచయమున్నవాడని చెబాతున్నానుగా. మద్రాసులో నాకు పరిచయముండేది అయితే ఇప్పుడు నన్ను వెతుక్కుంటూ ఈ వూరొచ్చేంత పరిచయం కాదనుకోండి. ఆ రోజుల్లో నేనుకూడా కవిత్వం వ్రాసి చూపిస్తే చాలా బావుందని మెచ్చు '' అంటూ మేనేజరుగారింకా చెప్పుతూండగానే, మధ్యలో అందుకుని, ''మరయితే ఈయన మన వూరు ఎందుకొచ్చేడనేదానికి జవాబేమిటి ?'' అన్నాడు వీరభద్రుడుగారు.

ఒక్కరూ జవాబు చెప్పలేక పోయారు మౌనముద్ర వహించారు.

''ఏది ఏమయినా మీరిద్దరూ గుర్తుపడుతున్నారు కాబట్టి, ఆయన వద్దవున్న ఆధారాలని బట్టే నేనూ ఆయన కృత్తిక అనే నమ్ముతున్నాను''

కీర్తి - నీకు జోహార్లు

—అందరి ముఖాలూ వికసించాయి

''కానయితే ఇప్పుడేవిటి చెయ్యడం ? రోడ్లు బాగులేవు కనీసం ఫోనుకూడా పని చెయ్యడం లేదు అంతటి మహానుభావుణ్ణి గుట్టుచప్పుడు కాకుండా ఈ మారుమూల మనం దహనం చేసేస్తే ప్రపంచం హర్షిస్తుందా ? రేప్పొద్దున్న మనమీదకు దండెత్తి రారూ ?'' తన సందేహాన్ని వాళ్లముందుంచారు వీరభద్రుడుగారు.

రెట్టింపయిన వుత్సాహంతో ముందుకొచ్చి అన్నారు హెడ్మాష్టరు, ''అయ్యా, మీకు ఆ సందేహం ఏ మాత్రం అక్కరలేదు ఆయన ఈ వూరెందుకు వచ్చాడూ ఏమిటీ అనేవి మరి కొన్ని రోజుల్లో మనకెలాగూ తెలుస్తాయి. పోతే ఆయన మరణంలో ఏమీ కుట్రలేదు; శ్రమకి ఓర్వలేక వృద్ధుడయిన కారణంగా ఆయన మరణించాడు ఏమండీ—ఇటువంటి పరిస్థితుల్లో బంధువులకిగాని, పోలీసువారికిగాని శవాన్ని

అప్పగించే అవకాశం ఏకోశానా లేదు కాబట్టే, మీవంటి పెద్దలు పూనుకుని ఒక కారణజన్ముడైన మహాకవికి స్వయంగా దహన సంస్కారం జరిపించారని తెలిస్తే లోకం మీ కీర్తిని శ్లాఘిస్తుందిగాని, ఎన్నటికీ గర్హించదు కాబట్టి నిస్సంకోచంగా తమరు కార్యం నిర్వహించడం వుత్తమం''

''అంతేనండి'' అన్నారు మేనేజరుగారు

తల పంకించి ఆలోచనలో పడ్డారు వీరభద్రుడుగారు. ఇందులో తనకు కొంప మునిగేదేముంది ఒక అనాధ ప్రేతానికి జరిపే దహన సత్కారమంతే. అయితే మహాకవి కాబట్టి కొంచెం శాస్త్రోక్తంగా జరిపించితే, రేప్పొద్దున్న తనని జనం వేనోళ్ల పొగడుతారు పత్రికల్లోనూ, రేడియోలోనూ తన పేరు మారుమోగుతుంది. ఇతరత్రా ఆ వూరు దాటి తన పేరు పాకడానికి ఎలాగూ అవకాశం లేదు. ఇదే బంగారు అవకాశం, తన అదృష్టంకొద్దీ ఆ కవిగారు ఈ వూళ్లో ఆఖరి శ్వాస వదిలాడు.

* * *

ఊళ్లో నలుగురు పెద్దలూ కలిసి శవాన్ని అతిజాగర్తగా మోసుకొచ్చి, వీరభద్రుడిగారి చావడిలోకి చేర్చారు దహన సంస్కారానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి వీరభద్రుడుగారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు స్కూలుకి శలవిచ్చేశారు దక్షిణపు దిక్కుగా ఉన్న వూళ్లనుంచి ఇక్కడ స్కూల్లో చదువుకోవడానికి వచ్చేపిల్లలు, వూరి జనం అంతా కోలాహలంగా వుంది బ్రాహ్మణాగ్రహారం శాస్త్రిగారి కోసం కబురు వెళ్లింది—కర్మకాండ జరిపించడానికి

బ్యాంకు తెరచి సీట్లో కూర్చున్న మేనేజరుగారికి ముళ్లమీద కూర్చున్నట్లుంది. ఒకటి — తను ముందస్తుగా కవిగార్ని గుర్తుపట్టలేకపోయాడు రెండు — ఇంత తతంగం జరుగుతూన్నా తను బ్యాంకు తెరవక తప్పదు. తల పట్టుకుని కూర్చున్న ఆయనకి చటుక్కున ఓ ఆలోచన వచ్చింది ఒక్కసారిగా లేచి నిలబడి, క్యాషియర్తో, ''ఇదుగో మూర్తీ ఈ రోజు ట్రాన్సాక్షన్సేమీ వుండవు అంతగా ఒకటీ అరా వున్నా నువ్వు మేనేజ్ చెయ్యి'' అని చెప్పి, స్కూటర్ స్టార్టుచేసి దక్షిణపు దిక్కుగా వురికించాడు

పడుతూ, లేస్తూ, ఎలాగయితేనేం ప్రక్క వూరుచేరి శర్మగారింటి ముందు ఆగింది స్కూటరు గబగబా మెట్లెక్కి తలుపు తట్టారు తలుపులు తెరచుకున్నాయి ''శర్మగారున్నారామ్మా ?''

''ఉన్నారు కూర్చోండి''

''కూర్చునే టైంలేదు—త్వరగాపిలవండి''

శర్మగారి భార్య లోపలకు పరుగెత్తి, భర్తను పిలుచుకొచ్చింది ''ఏమిటండీ ఏమయ్యిందీ ?''

''ఇప్పుడేమీ చెప్పే టైములేదు. మీరు చొక్కా తగిలించుకుని, నాతో బయల్దేరాలి.''

ఇద్దరితోనూ ముందుకు వురికింది స్కూటరు

''ఏమిటి మేనేజరుగారూ—ఏం జరిగిందీ?''

''ఘోరం జరిగిపోయింది''

ముచ్చెమటలు పోసాయి శర్మగారికి. ''ఏం జరిగిందో చెప్పండి బాబూ'' గుండెలదురుతుండగా అడిగారు

''మద్రాసునుంచి మీ కోసం వచ్చిన కృత్తికగారు మా వూర్లో మరణించారు.''

ఉలిక్కిపడి, ఆశ్చర్యంగా అన్నారు శర్మగారు, ''కృత్తిక అంటే మీరనేది కవిగారి గురించా ?''

''ఆహా ఆయనే''

''ఏవిటి మీరు మాట్లాడేది — కృత్తికగారేమిటి. నాకోసం రావడం ఏమిటి మీ వూళ్లో మరణించడం ఏమిటీ ?!!!''

''చూస్తారుగా..'' అతికష్టంగా నడుస్తోంది స్కూటరు బురదగానూ, ఎగుడు దిగుడుగానూ వున్న బాటలోంచి.

శర్మగారి మెదడు ఆలోచనలతో వేడెక్కు తోంది తనూ కవిత్వాలు వ్రాస్తాడు కాబట్టి, కొద్దోగొప్పో పేరున్నవాడు కాబట్టి, కృత్తిక గారితో కొద్దిగా పరిచయం వున్న మాట నిజమే. అయితే మాత్రం—ఆయన తనని వెతుక్కుంటూ, వానల్లో, వరదల్లో !!

"మా యధాశక్తి మేం మహాకవికి దహన సంస్కారం జరిపించి, నివాళులర్పిస్తున్నాం రేపు ప్రపంచానికి ఈ విషయాన్ని చాటవలసిన వాళ్ళు మీరే" వీరభద్రుడిగారి ఇల్లు చేరుతూం డగా అన్నారు మేనేజరుగారు

శర్మగారేమీ మాట్లాడలేదు.

స్కూటరు కొంచెం దూరంగా ఆపి, ఇంట్లోకి బయల్దేరారిద్దరూ

అప్పుడే అగ్రహారం నుంచి శాస్త్రిగారూ, మరికొందరు బ్రాహ్మలూ వచ్చారు వీరభద్రుడి గారి ఆధ్వర్యంలో జరుగుతూన్న ఖర్మకాండని తాము జరిపించబోతున్నందుకు, తమకు ముట్టబోయే సంభావనలను తలుచుకుంటూ ఆనందంతో వుబ్బితబ్బిబ్బవుతున్నారు వాళ్ళు

"ఈరోజు వూరందరికీ భోజనాల్ట" అంటున్నాడొక కుర్రాడు సంతోషంతో ఎగిరి గంతేస్తూ

జనాన్ని అదుపు చేయడమే కష్టంగా వుంది

పెళ్ళి జరుగుతున్నంత సందడిగా వుంది

వీరభద్రుడుగారి ఆధ్వర్యంలో మంచి కార్యమైనా, అశుభ కార్యమైనా అంత హడావుడీ మామూలే.

పిచపిచలాడుతూన్న గుండెతో శర్మగారూ, ఉరకలేస్తూన్న గుండెతో శాస్త్రిగారూ గబగబా శవం దగ్గరకు చేరి, శవం ముఖంలోకి చూసి, నిశ్చేష్టులై, శిలాప్రతిమల్లా నిలబడిపోయారు—

"కృత్తికే కదూ — దారుణం జరిగిపోయింది శర్మగారూ" అన్నారు మేనేజరుగారు శర్మగారి కొక్కరికే వినిపించేలాగ.

శర్మగారు జవాబివ్వలేదు

మేనేజరుగారికి కంగారు పుట్టింది గబగబా ఇటూ అటూ చూసారు వీరభద్రుడుగారు ఏవిటన్నట్లు చూస్తూ తలాడించారు.

"ఏవిటి శర్మగారూ — కొంపతీసి ఇతగాడు కృత్తిక కాదా ఏమిటి ?" గాభరాగా గొణిగారు మేనేజరుగారు. కృత్తికే కనక కాకపోతే వీరభద్రురుగారు తనని, హెడ్మాష్టర్ని ఊరు మధ్యగా వుప్పు పాతర వేయించేస్తారు

"ఏమిటేదో ఇద్దరూ సందేహిస్తున్నట్లుగా వున్నారు" అంటూ అక్కడికొచ్చారు వీరభద్రుడు గారు

గద్గదికతో అన్నారు శర్మగారు — "ఏమీ లేదండి. పది సంవత్సరాల పరిచయం ఈనాటితో బూడిదపాలయి పోతోంది కదాని" అంటూ దుఃఖానికి లొంగిపోయి, చేతుల్లో ముఖం దాచుకున్నారు.

'హమ్మయ్య' అని వూపిరి పీల్చుకున్నారు మేనేజరుగారు

"ఎన్నో సార్లు వారిని మా యింటికి ఆహ్వానించాను అలాగేలే అంటూ దాటించేసే వారు నేను తీసుకువెళ్తాను రండీ అంటే మాట తప్పించేసేవారు. ఇలా ఒంటరిగా బయల్దేరి .. ఈ నిర్భాగ్యుడికోసం " దుఃఖం ఆగింది కాదు

ఓదార్పుగా ఆయన భుజం తట్టి, "ఏది ఏమయినా మీ కారణంగా ఓ మహానుభావుడికి మా చేతుల మీదుగా అంతిమయాత్ర ఏర్పాటు చేసే భాగ్యం మాకు దక్కింది మా శక్తికి తగ్గట్లు ఏ లోటూ రానియ్యడంలేదు. ఈ విషయాన్ని ప్రపంచానికి మీరెలా చాటుతారో" అంటూ, కుడిప్రక్కకు తిరిగిన వీరభద్రుడుగారు ఆశ్చర్యంతో, "ఏమిటిశాస్త్రిగారూ ఏమయ్యిందీ" అన్నారు

తలపట్టుకుని కూలబడిన శాస్త్రిగారు, "ఏమి లేదయ్యా! ఈ మహాను భావుడెవరో నాకు తెలియదు. కానీ చూడగానే ఎందుకో గుండెల్లో గునపం గుచ్చినట్లయ్యింది ఎంతో ఆత్మీయుణ్ని కోల్పోయినట్లుగా అనిపించింది ఈ ఖర్మకాండ నేను నిర్వహించలేను" అన్నారు బాధగా

"అలా అంటే కాదు మీరు నిర్వహించక తప్పదు."

"అయితే ఒక్క షరతు—మన్నించాలి"

"ఏమిటి ?"


"నేను ఒక్క పైసా కూడా తీసుకోను. స్వచ్ఛందంగా నిర్వహిస్తాను"

"ఊఁ మీ ఇష్టం"

* * *

చితిమంటలు ఎర్రెర్రగా ఆకాశాన్నంటు తూండగా, గంధపుచెక్కల సువాసనలో మిళిత మైన నేతి వాసనని ఆఘ్రాణిస్తూ, ఇలా అను కున్నారు శర్మగారు, 'ఈ స్వార్థపూరిత లోకాన్ని వదిలి వెళ్తూన్న ఓ ఆత్మా! నువ్వెరివో నాకు తెలియదు. నీ దేహాన్ని నేనెప్పుడూ చూడలేదు. కేవలం నీ శరీరం ఒక కవిని పోలి వుండటంతో ఈ మూర్ఖులు అపోహపడి, కీర్తి కండూతితో సకల లాంఛనాలతో నిన్ను సాగనంపుతున్నారు నువ్వెవరివయినప్పటికీ, నీ రూపం నన్ను ముగ్ధుణ్ని చేసింది భక్తితో నమస్కరింప జేసింది నీ శరీరం నక్కలపాలు కాకుండా నేను చేయగల సాయం ఇంతే"

అదే సమయంలో శాస్త్రిగారు కన్నీళ్లతో ఇలా అనుకున్నారు, "నేస్తం, రామాచారీ! నీ ఋణాన్ని ఈ విధంగా తీర్చుకునే అవకాశం కలిపించావా ? ఏం పెద్దమనిషివయ్యా ? నువ్వు సంసార బంధాలు తెంచుకుని ఏనాడో దేశ సంచారం ప్రారంభించినా, మనం తారసపడ్డ ప్రతీసారీ నా ఇంటికొచ్చి, నా ఆతిధ్యం స్వీకరించి, నా కోరిక తీర్చమని ప్రాధేయపడితే, ఇన్నాళ్లకు ఆఖరి దశలో, నువ్విచ్చిన మాట తప్పకుండా ఈ విధంగా నాకు దర్శనమిచ్చావా ? వీళ్లలో కీర్తికండూతే లేకపోతే నిన్నొక మహాకవిగా భావించి ఈ ఏర్పాట్లు చేస్తారా ? ఇంత ఘనంగా నిన్ను సాగనంపే శక్తిమంతుణ్నా నేను ?! అందుకే అంటున్నాను — నేస్తం, ఆనందంగా పోయిరా అమరలోకాలకి. కీర్తి — నీకు జోహార్లు !!" ★



సినిమ



'కోడె త్రాచు'లో శ్రీదేవి

"సిద్ధలింగేశ్వర మహిమ"

"కన్నడంలో ఘనవిజయం సాధించిన చిత్రర్వ," అన్నారు పాతర్లగడ్డ బాలకృష్ణమూర్తి. ఈయన సమర్పించే ధనలక్ష్మి చిత్ర వారి పై అనువాద చిత్రంలో అంబిక, జయంతి, ఆరతి వగైరా తారాగణం. రాజశ్రీ రచన, చక్రవర్తి సంగీతం, మధు ఛాయ, రాజన్ కూర్పు, హున్సూరు కృష్ణమూర్తి దర్శకత్వంలో లింగంషణ్ముగం, ముద్దుల కృష్ణారావు నిర్మాతలు.

ఎ. ఆర్. ఆర్. పిక్చర్స్

"రెండు విభిన్నమైన పాత్రలు పోషించే మోహన్‌బాబు సరసన సుజాత, భానుప్రియ నాయికలు," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. వెంకట్రామరాజు కథ సమకూర్చి, సమర్పించే పై సంస్థ చిత్రంలో ఇంకా సత్యనారాయణ, త్యాగరాజు, అనూరాధ మున్నగు వారుంటారు. గణేశ్‌పాత్రో సంభాషణలు, వేటూరి గీతాలు, రాజు–కోటి సంగీతం, కె. రామలింగేశ్వరరావు శిల్పం, నాయని మహేశ్వరరావు కూర్పు, బి. నాగేశ్వరరావు సహకార దర్శకత్వంలో కె. వెంకట్రాముడు నిర్వహణ బాధ్యతలు వహిస్తారు. "ఫిబ్రవరి 4 న పాటల రికార్డింగ్‌తో పాటు షూటింగ్‌ను కూడా ప్రారంభిస్తున్నాం. ఆ తర్వాత ఫిబ్రవరి 27 నుంచి మార్చి 24 వరకు నిర్విరామంగా జరిగే తదుపరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అని నిర్మాత కె. ఎల్. ఎన్. ఎస్. రామచంద్రరాజు తెలియజేశారు.

'కాయ్ రాజా కాయ్' చంద్రమోహన్, తులసి





శివకృష్ణ 'ఘరానా రౌడీ'

"కాయ్ రాజా కాయ్"లో నిరుపేదల నిజాయితీ

"లాభం...రెండు...మూడు...నాలుగు..." వడ్లు కొలుస్తున్న చంద్రం (మురళీమోహన్) ఎదురుగా నిలుచొన్న సావిత్రి (సుమలత) వంక ఎగాదిగా చూశాడు. "యింకా యేంటే యిక్కడే నిలబడ్డావు? నాలుగు కొల్సాగా? యెళ్లు!" అన్నాడు.

"యింకో మానెడు పొయ్యి– నీ సొమ్మేం పోయింది," అంది సావిత్రి.

"ఆఁ, ఆయన సొమ్ము ఒక్క గింజ కూడా పోదనే నమ్మకంతోటే పెసిడెంటు గోరు వ్యవసాయం అంతా నాకప్పజెప్పారు. చాలుచాలు

శేషాలు

-జి. వి. జి.

గాని చుట్టరికాలు... యెల్లెల్లు !''

''యిట్టయితే నువ్వేం బాగుపడతావు, నేనేం సుఖపడతాను ?'' బుగ్గలు నొక్కుకుంటూ గోనెసంచితో వెళ్లిపోయింది సుందరి.

పరుచూరి సోదరుల కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో కోగంటి భాస్కరరావు . నిర్మాణ సారథ్యం వహించిన శ్రీనాథ్ మూవీస్ ''కాయ్ రాజా కాయ్'' చిత్రానికి ఆలపాటి రంగారావు నిర్మాత. ఫిబ్రవరి విడుదల.



'బొబ్బిలి గాడి దెబ్బ' కృష్ణంరాజు

"చిరుమువ్వల సవ్వడి"

శ్రీ శ్రీరామ సినీ క్రియేషన్స్ వర్ణచిత్రం ''చిరుమువ్వల సవ్వడి'' షూటింగ్ కార్యక్రమాలు కొమ్మరాజులంక, ఆలమూరు, కట్టుంగ, మండపేటలలో చిత్రీకరణ ఫిబ్రవరి 4వ తారీఖుతో పూర్తయినాయి.

ఫిబ్రవరి నెలాఖరునుండి డబ్బింగ్, రీరికార్డింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకొని ఉగాదినాటికి చిత్రాన్ని విడుదల చేస్తామని చిత్ర నిర్మాత తెలిపారు. నృత్య ప్రధానమైన ఈ చిత్రానికి, ప్రముఖ దర్శకులు శ్రీయుతులు సి. ఎస్. రావు, కె. విశ్వనాథ్, కె. వి. ఎస్. కుటుంబరావుల వద్ద అసోసియేట్ దర్శకుడుగా పనిచేసిన శ్రీ కె. విజయనరసింహారావు దర్శకత్వం



అక్కినేని 'అనుబంధం'

చేపట్టడమే కాకుండా కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే కూడా సమకూర్చారు.


ఒక నృత్యకళాకారిణి పరిస్థితుల ప్రభావానికి తట్టుకోలేక త్రాగుడుకు లోనై తన జీవితాన్ని విషాదాంతంగా ముగించుకోవటం ఈ చిత్ర కథాంశం.

ఈ చిత్రంలో దేవిశ్రీ, విజయరాజి, ఈశ్వరి, ఆర్. నాగేశ్వరరావు, జి. సత్యనారాయణ, కొల్లి, కె. హరినాథరెడ్డి, ఎం. వెంకటేశ్వరరావు, ఎం. వి. రాయుడు ముఖ్య పాత్రలు ధరించగా అనేకమంది అనుభవమున్న రంగస్థల కళాకారులు నటించారు.

కెమెరా: బాబు, సంగీతం : వసంతా సుధాకర్, నృత్యం : సురేష్, ఎడిటింగ్ : కణ్ణన్, కళ : లీలాకృష్ణ, సమర్పణ : శేషుబాబు, నిర్మాణనిర్వహణ : క్రి శ్రీరాంరెడ్డి, క్రి సత్యనారాయణరెడ్డి నిర్వహించారు. నిర్మాత : శ్రీమతి గొలుగూరి రాముడు.

'డిస్కో కింగ్' బాలకృష్ణ, తులసి





నరేష్, అరుణ 'శ్రీవారికి ప్రేమలేఖ'లో

"ప్రళయసింహం"లో ప్రాణదాత

రాజా [సుమన్] మెల్లగా కళ్ళు తెరిచాడు. ఎదురుగా శ్యామల [శ్యామలగౌరి], డాక్టర్ కనిపించారు. "సమయానికి ఈవిడ రాబట్టి ఆపరేషన్ చేసి మిమ్మల్ని బ్రతికించగలిగాం. ప్రాణదాత అయిన ఈమెకు మీరు థాంక్స్ చెప్పాలి" అన్నాడు డాక్టరు.

"ఈ సాయం నాదికాదు, బావా! అరుణ చేసిన త్యాగమిది," అంది శ్యామల.

"త్యాగమా! అరుణేది ?" అన్నాడు రాజా.

"తన ఆస్తి సర్వస్వం మా నాన్నకు, అంకుల్‌కి రాసిచ్చి, నీ ప్రాణాలు కాపాడాలను కుంది. కాని, ఆ రాక్షసులు ఆస్తి రాయించుకొని, అరుణను మోసం చేసి మా ఇంట్లో బంధించారు... నన్ను క్షమించు, బావా! అరుణ ఓ దేవతని ఇన్నాళ్ళూ గ్రహించుకోలేక పోయాను. ఎన్నో రకాలుగా అరుణను బాధపెట్టాను. మిమ్మల్ని సరిగ్గా అర్థం చేసుకోలేక పోయాను. ఐయామ్ సారీ, బావా!"

"సారీ చెప్పాల్సింది నాకు కాదు."

"అవును, బావా! నిన్నీ స్థితిలోంచి కాపాడాలని వెంటనే ఇటొచ్చాను. ఇక అరుణను ఎలాగైనా విడిపిస్తాను, బావా! అరుణ కోసం నేనేమైనా చేస్తాను, ఏమైనా చేస్తాను," అంటూ శ్యామల బయలుదేరింది.

చంగప్ సిగార్స్ అబ్దుల్ ఖాదర్ సమర్పించే ధర్మవిజయ పిక్చర్స్ "ప్రళయసింహం" చిత్రాన్ని పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఫజులుల్లాహ్ నిర్మించారు.

కొన్ని చిత్రాల పేరు

★ ఎ. ఎన్. ఆర్. తో ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో సంగునూరు శ్రీనివాసరావు సమర్పించే లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్ చిత్రం పేరు "అనుబంధం". ఎస్.ఆర్. అనూరాధాదేవి నిర్మాత.


★ శోభన్‌బాబు, శ్రీదేవి నాయకా నాయికలుగా ఎమ్. అర్జునరాజు సమర్పణలో వి. కనకరాజు నిర్మించే రోజా ఎంటర్ ప్రైసెస్ "కోడెత్రాచు" చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు.

★ శోభన్‌బాబుతో దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో కె. నరసింహంనాయుడు సమర్పించే యువచిత్ర కంబైన్స్ "అభిమన్యుడు" చిత్రానికి కె. మురారి నిర్మాత. కె.వి. మహదేవన్ సంగీత దర్శకుడు. కె. ఎస్. హరి ఛాయాగ్రాహకుడు.

★ రాజశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. విజయభాస్కరరెడ్డి నిర్మించే విజయభేరీ మూవీస్ చిత్రం "ఘరానా రౌడీ".

'కలలు కనే కళ్ళు'లో
అరుణ, చంద్రమోహన్





'మరో మొనగాడు' మోహన్‌బాబు

విశాఖపట్నంలో "జేమ్స్‌బాండ్ 999"

''పతాక సన్నివేశాలను జనవరి 22 నుంచి ఫిబ్రవరి 5 వరకు విశాఖపట్నం ప్రాంతాలలో పిక్చరైజ్ చేశాం అధిక వ్యయప్రయాసలకోర్చి తెప్పించిన ఎలెక్ట్రానిక్ పరికరాలతో సాహసాల్ని సరికొత్త పంథాలో రూపొందించాం,'' అన్నారు శ్రీ ఫణి సినీ ఆర్ట్స్ ''జేమ్స్‌బాండ్ 999'' చిత్ర ధకుడు, సమర్పకుడు ఎన్ వి సుబ్బరాజు సుమన్, భానుప్రియ, ఈశ్వరరావు, గొల్లపూడి, త్యాగరాజు, సుదర్శన్, సిలోన్ మనోహర్, రాళ్ళపల్లి, శ్రీరాజ్, రాజ్‌కుమార్, త్రినాధరావు, ప్రసాద్, ప్రకాశ్‌రెడ్డి, కమలాకర్, అనిత, శ్రీలక్ష్మి, జయ విజయ, జయమాలిని, ఉషాచౌదరి, రాజేశ్వరి వగైరా తారాసందోహం శ్రీనివాసరెడ్డి మాటలు, రాజు – కోటి స్వరకల్పనలో సి నారాయణరెడ్డి, వేటూరి, అప్పలాచార్య పాటలు రాశారు ఎన్ ఎస్. రాజు ఛాయ, గౌతంరాజు కూర్పు, ముత్యాల సుబ్బయ్య సహదర్శకత్వంతో వి ఎన్ రంగనాధశర్మ నిర్మాత ''హీరో రామకృష్ణ ఓ వినూత్నమైన పాత్రలో కనిపిస్తారు పద్మ అనే కొత్త నటిని పరిచయం చేస్తున్నాం,'' అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే పి చంద్రశేఖరరెడ్డి

ఎం.మల్లికార్జునరావు దర్శకత్వంలో వి. ఎస్. ఆర్. పిక్చర్స్ చిత్రం

''ఫిబ్రవరి 15 నుంచి షూటింగ్,'' అన్నారు ఎం మల్లికార్జునరావు ఈయన దర్శకత్వంలో విజయకృష్ణ ఫిలింస్ (నైజాం) పృధ్వీధరరావు సమర్పించే చిత్రంలో నరేష్, తులసి నాయకా నాయికలు ఆదుర్తి నరసింహమూర్తి కథ, మాటలు రాశారు. సత్యం సంగీతం, పి దేవరాజ్ ఛాయతో వి ఎస్ లక్ష్మి నిర్మాత

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

పాఠకులకు....

ఉత్పత్తి ఖర్చులు పెరగటం వలన 2-3-84 తేదీ సంచిక నుండి ఆంధ్ర సచిత్ర వారపత్రిక దర తప్పని సరిగా పెంచవలసి వచ్చింది. ఆంధ్ర సచిత్ర వారపత్రికని మరింత ఆకర్షణీయంగా ఎక్కువ పేజీలతో వెలువరించటానికి కృషి చెయ్యగలమని మనవి చేసుకుంటున్నాము

2-3-84 నుండి
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
విడి ప్రతి వెల: రు. 1-80

కొత్త రేట్ల ప్రకారం చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సం॥ర చందా	93-60	101-40
6 మాసాలకు	46-80	50-70
3 మాసాలకు	23-40	25-35


విడిప్రతి వెలని అనుసరించి చందాలు సవరించబడగలవు.

పాఠకులు ఎప్పటి మాదిరిగానే తమ పూర్తి సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

సర్క్యులేషన్ మేనేజరు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒకే చిత్రంతో అగ్రశ్రేణి తారగా మారిన
కుమారి ఊర్వశి



ఇంట్లో సింప్లిక్‌గా....

చిత్ర లోకంలో రకరకాల విచిత్రాలు జరుగుతూ వుంటాయి— అలాంటి విచిత్రమే కుమారి ఊర్వశి జీవితంలో జరిగింది —

ప్రతి చిత్రంలో ఒక నూతన తారకు అవకాశం యిచ్చే శ్రీ భాగ్యరాజ్ ... తన 'కొంగుముడి' తమిళ చిత్రంలో ... హీరోయిన్ వేషం..., నూతన తార ఊర్వశికి యిచ్చాడు. ఈ చిత్రం పూర్తిగా హీరోయిన్‌మీద నడుస్తుంది— అటువంటి కిష్టమయిన పాత్రని ఒక నూతన తారకు ఇవ్వడం భాగ్యరాజ్‌కి కొత్త కాకపోయినా.. ఊర్వశికి అదే పెద్ద 'లాటరీ' అయింది —

ఆ చిత్రం తమిళనాడ్‌లో పెద్ద సూపర్ హిట్ అయి — ఇటీవల ఒక్క మద్రాసులోనే నాలుగు థియేటర్లలో రజతోత్సవాలు జరుపుకొని ఇంకా అత్యధిక వసూళ్ళతో నడుస్తోంది! ప్రతి చిన్న గ్రామంలో వందరోజులు ఆడుతోంది — బహుశా— ఈ ఏటి 'రికార్డు' చిత్రం అదే అంటున్నారు —

ఆ చిత్రంలో నటించేటప్పుడు ఊర్వశికి తమిళం కూడా రాదు !— ఇప్పుడు ఊర్వశి ఎన్నో తమిళ చిత్రాల్లో... తెలుగు చిత్రాల్లో నటిస్తున్న బిజీ స్టార్ !...

ఆమె తొలి చిత్రం— తెలుగులో 'వద్దంటే పెళ్ళి'గా అనువదించబడింది !

'ఈ కథ తెలుగులో తీశారు కదా ! మళ్ళీ తెలుగులో డబ్ చేయడం వింతగా వుంది !!' అన్నది ఆ అమ్మాయి —

'తొలి చిత్రమే ఇంత హిట్ కావడం కూడా వింతగానే వుంది కదా !' అన్నాను నేను —

'అది భాగ్యరాజ్‌గారి సినిమా ! ఆ సినిమా ఎలాగూ హిట్ అవుతుంది ! ఆ సినిమాలో నాకు అవకాశం రావడం... నా అదృష్టం !' అన్నది ఊర్వశి —

'నేను తమిళంలో నటించిన తొలి చిత్రం విజయవంతం అయింది ! రేపు తెలుగులో నేను పరిచయం అయ్యే చిత్రం ఇదే కావటం కూడా నా అదృష్టమే ! ఈ చిత్రం కూడా పెద్ద విజయం సాధిస్తే...అప్పుడుంటుంది...అలసయిన వింత !' అన్నది ఆమె —



వద్దంటే పెళ్ళిలో.....

ఊర్వశి వద్దంటే పెళ్ళి చిత్రం ఫిబ్రవరిలో విడుదల కానున్నది —

'జంధ్యాలగారు, భాగ్యరాజ్‌గారు యిచ్చిన ప్రోత్సాహంతో... ఈ సరికొత్త ప్రయోగం చేస్తున్నాం ! ఏం వింత జరగబోతుందో వేచి చూడాలి !' అన్నారు శ్రీ సారథీ మూవీటోన్ శశిభూషణ్— మనం కూడా వేచిచూద్దాం ... ఆ చిత్రం కోసం !

— సుధ



''నేనేమీ అనలేదండి బాబూ ! ఏదో ఏడుపు సినిమా చూసొచ్చి ఆ కథ నాకు చెపుతోంది, అంతే !!''

"ఈ చదువులు మాకొద్దు"లో పరీక్షల పక్షి

తాసిల్దారు గదిలో పాపన్న (వేలు) కాలు కాలిన పిల్లిలా ఇటు అటు తిరుగుతున్నాడు. అక్కడికొచ్చిన భద్రమ్మ (రమాప్రభ) ''ఎందా తిరుగుడు ? ఏమొచ్చింది ఆసులో కండెలాగ అట్టా తిరుగుతున్నావు... ఏందా బుసబుసలు ? ఊళ్ళో వాళ్ళ సొమ్ము తిన్నందుకు ఉద్యోగం ఊళ్ళేదు కదా ?'' అంది.

పాపన్న ఆగి, తీక్షణంగా చూశాడు. గట్టిగా శ్వాస వదిలాడు. ''ఊళ్ళో వాళ్ళుకాదే ! నీ కొడుకు — ఆ బడుద్దాయి యెదవే నా కొంప కూలుస్తున్నాడు.''


''ఇదిగో. ఈ తిరకాసు మాటలు, తికమకలు నాకేం అర్థంకావు. సెప్పేదేదో సూటిగా సెప్పు.''

''మళ్ళీ పరీక్ష తప్పాడు,'' అంటూ పాపన్న మళ్ళీ పచార్లు చేయసాగాడు.

''అయ్యో ! అయ్యో ! అయ్యో ! మన బిడ్డమీద ఎందుకింత కచ్చకట్టారా సచ్చినోళ్ళు ? ఎందుకిట్టా పెతిసారీ మనోడ్ని తప్పిత్తున్నారు ? ఇదిగో ఆ ఎవల్యూసన్ సూపించు. అప్పుడు తెలుత్తుంది మన తడాకా ఆ సచ్చినోళ్ళకి.''

''ఉష్షో ! పదే పదే సూపియ్యటానికిదేం పాస్‌పోట్టు అనుకున్నావా ?'' పాపన్న మళ్ళీ—ఆగి తీక్షణంగా చూశాడు. భద్రమ్మ నిట్టూర్చింది.

శ్రీ వెంకటదుర్గా ఇంటర్నేషనల్ వారి ''ఈ చదువులు మాకొద్దు'' చిత్రాన్ని వేజెళ్ళ సత్యనారాయణ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అట్లూరి వెంకటేశ్వరరావు నిర్మించారు.



కృష్ణ సమర్పించు
రవికళామందిర్
రక్తసంబంధం
LAKSHMI PUBS
నిర్మాతలు:
దర్శకత్వం: విజయనిర్మల
ఎమ్.ఎస్.ప్రసాద్, ఆదుర్తిభాస్కర్
రచన సత్యానంద్ సంగీతం: చక్రవర్తి కెమెరా: వి.యస్.ఆర్.స్వామి లక్ష్మీఫిలింస్

అవి - ఇవి

★ నిర్మాత డి. రామానాయుడు ఒకప్పుడు 'కురుక్షేత్రం' నాటకంలో నకులుడి వేషం వేశారు. కొంతకాలం స్వస్థలమైన కారంచేడులో రైస్‌మిల్లు, బస్సుల నిర్వహణ బాధ్యతలు వహించారు "నమ్మినబంటు"తో సినిమారంగ ప్రవేశం చేశారు ఆ చిత్రంలో కలెక్టర్ పాత్ర ధరించారు కూడా

★ కాకినాడ పి ఆర్ కాలేజీలో చదువుకునే రోజుల్లో దర్శక నిర్మాత వి బి రాజేంద్రప్రసాద్ కొన్ని నాటకాలలో స్త్రీ పాత్రలు ధరించారు. "కప్పలు" నాటకంలో పంకజమ్మ వేషానికి బహుముఖ ప్రశంసలందుకున్నారు

★ ఏడిద నాగేశ్వరరావు రాఘవ కళా సమితి' పేరిట పలు నాటకాలు ప్రదర్శించి, పరిషత్తుల్లో బహుమతులు అందుకున్నారు. వి బి రాజేంద్రప్రసాద్‌తో కలిసి నాటకాలలో పాల్గొన్నప్పటి మైత్రివల్ల జగపతి వారి "ఆరాధన" చిత్రంలో నటుడుగా సినిమారంగంలో ప్రవేశించారు

★ యు. విశ్వేశ్వరరావు తాను చదివిన గుడివాడ హైస్కూల్లోనే తనకు చదువు చెప్పిన మాస్టర్ల పక్కన తానూ టీచర్ అయ్యారు. కొంత కాలంపాటు గుడివాడలో 'జనత ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్' నడిపారు అప్పటి ఈయన శిష్యుల్లో నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు ఒకరు

★ "సౌదామిని' నాటకంలో నాయిక పాత్రను అమోఘంగా పోషించి, బహుముఖ ప్రశంసలందుకున్న రాయపరాజు కమ్మని గాయకుడు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో చదువుకునే రోజుల్లో లలిత సంగీత పోటీలో విజేతగా కొంగర జగ్గయ్య చేతులమీదుగా బహుమతి నందుకున్నారు

★ సి హెచ్. ప్రకాశరావు కొంతకాలం కృష్ణాజిల్లా తిరువూరులో జయలక్ష్మి టూరింగ్ సినిమా నడిపారు. 1955లో విజయవాడలో ఫిలిమ్ ఆర్ట్ పిక్చర్స్ అనే దర్శక నిర్మాత కె ఎస్ ప్రకాశరావుకు సంబంధమున్న చిత్ర పంపిణీ కార్యాలయంలో పనిచేశారు. 1957 నుంచి 1962 వరకు తాడేపల్లిగూడెంలో ప్రభాత్ టాకీస్‌ను లీస్‌కు తీసుకున్నారు

★ నేటి ప్రముఖ హిందీ చిత్ర నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు ఒకప్పుడు గుడివాడ గౌరీ శంకర్ థియేటర్‌లో ఆపరేటర్‌గా పనిచేశారు 1953 లో నవయుగ ఫిలిమ్స్‌లో రెప్రెజెంటేటివ్‌గా, లైన్ ఇన్‌స్పెక్టర్‌గా, వారి గుంతకల్లు బ్రాంచిలో 1956 నుంచి 1957 వరకు పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. 1958లో మద్రాసు చేరుకుని, విరలాచార్యవద్ద "జయ విజయ" చిత్రానికి సహాయ దర్శకుడయ్యారు "బండరాముడు" చిత్రానికి డైరెక్షన్, ఎడిటింగ్ శాఖల్లో అప్రెంటిస్‌గా కృషిచేశారు 1959 నుంచి 1966 వరకు ఎస్ భావనారాయణవద్ద ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేశారు 1967లో చిత్ర నిర్మాత అయ్యారు తొలి చిత్రం "అగ్గిమీద గుగ్గిలం"

★ నాచు శేషగిరిరావు విశాఖపట్నంలో ఉన్నత విద్య నభ్యసించే రోజుల్లో రంగస్థల కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర వహించారు (పసల సూర్యచంద్రరావు ఈయన మేనమామ) నటనలో ఈయన డిప్లొమా పొందినప్పుడు దేవదాస్ కనకాల ఈయన సహాధ్యాయుడు ఆంధ్ర యూనివర్శిటీలో సాంస్కృతిక విభాగంగా కె.వి. గోపాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'అమాల్గమేటెడ్ డ్రమెటిక్ అసోసియేషన్' పర్మనెంట్ ప్రొడ్యూసర్‌గా, స్టూడెంట్ కాంగ్రెస్ సభ్యుడుగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కన్వీనర్‌గా రంగస్థల, రాజకీయ రంగాలలో ఎనలేని కృషి చేశారు. విద్యార్థి దశలోనే మొట్టమొదటిసారిగా అతి పిన్న వయసులోనే ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ మెంబర్‌గా పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎన్నికయ్యే ఘనత ఈయనకు దక్కింది. ★

బస్సుకు పంపారు. ఎలాగూ ఈ వూరు కొచ్చాను కదా నా కొలువు సంగతి చూసుకుపోదామని వచ్చాను ఈ ఆఫీసుకు... ఏంటో! పదోతరగతి వరకు చదివిన నాకే యిలా వుంటే పెద్ద డిగ్రీలు చదివినవాళ్ళు నా మాదిరే ఈ బండరాళ్ళమీద చతికిలబడి బ్రతుకుతెరువు కోసం వెంపరు లాడుతూంటే నాకెంతో బాధగా వుంది... అవును .. మంది ఎక్కువయ్యారు... చదువులు ఎక్కువయ్యాయి .. ఉద్యోగాలు తక్కువయ్యాయి మరి... రాతిబెంచీ వేడెక్కడం మొదలయ్యింది. . లేచి ముంగాళ్ళమీద కూచున్నాను.

"అన్నా! అగ్గిపెట్టిస్తావూ.. "

తిరిగిచూశాను .ఓ పాతికేళ్ళ యువకుడు . నా గడ్డంకన్నా అతడి గడ్డం బాగా పెరిగింది లోతుకళ్ళు ముఖం పీక్కుపోయింది . జేబు లోంచి అగ్గిపెట్టె తీసిచ్చాను. ఒక్క పుల్లతో సిగరెట్ వెలిగించాడు... గుప్పున పొగ వదిలి అగ్గిపెట్టె తిరిగియిస్తూ 'థ్యాంక్స్' అన్నాడు నాకు ఏం చెప్పాలో తెలియక ఓ చిరునవ్వు విసిరాను

"ఇంకా ఆఫీసోళ్ళు రాలేదూ ?" అంటూ అడిగాను.

"వస్తారు...వస్తారు . తీరుబడిగా . ! తినేది అరగాలిగా ! ! "

మౌనంగా వుండిపోయాను

"ఏ వూరేంటి మనది ? "

"చెప్పాను. పేరు, చదువు గురించి కూడా చెప్పాను "

"రిజిష్టరు చేసి ఎన్నేళ్ళయింది ? "

"ఆరేళ్ళు ..ఒక్క 'కాలై'నా రాలేదు "

"ఎందుకొస్తుంది చేతులు తడప గూడదూ "

వెంటనే అర్థంకాలేదు. అర్థమయ్యేలోపుగా తనే నవ్వేశాడు.

"బొగ్గు బావుల్లో వుద్యోగాలు కుప్ప లున్నాయి పైరవీకారు చేతుల్లోబడి అమ్ముడు బోతున్నాయి. నీవు కూడ ప్రయత్నించు అది గదిగో బండి 'సైట్' అయింది పంతులు గారొస్తున్నారు" అంటూ ఆ యువకుడు ముందుకు వెళ్లిపోయాడు

పంతులుగారంటే ఆ ఆఫీసులో హెడ్ గుమాస్తా. బరువు పెట్టందే ఏ పని చేయడని ప్రతీతి. కాంపౌండులోకి స్కూటరొస్తూనే అందరూ లేచి నిలబడ్డారు. స్కూటర్ కు స్టాండేసి అటు యిటూ చూసి అందరి నమస్కా రాలు అందుకొని, అదో రాచ రీవిగా ఆఫీసు తలుపు వైపు నడిచాడు పంతులుగారు.

అంతవరకు ఎక్కడున్నాడో, ఏడనున్నాడో గాని, ఆఫీసు బంట్రోతు మోహనరావు పరుగున వచ్చి పంతులుగారి దగ్గర నుండి తాళాలు అందు కుని, ఆఫీసు ద్వారాలు తెరిచాడు.

అంతవరకు పంతులుగారు ఆఫీసు మెట్ల మీద నిలబడ్డాడు. మేమందరం వెళ్ళి అతడి చుట్టూ నిలబడ్డాం పంతులుగారు సిగరెట్ వెలిగించాడు. బుగ్గన కారాకిళ్ళీ 'టైం' చూసుకున్నాడు. చిరాగ్గా ముఖం పెట్టాడు ఇంతలో యింకో స్కూటర్పై రజాక్ ఆలీ వచ్చాడు పంతులుగారికి నమస్కారం పెట్టి ఆఫీసులోని కెళ్ళిపోయాడు. అతడు ఓ గుమాస్తాయే.. పంతులుగారికి కుడి భుజమూనూ ఎడమభుజం భజగోవిందం యింకా రాలేదు మరి పంతులుగారిలో సహనం చచ్చిపోయేట్టుగా వుంది 'పంక్చుయాలిటీ' అంటే తెలియని వెధవలు అంటూ ఏదో తనలో తిట్టుకుంటూ ఒక్కసారిగా మావైపు చూశాడు కోపంతో వణికిపోయాడు

"ఏంటయ్యా! నా చుట్టూ చేరారు ఇక్కడేం బొమ్మలాడుతున్నాయా 'లైను' కట్టండీ గుమాస్తాగారొస్తారు " అంటూ ఆఫీసులోని కెళ్ళిపోయారు గుంపు చెల్లాచెదరయి పోయింది "క్యూ"లు తయారయాయి. ఓ జావా మోటర్సైకిల్ పెద్ద చప్పుడుతో కాంపౌండులోనికి దూకింది దానిమీద భజగోవిందం వున్నాడు నాకు అతడితోనే పని ముందుకెళ్ళి నమస్కారం చేశాను నా చుట్టూ ఓ ఇరవైమందిదాకా వుండి భజగోవిందంగారికి నమస్కారాలు పెడ్తూ దారి తొలగారు అందరి నమస్కారాలు అందుకుంటూ అతడుకూడా ఆఫీసులోని కెళ్ళిపోయాడు

ఓ పాతసైకిల్మీద ఆ కేంద్రపు అధికారి గారొచ్చారు ముఖంలో బీదతనం వుట్టిపడు తోంది తప్పదన్నట్టుగా మా నమస్కారాల్ని అందుకున్నారు.

'సీరియస్'గా తనగదిలోనికి వెళ్ళిపోయారు పాపం . బ్రతకనేర్చినవాడు కాదట . నిజాయితీ పరుడట మరి . అందుకనే ఆ డొక్కు సైకిలూ . ఆ వేషధారణానూ

భజగోవిందంగారు తన 'సీటు' సర్దుకొనే సరికి యింకో అరగంటయ్యింది

ఎదురుగా నిలబడ్డాను నమస్కారం పెట్టాను

ఏం కావాలన్నట్లు చూస్తూనే, టేబిల్ మీదనుండి ఏదో ఫైల్ చేతిలోకి తీసుకొన్నారు భజగోవిందంగారు

"సార్! ఇంతవరకు 'కాల్' రాలేదు "

"అయితే నన్నేం జేయమంటావ్ ?"

"కాల్ లెటరూ పంపకూడదటండీ "

"ఎన్నేళ్లయింది రిజిస్టర్ చేసి . ?"

"ఆరు సంవత్సరాలు దాటాయ్యండి ?"

"చూడు బాబూ! నీకన్నా రెండు, మూడేళ్ళు ముందువేసిన వారున్నారు. వాళ్ళకీ అతీగతీ లేదు. వెళ్ళెళ్ళు... ఖాళీలంటూ వుంటే అదీగాక నీవరకు వస్తే తప్పక పంపుతాం. మాదేం పోయిందయ్యా! చూడు బాబూ! బయట ఎంతోమంది పెద్ద పెద్ద డిగ్రీలున్నవారే పడిగాపులు కాస్తున్నారు వాళ్ళముందు నీ వెంత ?"

"నిజమేనండీ! నాకు పెద్ద వుద్యోగాలు అవసరం లేదండీ ఏదో పొట్టపోసుకోటానికి చిన్న వుద్యోగం చాలండీ "

"చిన్న వుద్యోగాలయితే రప్పున దొరుకు తాయనుకుంటున్నావా ?"

"అబ్బే! లేదండీ!! మీ దయ వుంటే " అంటు నసిగాను చేతులుకూడ నలుపుకున్నాను

"అవునూ! ప్రతి మూణ్నెళ్లకోసారి నిన్ను చూస్తూనే వున్నాను "

"అవున్సార్! పిల్లలుగలవాణ్ణి బొగ్గు బావుల్లో ఏవో వుద్యోగాలున్నాయంటున్నారు దయచేసి నా పేరు పంపండి మీ రుణం "

"రుణం వుంచుకోనంటావ్ ?"

"అవున్సార్ !"

"తప్పదంటున్నావ్ ? మరెలాగయ్యా బాబూ! అవునూ! నీ పేరు నెంబరు చెప్పు చూద్దాం !!"

భజగోవిందంగారు మాంచి 'హుషారు'లో వున్నారు చేతిలోని ఫైలు మూసి పక్కన బెట్టి, కుర్చీలోంచి లేచి, ఓ చెక్క ఆల్మారా లోంచి ఓ కట్ట తీశారు అందులో రికార్డు లాంటిది బయటకు లాగారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయినట్లు నా వైపు చూశాడు

"అదేంటయ్యా! మూణ్నెళ్ల క్రితమే బొగ్గుబావుల పనిలోనికి నీ పేరు పంపారు అయితే నీకు "కాల్ లెటరు" రాలేదంటావ్ ? ఉండుండు అదేంటి ? నీవు వుద్యోగంలో చేరినట్టు కూడ ఆ ఆఫీసునుండి మాకు వుత్తరం కూడ వచ్చింది "

"సరిగ్గా చూడండి సార్! అది నాది కాదేమో! "

మళ్ళీ 'చెక్' చేశాడు నాకు మూణ్నెళ్ల క్రితమే "కాల్ లెటర్" పంపినట్లు నిర్ధారణ చేశాడు భజగోవిందంగారు

నాకు ఒక్కసారిగా తెలివితప్పినట్లయింది తమాయించుకున్నాను నా పేరుమీదుగా యింకొకరు వుద్యోగం చేయడమా ? నమ్మడానికి వీల్లేకపోతోంది

"అదేంటో కనుక్కోవయ్యా బాబూ! బొగ్గు బావుల్లో యిలాంటి మోసాలు తరుచు జరుగుతున్నాయని మేమూ వింటున్నాం నీవు యింకెళ్ళొచ్చు" అంటూ భజగోవిందంగారు నన్ను వెళ్ళమన్నట్లు సైగ చేశాడు తలుపు దాటుతున్నానో లేదో మళ్ళీ పిలిచారు సిగరెట్లు నిండుకున్నాయని ఓ 'రెడ్విల్స్ సిగరెట్ ప్యాకెట్' తెచ్చి పెట్టమని ఆర్డరేశాడు తన జేబుల్లోంచి డబ్బులిస్తాడేమోనని ఓ రెండు నిముషాలు కాచు కున్నాను. ఊహూ! ఇవ్వడే!! ఫైళ్ళల్లోకి మునిగిపోయినట్లు నటించాడు నేను బయటికి నడిచి బడ్డీకొట్లో సిగరెట్ ప్యాకెట్టు, ఓ

అగ్గిపెట్టె కూడ కొని, భజగోవిందంగారికి సమర్పించాను పోనీ యీ చిన్న రుణం తీర్చుకున్నాననిపించింది. బొగ్గు బావుల వుద్యోగానికి నా పేరు ఎప్పుడు పంపారో తదితర విషయాలన్నీ ఓకాయితంమీద రాయించుకొన్నాను గేటు దాటుతూంటే "అన్నా! ఓ అగ్గిపుల్లిస్తావూ!!" అంటూ వినపడింది. మళ్ళీ ఆ గుబురు గడ్డం యువకుడే! అగ్గిపెట్టెయిచ్చాను ఈసారి మూడోపుల్లతోగాని సగం కాలిన సిగరెట్టుని వెలిగించలేకపోయాడు

"ఏమయ్యింది?"

విషయం చెప్పాను.

అతను ఆదోరకంగా నవ్వాడు

"ఇందాక నే చెప్పలే! బొగ్గు బావుల్లో వుద్యోగాలు కుప్పలున్నాయని! ఏంలేదన్నా! ఈ ఎంప్లాయిమెంట్ ఆఫీసోళ్ళు, పైరవీకార్లు, కుమ్మక్కయి మనలాంటోళ్ళ దగ్గర వేలకువేలు గుంజి, ఎవరి పేరుమీదుగానో వుద్యోగాలు యిప్పిస్తున్నారు బొగ్గుబావుల అధికార్లక్కూడ యిందులో భాగముందనుకో? అంటే నీ పేరు మీదుగా ఇంకొకడు వుద్యోగం చేస్తున్నాడన్న మాట అయితే నీకీ జన్మకు వుద్యోగం అంటూ రాదు అన్నా! ఓ సిగరెట్టివ్వవా"

సిగరెట్టిచ్చాను తీసుకొని భద్రంగా జేబులో పెట్టుకొన్నాడు యువకుడు

ఫిర్యాదు

"అన్నా! నన్నేం జేయమంటావ్?" అంటూ అడిగాను దిగాలుగా

"నీకు దమ్ములుంటే బొగ్గు బావు కాడి కెళ్ళి కనుక్కో? ఆ పైన గవర్నమెంటోళ్ళకి ఫిర్యాదుచేయి. ఓకే! వస్తానన్నా!!" అంటూ ఆ యువకుడు, నా దగ్గర్నించి కదలబోయాడు.


"అన్నా! నీ పేరు?"


"నా పేరు జాన్ రిచర్డ్స్. బి ఎస్సి పాసయినాను! ఎనిమిదేళ్ళ క్రింద రిజిస్ట్రేషన్ చేశా! ఎన్నో 'కాల్స్' వచ్చాయి. ఏం లాభం! మనం సెలెక్ట్ అయ్యే అవకాశంలేదు. ఉత్తరాయణం, దక్షిణాయణం నిల్! వస్తా!!" అంటూ వడి, వడిగా అక్కణ్ణించి కదిలిపోయాడు

అవునూ. ఇల్లాంటి యువకుడికి "గవర్నమెంటు" మీద ఎంతో నమ్మకమున్నట్లుంది లేపోతే నా వుద్యోగ విషయమై ఫిర్యాదుచేయమని చెప్పడు. అయినా ఫిర్యాదు అందుకొని గవర్నమెంటోళ్ళు ఏం చేస్తారు? చించి అవతల పారేస్తారు అవినీతి అంచున అందరూ అందరే మరీ!

ప్రస్తుతం నేనేంచేయాలి? మనస్సంతా ముసురుపట్టినట్లుంది బస్టాండు వైపు వేగంగా అడుగులేస్తున్నాను బస్సుకు టైమయిపోయింది

నేను పదవతరగతి పాసవుతూనే చదువు ఆపేయాల్సి వచ్చింది నాన్న వున్నపళాన గుండె నొప్పితో చచ్చాడు ఆర్థికంగా వెనకబడ్డవాళ్ళం పై చదువులకు నోచుకోలేకపోయాం మా అమ్మ ఆరోగ్యం కూడ చెదలు పట్టిన ఎండిన తుమ్మచెట్టులాంటిది ఏ గాలి వచ్చినా రప్పున విరిగి పడుతుంది ఆ దెబ్బలోనే చదువు ముగిసింది అమ్మకు సాయంగా వుండాలని నాకు పెళ్ళి కూడా చేశారు ఏదో వున్న రెండెకరాల భూమి బువ్వ పెడ్తోంది మరో ఐదేళ్ళలో ముగ్గురు పిల్లలు కాపురం సజావుగా నడవటంలేదు అన్నిటికీ కష్టంగానే వుంది ఎందుకైనా మంచిదని, అందులో కరణంగారు చెప్తే జిల్లా ఉపాధికల్పనా కేంద్రంలో నా పేరును నిరుద్యోగిగా రిజిస్టరు చేయించాను అయినా యింతవరకు ఒక్కసారికూడ 'పిలుపు' రాలేదు మా పల్లెకు, యీ జిల్లాకేంద్రం పదిమైళ్ళలో వుంది అందుకని ప్రతి రెణ్ణెల్లకో, మూణ్ణెల్లకో వచ్చినప్పుడు నా వుద్యోగం గురించి కనుక్కుంటూనే వున్నాను ప్రతిసారీ నాకన్న ముందు నమోదు చేసినవాళ్ళకే యింకా మోక్షం రాలేదని, ఖాళీలంటూ వస్తే తప్పక పిలుస్తామని చెప్తూనే వున్నారు ఆఫీసువాళ్ళు ఓ రెండుసార్లు





ఆఫీసరును కలిసి నా బాధలన్నీ చెప్పుకున్నాను ఓపిగ్గా విన్నాడేకాని ఏ సాయమూ చేయలేక పోయాడు ప్రస్తుతం నాకు వుద్యోగం అవసరం ఇన్నాళ్ళు నేను ఉద్యోగం లేకపోయినా బ్రతగ్గలిగాను కాని మూడేళ్ళనుంచి కరువు వానచుక్క లేదు . పొలాలు ఎండిపోయాయి తాగటానికి మంచినీళ్ళే కాదు తింటానికి గింజకూడ దొరకని పరిస్థితి ఏర్పడింది ఈనాడో, రేపో రాలిపోయే అమ్మ ఉన్నవాళ్ళిళ్ళల్లో ఏవో పనులంటూ చేస్తూ కృంగిపోతున్న మా ఆవిడ, చదువు సంధ్యల్లేక, సమయానికి యింత తిండిలేక పాడవుతున్న పిల్లలు.. చాల బారంగా వుంది నా బతుకు . ఏ మునసబో, కరణమో, తదితరుల మోచేతి క్రింద నీళ్ళు తాగుతూ, వాళ్ళు చెప్పిన పనులనూ చేస్తూ, వాళ్ళిచ్చిన రూకలతో సంసారాన్ని యీదడమంటే నాకు చాల బాధగా వుంది ఏది ఏమైనాసరే! తను వుద్యోగం సంపాదించు కోవాలి సంసారాన్ని సుఖంగా నడపాలి అనుకుంటూన్న నాకు, భజగోవిందం అసలు సంగతి చెప్పాక ఒంట్లో నరాలన్నీ పట్టుతప్పాయి అయినా! నేనో నిర్ణయానికొచ్చేశాను వెంటనే నా పేరుతో ఎవరు వుద్యోగం చేస్తున్నారు? ఎలా సంపాదించారు ?? వివరాలన్నీ కనుక్కో వాల ఆ పిమ్మట ఏది ఎలా జరుగుతుందో? చూడాలి

బస్టాండు చేరుకున్నాను బస్సు నిండుగా జనం ఇంకో పదినిముషాలకుగాని బస్సు బయల్దేర లేదు

ఊరు చేరుకున్నాను కరణంగారింట్లో మందులు అప్పచెప్పాను ప్రతిఫలంగా కరణం గారు ఓ అయిదు రూపాయలిచ్చారు ఇంటి కెళ్లాను అదేపరిస్థితి . చూస్తూనే నా ఉద్యోగం గురించి మరింత పట్టుదల పెరిగింది నాలో ఆ రోజు గడిచిపోయింది.

*   *   *

ఉదయం బస్సులో బయల్దేరి బొగ్గు బావు లుండే వూరు చేరుకున్నాను మా పల్లెకు నలభై మైళ్ల దూరంలో వుంది యీ వూరు ఊరంతా బొగ్గు పొగలతో నిండి వుంది. మంచు బట్టినట్లు, కమురు వాసన రోడ్లన్నీ అసహ్యంగా కంపు కొడుతున్నాయి ప్రతి వీధికి ఓ నాలుగైదు బ్రాందీ షాపులు ఊరి నిండా జనం. ఊరంతా ఎంతో సందడిగాను, అలజడిగాను వుంది ఓ 'హోటల్' కెళ్లి ఓ ప్లేటు యిడ్లీ, కాఫీ పుచ్చు కున్నాను మధ్యాహ్నం భోజనం తప్పిపోవచ్చు నా ఆర్థిక దృష్ట్యా . ఇక పరిశోధన మొదలెట్టాను అప్పుడు మధ్యాహ్నం పన్నెండు గంటలయ్యింది ఎండ వుధృతంగా కాస్తోంది 'ఏజెంటు' ఆఫీసు కెళ్లాలన్నారు కొంతమంది అక్కడి కెళ్లేసరికి ఇంకో అరగంట గడిచింది

''నమస్కారం సార్ !''

ఎంతో ఓపిగ్గా తలెత్తి చూశాడాతడు

''రాజిరెడ్డి అని మా వూణ్ణుంచి వచ్చి బొగ్గు బావుల్లో పంజేస్తున్నాడు మా బామ్మర్ది సార్! అతనెక్కడుంటాడో చెప్తారా సార్ !''

మా ఊరికి టికెట్టివ్వమని అడిగినట్లుంది స్టేషన్ మాస్టార్ని ఓ ప్రయాణికుడు

''అవును నేనే రాజిరెడ్డి ఏం కావాలి?''

చచ్చాం ఫో! బామ్మర్ది అనేది వినబడినట్లు లేదు రక్షించాడు గురుడు, మళ్ళీ చెప్పాను అంతా విన్నాడు

''చూడు తమ్ముడూ! ఈ బొగ్గు బావుల్లో ఏభై వేల మంది పంజేస్తున్నారు ఈ ఆఫీసులోనే ఓ పదిమంది దాకా రాజిరెడ్డి లున్నారు ఇక్కడేం లాభం లేదు గాని ఏ బొగ్గు బావి కాడికోవెళ్ళి కనుక్కో తెలవచ్చు ''

నేను అక్కణ్ణించి కదిలి ప్రక్కగదిలోని కెళ్ళి రాజిరెడ్డి గురించి వాకబు చేశాను ''అవును నా పేరే రాజిరెడ్డి.'' ఏం కావాల న్నాడు యింకో పెద్దమనిషి . ఈ రాజిరెడ్లం దరూ పెద్ద పెద్ద చదువులు చదివి, కుర్చీల మీద కూచుని, నెత్తిన ఫాన్లు వుంచుకొన్న వారే. వీళ్ళతో లాభం లేదు నాక్కావాల్సింది, భూసొరంగాలకెళ్ళి గునపపు పోటుతో బొగ్గును వెలికితీసే కార్మికుడు. ఆడే నా పేరుతో కొలువు చేస్తున్న మరో రాజిరెడ్డి

బొగ్గు బావులు ఓ ఇరవై దాకా వున్నాయట రాజిరెడ్డి గురించి ఆరాతీయడ మెలా? అవును . ఏజెంటు ఆఫీసులోనే నా పేరు చెప్పి, నా పేరు మీదుగా యింకో రాజిరెడ్డి వుద్యోగం చేస్తున్నాడని ఫిర్యాదు చేస్తే ? మరి ఏజెంటు ఆఫీసు వాళ్ళక్కూడ యిందులో ఏమైన పాత్ర వుంటే ఫిర్యాదు బుట్ట దాఖలవు తుంది ముందు ఆ రాజిరెడ్డి ఎవ్వడో కనుక్కో వాలి? అక్కణ్ణుంచే నరుక్కురావాలి?

మధ్యాహ్నం రెండు గంటలయ్యింది ఎండతో వూరంతా వుడికిపోతోంది ముందుగా దగ్గిరున్న ఓ బావి దగ్గరకు బయల్దేరాను మా వూరి సోమిరెడ్డి చిన్నల్లుడు గూడ ఎక్కడో యిక్కడే అంటే బొగ్గు బావుల్లోనే పంజే స్తుండాలి? వచ్చేటప్పుడు అతడి అడ్రసు తీసు కొచ్చింటే బావుండేది హడావుడిగా బయల్దేరటం వల్ల మరిచిపోయాను ఇంకో అరగంటలో ఆ బొగ్గుబావి చేరుకున్నాను అబ్బా! ఎంత విచిత్రంగా వుందా వాతావరణం బొగ్గురసి, ధూళి ఆ ప్రదేశ మంతా నల్లటి బొగ్గుతోనే కప్పబడినట్లుంది కార్మికులు బొగ్గు నుసితో నిండిన బట్టలు తలమీద హెల్మెట్లు రక్తం ధారవోసి ఎంతో శ్రమించి ఎన్నో మైళ్ళు భూమిలోనికి వెళ్ళి, బొగ్గు గడ్డలను తవ్వి బయటకు చేరవేస్తున్న ఆ శ్రామికుల్ని చూస్తూంటే నాకెంతో ఆనం దంగా వుంది కొద్దిసేపు నేనుకూడ వాళ్ళల్లో ఒకడిగా వూహించుకుని సంబరపడ్డాను . అక్కడున్న ఆఫీసుకెళ్ళాను రాజిరెడ్డి గురించి అడిగాను తెలియదని చెప్పారు ఆ ఆఫీసు వాళ్ళు ఏజెంటు ఆఫీసులోవున్న 'పర్సనల్ డిపార్ట్‌మెంటు' వారయితే చెప్పగలుగుతారని అక్కడికే వెళ్ళమని చెప్పారు నాకేం చేయాలో తెలియడంలేదు . అప్పటికే మధ్యాహ్నం మూడు దాటింది ఆకలేస్తోంది . అక్కడేవున్న చిన్న క్యాంటిన్లో ఓ బన్నురొట్టె, టీ పుచ్చుకుని

ఫిర్యాదు

సరిపెట్టుకున్నాను 'కౌంటర్' మీద డబ్బు లిస్తూంటే ఓ బలమైన చేయి నా భుజమ్మీదగా పడింది తిరిగి చూశాను మా వూరి సోమిరెడ్డి చిన్నల్లుడు వెంకటరెడ్డి

''ఎప్పుడొచ్చావురో రాజిరెడ్డీ ! ఊరికాడ అందరూ బావున్నట్లేనా? ఏమైనా కొలువైందా యీ బొగ్గుబావిలో ?'' ఊపిరాడకుండా మాట్లాడుతున్నాడు వెంకటరెడ్డి సంబరంగా

''ముందు 'చాయ్' తాగి మాట్లాడుకుందాం అంటూ వెనక్కు లాక్కెళ్ళాడు ఓ చెక్క టేబిల్‌ముందు కూచున్నాం వెంకటరెడ్డిలో ఎంత మార్పు ముందు ఎంత ఆరోగ్యంగా వుండేవాడు ! ఇప్పుడు ఎంత బలహీనంగా వున్నాడు ముఖంలో కళతప్పి వుంది చెంపలమీద ఎముకలు బయటికి పొడిచి కొచ్చేసివున్నాయి చిరుగులుపడ్డ షర్టు నల్లగా మాసివుంది నిక్కరు మీదున్నాడు రెండు ప్లేట్లు ఇడ్లీలు గారెలు ఆర్డరిచ్చాడు వెంకటరెడ్డి మా ఊళ్ళోవున్న పేరు పేరున సంగతులు చెప్పాను అయినా నా కొలువు సంగతి మాత్రం చెప్పలేక పోయాను ఊరికే అలా వచ్చానని చెప్పాను మరి నమ్మినట్లే కనిపించాడు వెంకటరెడ్డి

టిఫిన్లు వచ్చాయి తిన్నాం చాయ్ వచ్చింది తాగాం

వెంకటరెడ్డి కౌంటర్ మీదున్న ఖాతా బుక్కులో రాశాడు ఇద్దరం బయటికి నడిచాం వెంకటరెడ్డి తన సైకిల్‌స్టాండు తీసేలోగా నేను ప్రక్కనున్న బడ్డీకొట్లో ఓ సిగరెట్ ప్యాకెట్ కొన్నాను సిగరెట్ యిచ్చాను వెంకటరెడ్డికి సైకిల్ని తోసుకుంటూ వెంకటరెడ్డి ''రాజిరెడ్డీ ! ఇక యింటికి పోదాంపద రేపు నాకు 'ఆఫ్' వుంది మీ స్నేహితుడి గురించి రేపు కనుక్కుందాం '' అన్నాడు నేను కూడ అలసిపోయాను ''సరే ! పద'' అంటూ వెంకటరెడ్డిని అనుసరించాను దార్లో వెంకటరెడ్డి ఓ బ్రాందీ షాపుకెళ్ళి ఓ క్వార్టర్ బ్రాందీ పుచ్చుకొన్నాడు కంపెనీ వాళ్ళిచ్చిన ''క్వార్టర్స్'' అన్నాడు బొగ్గు పొయ్యిలతో వంట చేయడం వల్ల నల్లగా మసిబారి, పెచ్చూడిపోయిన గోడలు ఎంతో అసహ్యంగా గచ్చుపోయి గుంటలు పడ్డ నేల ఎంతో మురికిగా పైనపగిలిన సిమ్మెంటు రేకులు మొత్తంకల్సి రెండుగదులు వెంకటరెడ్డి భార్య రాఘవమ్మ మాకు దూరపుబంధువు, పిల్లలు నలుగురూను ఆ రాత్రి నేనొచ్చానని కోడి కోశారు ఆ రాత్రి విందు భోజనమే తృప్తిగా భోజనం చేశాను . వెంకటరెడ్డి మందు పుచ్చుకోవడం వల్ల ఏదేదో వాగుతున్నాడు కాని ఆరుబయటవేసిన నులక మంచంలో అలా కూల బడ్డానో లేదో మూంచి నిద్రపట్టేసింది

ఉదయం లేస్తూనే ముఖం కడుక్కున్నాక 'చాయ్' యిచ్చింది రాఘవమ్మ. ఆమె తను పడ్డ కష్టాలు... పడుతున్న బాధలు అన్నీ వివరంగా చెప్తూనే వున్నది... ఊ కొడ్తూన్నానేగాని మన స్వంతా''ఆ నకిలీ రాజిరెడ్డి మీదే వుంది. ఇంతలో వెంకట్రెడ్డి నిద్రలేచాడు. కాలకృత్యాలన్నీ తీర్చుకొని 'చాయ్' గ్లాసు తెచ్చుకొని నా ముందు కూచున్నాడు... వెంకట్రెడ్డి చూపుతున్న అభిమానానికి, ఆప్యాయతకు నాకు నిజంగా .. అంటే నేను వచ్చిన పని చెప్పేయాలనిపించింది. చెప్పేశానుకూడాను...

వెంకటరెడ్డి మౌనంగా విన్నాడు

రాఘవమ్మ చపాతీలు చేసి మా ముందు పెట్టింది. అందులోనికి రాత్రి మిగిలిన కోడికూర వేసింది. శుభ్రంగా తిన్నాం ఇక వేటకు బయల్దేరాం. ''అవును రాజిరెడ్డీ! ఇక్కడ పంజేస్తున్న వాళ్ళలో చాలమంది వేరే పేరు మీదుగా వుద్యోగాలు చేస్తున్నవారే. పైరవీ కార్లకు ఏదో కొంత ముట్టజెప్తే వాళ్ళే యీ వుద్యోగాల్లో దూర్చేస్తారు కొద్దిరోజులయ్యాక మనపేర్లు మనకే గుర్తుండవు అయినా నిజంగా బాధపడేది నీలాంటివాడు మాత్రమే. ఏమంటావ్?'' అంటూ దార్లో అడిగాడు ''అవును వెంకట్రెడ్డీ! కొన్ని సంవత్సరాలుగా తనకు 'కాల్ లెటర్' వస్తూందని, తనకుకూడా ఏదో ఉద్యోగమొస్తుందని, ఆశిస్తూ కాలం గడుపుతూండే మాలాంటి వాళ్ళకే యీ బాధ ఇక జీవితంలో వుద్యోగం రాదంటూ తెలిశాక మరెంత బాధ పడతాడో? మనలాంటివాళ్ళు ఉద్యోగాన్ని సరదాకు చేయరు అవసరానికే చేస్తారు'' అంటూ నేను చెప్పాను

సైకిల్ తొక్కుతూనే వున్నాడు వెంకట్రెడ్డి. నేను 'క్యారియర్'మీద కూచుని వున్నాను ఇంకో అరగంట అయ్యాక గుడిశెలున్న ప్రదేశంలోకి చేరుకొన్నాం ఓ గుడిశె ముందు ఆగాం.

''బ్రహ్మం'' అంటూ కేకెట్టాడు వెంకటరెడ్డి. గుడిశె ప్రక్కనున్న బురదగుంటల్లోంచి ఓ బలసిన పంది మా ప్రక్క నుండి రాచుకు పోయింది. బురదగుంటలోనుంచి వస్తున్న కుళ్ళు వాసనతో ఆ ప్రదేశమంతా నిండివుంది గుడిశెముందు ఓ పెద్ద మురిక్కాలవ కంపు కొడ్తోంది.

బ్రహ్మం వచ్చాడు. గుడిశె తలుపు తీసుకొని.

బ్రహ్మం మా కరణంగారి పెద్దబ్బాయి. వెంకట్రెడ్డి పక్కనున్న నన్నుచూసి ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. నోటిమాట రాకుండా అదోలా అయిపోయాడు... ''రాండి. రాండి'' అంటూ లోనికి మమ్మల్ని ఆహ్వానించాడు.

బ్రహ్మం యిక్కడేం చేస్తున్నాడో? పాపం... గుడిశెలోనికి వెళ్ళాం.. చిరిగిన చాప

ఒక్కక్షణం!

ఈ —
నూరేళ్ళ జీవన పోరాటంలో
నా హృదయ కవాటంలో నిక్షిప్తమై ఉన్న
గత స్మృతుల జ్ఞాపకాల పొరలు
విచ్చుకుని కలిగించే
మధురానుభూతి
ఒక్కక్షణం!

— రాణీమాలిని

వేశాడు బ్రహ్మం దానిమీద కూచున్నాం ఓ మూలగా ఓ కుక్కిమంచంలో ఓ స్త్రీ పడుకొని వున్నట్లుంది. మంచంకింద ఏవో మందుసీసాలు మాత్రలు కనిపించాయి ఒంట్లో బావున్నట్లు లేదు ఆవిడకు. ఆవిడ అంటే బ్రహ్మం ప్రేమించి, పెళ్ళి చేసుకున్న రామలక్ష్మి!

''ఏం రాజన్నా! ఊళ్ళోఅందరూ క్షేమమే కదా?''

''అందరూ బావున్నారు బ్రహ్మం'' అంతకన్నా ఏం చెప్పలేకపోయాను

''మీ ఆవిడకెలావుంది బ్రహ్మం?'' అంటూ వెంకటరెడ్డి అడిగాడు

''అలాగే వుందన్నా! నిన్న సాయంకాలం ఆస్పత్రికి వెళ్ళొచ్చాం ఎక్సరేలు తీశారు ఏ జబ్బో యింకా చెప్పలేదు. దగ్గు మాత్రం బాగా వస్తోంది.'' బ్రహ్మం చాల బాధగా చెప్తున్నాడు. ఎలావున్న మనిషి ఎలా అయిపోయాడు ఓ కలుగులో నుండి ఓ పెద్ద ఎలుక మా ముందుగా పారిపోయింది బొగ్గు పొగతో గుడిశె మట్టి గోడలు మాసి నల్లబారి వున్నాయి గుడిశె పై కప్పు మీద పరచిన బోదగడ్డి ఏ కొంచెం గాలికైనా ఎగిరిపోయేలా వుంది ఓ మూలగా చిన్న చెక్కపెట్టె అటు ప్రక్కగా చిన్న స్టవ్వు... ఓ నాలుగు సత్తుగిన్నెలు ..ఇంతనేమో ఆస్తి...

బ్రహ్మం పరిస్థితికి జాలివేస్తోంది.. అక్కణ్ణించి ఎప్పుడెప్పుడు లేద్దామాని వుంది నాకు

''చాయ్ చేసిస్తా! తాగరూ''

''ఇంటి దగ్గరే అన్నీ ముగించుకు వచ్చాం బ్రహ్మం. ఇప్పుడేం అక్కర్లా!''

మంచం మీద ఆవిడ కదుల్తోందేగాని లేవటంలేదు.. ''రాత్రంతా ఒక్కటే దగ్గు.. తెల్లవారేటప్పుడు అలా కళ్ళు మూసింది...'' అంటూ బ్రహ్మం మా దగ్గర్నుంచి లేచి మంచం దగ్గరకెళ్ళాడు ఆవిణ్ణి లేపుతాడేమోనని ''ఆమెను లేపకు. పడుకోనీ'' అంటూ వెంకటరెడ్డి బ్రహ్మాన్ని వారించాడు

ఇంతలో బయట్నించి కేకలేస్తున్నారు ఎవరో? ''ఒక్కనిముషం'' అంటూ బ్రహ్మం హడావుడిగా బయటికెళ్ళాడు

ఆ కేకకు నేను వులిక్కిపడ్డాను.

మరో రెండు నిముషాల్లో లోనికొచ్చాడు బ్రహ్మం. ఎందుకో కంగారు పడుతున్నాడు.

''ఏంటట?''

''అబ్బే! ఏంలేదు వెంకట్రెడ్డీ! ...''

''చెప్పవయ్యా బాబూ! ఆ కేకేసింది సత్తిగాడే కదూ''

''అవును''

''ఎంతడబ్బు తీసుకున్నావేంటి? వడ్డీకి''


''రెండొందలు''

''చూడు బ్రహ్మం, ఆ రెండొందలు నేనిస్తాగాని వాడి ముఖాన పారేయి– అంతేగాని వాడిదగ్గర ఎప్పుడూ అప్పు తీసుకోకు. జలగ లాంటి వాడు''

బ్రహ్మం తలొంచుకున్నాడు

''ఇక ఎల్దాం వెంకటరెడ్డీ! నేను వూరి కెళ్ళిపోవాలి, వస్తా బ్రహ్మం! ఇంట్లో ఏమైనా చెప్పాలా?'' అంటూ లేచాను

''నా గురించి ఏంచెప్పకు రాజన్నా! నీకు





శక్తిపరీక్ష

శక్తికి మించి ఎవ్వరూ ఏ పనీ చెయ్యరు ఒకవేళ సిద్ధపడినా— దానివల్ల అనర్థమే కలుగుతుంది కాని మేలు కలగదు. పందెం వేసి శక్తికి మించి బరువెత్తితే ఎముకలు విరుగుతాయి. పంతం పట్టి అమితంగా శక్తికి మించి పదార్థాలు ఆరగిస్తే అజీర్ణ రోగం కలుగుతుంది అలాగే— ఆయుధాలు మొదలైనవి— వాటిని సరిగా ఉపయోగించే శక్తి వున్నప్పుడే వాటిని స్వీకరించాలి లేకపోతే అపాయం కలుగుతుంది.

తాము చేసుకొన్న ఒడంబడికను అనుసరించి పాండవులు పన్నెండేళ్లు వనవాసం, ఒకయేడు అజ్ఞాతవాసం చేసి తిరిగి వచ్చినా, కౌరవులు వారి వంతు రాజ్యం వారికి ఇయ్యరనీ, కౌరవ పాండవులకు యుద్ధం తప్పదనీ వ్యాసమహర్షికి తెలుసును అందువల్ల అతడు పాండవులు వనవాసంచేస్తూ ఉన్నప్పుడే వారి దగ్గిరికి వచ్చి "మీరు మీ శత్రువులను జయించాలంటే పాశుపతం వంటి గొప్ప అస్త్రం ఉండాలి దానికోసం అర్జునుడు శివుని గురించి తపస్సు చెయ్యడం మంచిది అతడు అనుగ్రహిస్తే తప్పకుండా ఆ అస్త్రం ఇవ్వగలడు'' అని హితబోధచేసి వెళ్లిపోయాడు. ఆ మహర్షి ఉపదేశించిన ప్రకారం అర్జునుడు శివుని గురించి ఇంద్రకీలాద్రి పయి తపస్సు చేయసాగాడు ఇతని రాక చూచి, అక్కడి మునులు, తమకి మృగాల బాధ యిక ఉండదని చాలా సంతోషించారు ఆ విధంగానే అతనివల్ల వారికి రక్షణ కలిగింది.

అర్జునుడు చేసిన తపస్సు మహేశ్వరునికి తృప్తిని కలిగించింది అర్జునుడు ఎందుకు తపస్సు చేశాడో శంకరునికి తెలియును. అతడు కోరినట్లు తాను పాశుపతాస్త్రాన్ని యిస్తే— దాన్ని సక్రమంగా ఉపయోగించే శక్తి అర్జునిడికి ఉందో, లేదో! లేకపోతే అది అతనికే అపాయం కలిగించవచ్చు. అందువల్ల అతని శక్తిని పరీక్షించి మరీ యిద్దామని నిశ్చయించాడు ఆయన మూకాసురుడిని అడవి పందిగా మార్చి అర్జునిడి ఆశ్రమ ప్రాంతానికి వదిలి, తాను కిరాతుడై దాని వెనుక వచ్చాడు ఆ పంది అలజడికి అక్కడి మునులందరూ చాలా భయపడ్డారు. అర్జునుడు ఆ పందిపై ముందునుంచి బాణం వెయ్యగా, కిరాత వేషంలో ఉన్న శివుడు వెనకతట్టు బాణం ప్రయోగించాడు ఈలాగున పంది ముఖంపైని, పృష్ఠభాగంపైని వాడి బాణాలు గ్రుచ్చుకొని, ఆ పంది గిరగిరా తిరిగి ప్రాణాలు విడిచింది "నేను ముందు కొట్టినదాన్ని నువ్వెందుకుకొట్టావని అర్జునుడు, కిరాతుడూ కూడా ఒకరినొకరు గద్దించి ప్రశ్నిస్తూ కలహానికి దిగారు ఆ కలహం కొట్లాటగానూ, తర్వాత యుద్ధంగానూ మారింది ఇద్దరి ఆయుధాలూ భగ్నం కాగా వారు మల్లయుద్ధం చేశారు అర్జునిడికీ, మహేశ్వరుడికీకూడ గట్టి దెబ్బలు తగిలాయి అర్జునుడు పాశుపతాస్త్రానికి తగినవాడే అని గ్రహించి, వెంటనే నిజరూపంతో ప్రత్యక్షమయినాడు అర్జునుడికి ఆశ్చర్యం కలిగింది. తానెవ్వరి గురించి తపస్సు చేశాడో, అతనితోనే యుద్ధం చేసినందుకు భయపడి ఆ దేవదేవుని కాళ్లపై బడి, తన తప్పు క్షమించాలని ప్రార్థించాడు "వరం కోరుకో''మ్మని అడుగగా అర్జునుడు, మహేశ్వరుడు ఊహించినట్లే పాశుపతాస్త్రాన్ని అనుగ్రహించాలని కోరాడు. శంకరుడు ప్రయోగోపసంహార రహస్యాలతో ఆ మంత్రాన్ని ఉపదేశించి, అంతర్థానమైనాడు ఆ అస్త్రం లభించడం వల్లనే అర్జునుడు యుద్ధంలో విజయం పొంది తన "విజయు''డనే పేరును సార్థకం చేసుకున్నాడు ★

ఫిర్యాదు

చెప్పాలని అంత ఉబలాటంగా వుంటే బ్రహ్మం పురేసుకు చచ్చాడని చెప్పు. అప్పుడు మా వాళ్లు సంతోషిస్తారు'' బ్రహ్మం కంఠంలో నుండి కరుగ్గా, కఠినంగా మాటలు దొర్లుతున్నాయి

బ్రహ్మం దగ్గర శెలవు తీసుకుని బయట పడ్డాం నేనూ, వెంకటరెడ్డీను.

"వెంకటరెడ్డీ! ఇప్పుడు మనూరికి బస్సుందా ?''

"నీవు వచ్చిన పని అయిపోయిందా ?''

"ఇంకోసారి వస్తాగానీ! ఇంటి దగ్గర ఓ అర్జంటు పనుంది''

"తప్పదా ?''

"తప్పదు నన్ను బస్టాండులో వదిలేయి''

"అలాగే! ''

మరో పది నిముషాల్లో బస్టాండులో వున్నాం మా వూరి బస్సు బయల్దేరేందుకు సిద్ధంగా వుంది బస్సులో కూడ జనం లేరు

"ఇక నేవస్తా! వెంకటరెడ్డీ! .'' అంటూ సీట్లో కూచున్నాను కిటికీ వైపు. వెంకటరెడ్డి నా చేతుల్ని గట్టిగా పట్టుకుని వదిలాడు .. ఆ స్పర్శలో ఎంత ఆప్యాయత వుంది నా మంచి తనాన్ని పసిగట్టినట్లుంది బస్సు బయల్దేరింది

నేను వచ్చిన పనేమిటి? ఏమయింది నాకు?

బ్రహ్మం మా వూరి కరణంగారి రెండో అబ్బాయి. కలవారి అబ్బాయి బి ఏ వరకు చదివాడు అభ్యుదయభావాలుకలవాడు మావూరి కొండయ్యకూతుర్ని, ప్రేమించి ఏకంగా ఎవ్వరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుని తన యింటికి తీసుకొచ్చాడు కరణంగారు అగ్గయ్యారు వూరు పెద్దలంతా ఆజ్యం పోశారు కరణంగారు తన కొడుకును, కోడల్ని తన్ని తగలేశారు ఆ రోజు రాత్రే కొండయ్య గుడిశె బుగ్గిపాలయింది ఆ మంటల్లోనే కొండయ్య కుటుంబం మసయ్యారు. ఆ సంఘటన కల్గించిన ఏహ్యభావంతో బ్రహ్మం ఆ వూరు వదిలాడు .. ఎక్కడో రిక్షా తొక్కుకొని బతుకుతున్నాడని తెల్సింది మాకు అప్పట్లో . కాని ఇప్పుడు. . ఇక్కడ బొగ్గు బావుల్లో పంజేస్తున్నాడు.. రామలక్ష్మి అంటే బ్రహ్మం భార్యకు క్షయట .. ఇన్ని బాధలు పడుతున్న బ్రహ్మం . నాకంటే అతి బీదవాడు కాదా ?. . బ్రహ్మానికి... అతడి ఆశయాలకు జోహార్లర్పించాను.. కాని. నా జీవితంమీద బ్రహ్మం అభ్యుదయ భావాల ప్రభావం ఏర్పడిందే ? మరి . నేనెవరికి ఫిర్యాదు చేయాలి ? ఫిర్యాదు చేస్తే బ్రహ్మం బతుకు... భార్య ఆరోగ్యం... ఉహూఁ.. నాకేం తక్కువయింది ? రెండెకరాల పొలం . గుండెల్లో బలం .? చాలు.. నా సంసారాన్ని పోషించేందుకు !

బ్రహ్మం . అదే నకిలీ రాజిరెడ్డి... వడ్డీల సత్తిగాడు "రాజిరెడ్డి . రాజిరెడ్డి'' అని బ్రహ్మం గుడిశెముందు నిలబడి కేకేయకుంటే నా దర్యాప్తుకు ముగింపు యిప్పట్లో వుండేది కాదు. . మరి !

అయినా ఫిర్యాదు ఎవరిమీద చేయాలి ? ఏ వ్యవస్థమీద ? ★

అపరాధమే లాభమా!


కెనడాలో ఆమ్వే అనే వో అమెరికన్ కంపెనీ విజృంభించి, బ్రాంచీలు స్థాపించి వ్యాపారం సాగించి పెద్దదైపోయిందట ఈ కంపెనీ సునాయాసంగా కెనడా ప్రభుత్వానికి పన్నులు, కస్టమ్స్ పన్నులూ కట్టకుండా మొత్తం 1480 లక్షలు మోసం చేసిందట ప్రభుత్వం యీ ఆమ్వే కంపెనీమీద దావా వేస్తే కోర్టు అంతా విచారించి ఆ అమెరికన్ కంపెనీకి 250 లక్షలు అపరాధం విధించిందట ఆహా ఏమి మా భాగ్యము అని ఆ కంపెనీ సొంతదారులా డబ్బు కోర్టుకు కట్టేశారట ఇదేం కోర్టు వోయీ చదువరీ! 1480 లక్షలు మోసం చేస్తే 250 లక్షలు అపరాధమా! మరి 1230 మిగులు లక్షల మాటేవిటి?


దా రు ణ హ త్య !

జనవరి 13వ తేదీన బొంబాయికి చెందిన 30 ఏళ్ళ ప్రశాలి మోహన్ జవాదికర్ అనే ఆమెను బోరివిలోలోని ఆమె ఫ్లాటులోనే ఎవరో అతి దారుణంగా హత్యచేసి, దొంగతనమూ చేసి పారిపోయారట.

మాయమైన మాతృమూర్తి !

అహమ్మదాబాదులో ఓ సిటీ బస్సులో వో మాతృమూర్తి తన పసికందుతో నిలబడి పడే అవస్థ చూడలేక ఆడవారి సీటులో కూర్చున్న లక్ష్మి అనే వొకమ్మాయి తన సీటులో ఆ తల్లిని కూర్చోమంటే ఆవిడ నాకు ఫర్వేదు కాస్త యీ పిల్లను పట్టుకోండి అందట లక్ష్మి ఆ పిల్ల నందుకుని వొళ్ళో పెట్టుక్కూర్చుంటే ఆ తల్లి ఎక్కడో నెమ్మదిగా దిగిపోయిందట చివరికా లక్ష్మి చేసేదిలేకా బిడ్డను పోలీసులకు వొప్పగించిందట





తిరిగి వచ్చిన రచనల ప్రదర్శన !


బెంగళూరుకు చెందిన సత్యనారాయణ అనే వో అయ్యర్ రచయితవ్వాలనే కోర్కెతో, పెరిగిన వుత్సాహంతో పుంజుకుని, పుంఖాను పుంఖాలుగా కథలు రాసి ఎడ్రసు దొరికిన ప్రతి పత్రికకూ పంపేవాడట. కానీ ఏ వొక్క పత్రికా ఆ కథలు వేసుకోక వో రిగ్రెట్ వుత్తరంతో రిటర్న్‌చేసే వారట. అయినా ఆతను విసుగు నొందని విక్రమార్కుని పెద్ద తమ్ముళ్ళా తన పని మానలేదట కొంతకాలమయ్యాక యీ పనిలో నీరసం వచ్చి, వెనుదిరిగి లెక్కలు చూసుకుంటే నాలుగొందల కథల కష్టాలగ్గానూ నాలుగొందల రిగ్రెటు వుత్తరాలున్నాయట దాంతో ఆతనికో బ్రహ్మాండమయిన వూహతట్టి ఆ రిగ్రెట్ వుత్తరాలన్నీ పెట్టి వో ఎగ్జిబిషను ఆరంభించాడట. ఈ వింత చూడ్డానికి జనం తండోప తాండాలుగా విచ్చేశారట పర్యవసానంగా ఆతని పేరు మార్మోగి, రచయితగా స్థిరపడిపోయాడట

"దేశ సేవలో ఇది మామూలే !"

కెనడాలో సొలిసిటర్ జనరల్ మిస్టర్ గ్రాహయే హార్నే అనే ఆయన వూరు చివర వో కారులో అర్ధరాత్రివేళ వో వేశ్యతో పోలీసులకు చిక్కారట ఆశ్చర్యపోయిన పోలీసులా ప్రభుత్వాధికారిని ఏమిది అని వారి ప్రాంతీయ భాషలో అడిగితే తాను వేశ్యావృత్తిలోని లోతుపాతులను కూలంకుషంగా ఆకళింపు చేసుకోడానికి యీ విధంగా వేశ్యలను విడిగా, రహస్యంగా కలుసుకోడానికి వేసుకున్న పథకం ప్రకారం చేస్తున్నట్టు ప్రకటించాడట పంట్లాము సరిచేసుకుంటూ దానికా పోలీసులు పడిపడి నవ్వకపోయినా కొయ్యబారి, తేరుకుని, తమ విద్యుక్త ధర్మం తాము నిర్వహించారట. తత్ఫలితంగా గ్రాహయేహార్నే గారుజ్జోగానికి రాజీనామా యిచ్చేశారట ఈ విషయం విన్న వో యం. పి. గారు ఇల్లొదిలి విదేశ సేవలో రోజులూ, వారాలూ, నెలలూ తిరిగే ఏ మగాడెవడైనా యింతే! ఎటొచ్చీ పట్టుబడితేనేగదా బైటపడేది అన్నాడట!

అన్యాయాన్ని ఎదుర్కొన్న యువకుని బలి !

మెదక్ జిల్లా సదాశివపేటకు చెందిన మత్స్య, పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుడయిన అంజయ్య అనే ఆయన కిరోసిన్ సరఫరా సరిగా జరగటం లేదనీ, అధికారులు మామూళ్ళు వసూలు చేసుకుని బ్లాక్‌మార్కెటును ప్రోత్సహిస్తున్నారని తనఖా చేయవచ్చిన తహసిల్దారు నుద్దేశించి అన్నారట. దానితో అతన్ని పోలీసులు పట్టుకుని, స్టేషనుకు లాక్కుపోయి చావచితుకదన్ని ఆనక ఆసుపత్రిలో పడేశారట ఆయన బంధువులు తహసిల్దారును బ్రతిమాలి, కుదరక పోలీసులనూ అదేపనిచేసి లాభించక నేరుగా ఆసుపత్రికి పరుగెడితే అంజయ్య ఆసుపత్రి మెయిన్‌గేటు వద్ద ఏడుస్తూ పడున్నాడట (జనవరి 11వ తేదీ) మధ్యాహ్నం ఒకటిన్నరకు వారాతన్ని ఆసుపత్రిలో చేరుస్తే అదే రోజు సాయంత్రం అయిదున్నర కాయన చనిపోయారట



దేవుని నగలు లెక్కలడిగిన రాత్రి !

శ్రీరంగంలోని రంగనాథస్వామి దేవాలయం ఎక్కవుంట్లు తనిఖీ చేయవచ్చిన వెంకటాచలం అనే అతను తన గదిలోని దూలానికి చచ్చి వ్రేలాడుతూ కనుగొనబడ్డాడట ఇది డిశంబరు 19న జరిగిందట ఇతడు మత దేవాదాయ, ధర్మాదాయ విభాగంలో వుద్యోగిట అతడు ఆత్మహత్య చేసుకోలేదనీ, అది కేవలం హత్యేననీ, ఆతడు శ్రీరంగనాథుని నగలు లెక్కలడిగిన రాత్రి అంతమయ్యాడని, ఆ వెంకటాచలం తలమీద, మెడమీదా గాయాలున్నాయని ఆతని తలిదండ్రులు ఫిర్యాదు చేశారట ★

గోరంత దీపం

సీరియల్: వింధ్యవాసిని

(గత సంచిక తరువాయి)

పెళ్ళి అయిపోయింది విందూ ముగిసింది హోటల్‌కి బయలుదేరారు తండ్రీ కూతుళ్ళు వెళ్ళేటప్పుడు చెప్పాలని శంకరరెడ్డి భార్యతో కలుసుకున్నాడు విశ్వం ఆవిడ రమణకి జాకెట్ పీసు తాంబూలంలో ఉంచి ఇచ్చి, బొట్టు పెట్టింది పాదాలకి నమస్కరిస్తే, "శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అని దీవించింది చిరునవ్వుతో

"సాయంత్రం బయలుదేరతాము వూరికి మళ్ళీ కలవలేనేమోరా" అని చెప్పేసాడు స్నేహితుడికి విశ్వం.

"అమ్మాయికి పట్టు పరికిణీ కొందామనుకున్నారటకదా? వెళ్ళేలోపల ఒకసారి అటు ధర్మవరంవారి షాపుకి వెళ్ళండి మాకు బాగా తెలుసు నేను ఫోన్‌లో చెప్పి పెడతాను" అని చెప్పిందావిడ

అటుగా వచ్చిన ఒకతనితో "ఇదిగో చందూ, వీళ్ళని దిగబెట్టి రావోయ్" అని పురమాయించింది.

'చందూ' అనే అతను వీళ్ళని ఓ కారు వయిపు తీసుకువెళ్ళాడు వీళ్ళు కూర్చున్న తర్వాత "ఎక్కడికెళ్ళాలి సార్?" అనడిగాడు

"అన్నపూర్ణ హోటల్‌కి పోనీవోయ్" అన్నాడు విశ్వం. కారు డ్రైవ్ చేస్తున్నతను డ్రైవర్‌లా లేడు అనుకున్నాడు విశ్వమూర్తి అతను పెళ్ళిపందిట్లో కూర్చున్నంత సేపూ, ఆ అబ్బాయిని శంకరరెడ్డి భార్యవెంబడి ఉంటూ, అన్ని పనులకీ అందుకోవటం చాలా సార్లు చూసాడు ఎవరయినా చుట్టాల కుర్రవాడేమో అనుకున్నాడు

హోటల్‌దగ్గిర కారు ఆపాడు చందూ తను డోర్ తెరచుకుని వచ్చి, వెనుక డోర్ తీసాడు "సార్! ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోవద్దు మీరు. విశ్వమూర్తిగారుకదూ?"

"అరే నేనెవరన్నదీ నీకెలా తెలుసు?" అన్నట్లుగా చూస్తూ, 'అవును' అన్నాడు విశ్వం

"కడపలో ఒక సభలో మిమ్మల్ని చూసాను. అప్పట్నించీ మీతో మాట్లాడాలని ఎంతగా అనుకుంటున్నానో" కొంచెం సిగ్గుపడుతూ చెప్పాడు అతను

"ఇదేదో ఆశ్చర్యంగా వుంది కదబ్బాయి నేనే సినిమా నటుణ్ణో కాదే నువ్వు అంతగా కోరుకునేందుకు?"

"అదేం మాట సార్! ఆ మాటకొస్తే నేను సినిమా నటుల క్రేజ్ ఉన్నవాణ్ణి కాదు..."

"ఇలా రోడ్లో నిలుచుని మాట్లాడటం ఎందుకు? పద లోపలికి వెళదాం" అని కూతుర్ని వెంటబెట్టుకుని, తమ గదికి చందూని తీసికెళ్ళాడు విశ్వమూర్తి.

ముగ్గురికి కాఫీ తెప్పించాడు.

"ఇప్పుడు చెప్పవోయ్" అన్నట్లు చూసాడు విశ్వమూర్తి

"నేను హైస్కూల్లో చదివేటప్పట్నించీ, మీ పేపర్‌కి రెగ్యులర్ రీడర్నండి"

"ఈజిట్! అప్పట్నించీ ఇప్పటిదాకా మా పేపర్ క్రమం తప్పక చదువుతున్నావన్నమాట బావుంది. అయితే అంత శ్రద్ధగా చదవటానికి కారణం ఏమిటో చెప్పగలవా?"

"అలా అడిగితే ఏం చెప్పనుసార్ నాకు గాలి పీల్చటం, భోజనం చేయటం, వారం వారం గోరంత దీపం చదవటం—అన్నీ సమానావసరాలే."

"పోనీ మా పేపర్ గురించి నీ అభిప్రాయం చెప్పు"

"మీ సంపాదకీయం చదివేందుకు, మీ పేపర్ గురించి అభిప్రాయం వెలిబుచ్చేందుకు తగిన జ్ఞానమూ, అనుభవమూ రెండూ లేని వాణ్ణి కానీ, ముఖ్యంగా మీ పేపర్లో నాకిష్టమయింది 'పూలతెరలు' అనే కాలమ్ రచయిత పేరుకి బదులు, 'రంగాచారి' అనే కలం పేరున్నా, పల్లెటూరి పురోహితుడి మాటల స్టైల్లో వ్రాసినా, ఆ కాలమ్‌ని వ్రాసేది మీరే అని నా నమ్మకం"

అవును, కాదు అనకుండా నవ్వుతున్న విశ్వమూర్తి ముఖం చూడగానే చందూకి అర్థం అయింది నిజమేమిటో

"పత్రిక కొనగానే ముందుగా ఆ కాలమ్ చదివి గానీ, మరో పేజీకి వెళ్ళను మీరిచ్చే సినిమా రివ్యూల మీద కూడా నాకు మంచి నమ్మకం ప్రతీ సినిమా మీ పత్రికలో రివ్యూ చదివిన తర్వాతే వెళ్ళాలో వద్దో నిర్ణయించుకుంటాను"

"నువ్వు"

"అన్నట్టు నేనేం చేస్తుంటాను, నా పేరేమిటి ఏదీ చెప్పుకోలేదు కదూ? నా పేరు చంద్రం అండి బియ్యే పేసయి, ఉద్యోగం కోసం తల్లక్రిందులు తపస్సు చేస్తున్నాను"

"నీకేమోయ్! శంకరరెడ్డి సహాయం ఉండగా" శంకరరెడ్డికి ఏ బంధువుల అబ్బాయో అయి ఉంటాడనుకుని అన్నాడు విశ్వమూర్తి

"నేనూ ఆ ఆశతోనే వారిచుట్టూ కుక్కలా తిరుగుతున్నానండి ఉద్యోగం వచ్చేవరకూ వాళ్ళని వదలొద్దని మా నాన్నగారి ఆజ్ఞ. మీ స్నేహితుడుగదా మీరు ఏమయినా అనుకోవచ్చు. కానీ ఎందుకో నా బాధ మీకు చెప్పుకోవాలనిపించి

జరిగిన కథ — 12: హరి పుస్తకం 'కదిలే బొమ్మల చరిత్ర'కి నవ్య సాహితి అవార్డు వచ్చింది ఈ విషయం విని పరశురాం, విశ్వమూర్తిగార్లు సంతోషపడతారు హరి పుస్తకాన్ని పబ్లిసైజ్ చేసేందుకు టూర్‌కు వెళితే బాగుంటుందని అతనికి సూచిస్తుంది రమణ పరపరాం హరిని తన కూతురు అరుణని పెళ్లి చేసుకోమని కోరగా హరి తను, రమణ వివాహం చేసుకోడానికి నిశ్చయించుకున్నట్లు చెప్పేస్తాడు తను రమణ పెళ్లి విషయం ఆలోచించనందుకు చింతిస్తాడు పరశురాం పరశురాం తమ్ముడు ప్రకాశం కూతురు రమణ ఆ పిల్లను చేరతీసి పెంచుతాడు విశ్వమూర్తి విశ్వం తన కూతురు రమణ పెళ్లి విషయం హరితో మాట్లాడను వెళ్లి రమణ తన స్వంత కూతురు కాదని చెపుతాడు హరి తను పరశురాం మేనల్లుడనని, రాజ్యలక్ష్మి కొడుకునని విశ్వం మూర్తితో చెపుతాడు, 'గోరంత దీపం' పత్రిక స్థాపించిన వైనం, అది పైకి వచ్చిన తీరు గురించి తలపోస్తాడు విశ్వమూర్తి 'గోరంత దీపం' పత్రిక దినదినాభివృద్ధి చెందుతోంది పరశురాం కట్టించిన బిల్డింగ్‌లోకి పరశురాం అండ్ కం, 'గోరంత దీపం' పత్రిక ఆఫీసు మారిపోయాయి అనంతపురంలో తన స్నేహితుని కూతురి పెళ్లికి రమణని వెంటపెట్టుకొని వెళుతాడు విశ్వమూర్తి.

చెబుతున్నాను. ఈ పెళ్ళికి అయిదువేలు పయినే ఖర్చు చేశాన్సార్ మా నాన్ననడిగి తెచ్చుకుని ఇదేమీ రెడ్డిగారికి తెలీదు అంతా అమ్మగారి మేనేజ్‌మెంటే .... అసలిప్పుడనిపిస్తోంది, అయిదువేలకి మరో అయిదువేలు ఎక్కడయినా లోన్ తీసుకుని ఏ వ్యాపారమయినా చేస్తే బావుండేదేమోనని. ఏమిటో అలా స్వాతంత్ర్యంగా నిర్ణయం తీసుకోవాలంటే ధైర్యం చాలదు. ఇంటో వాళ్ళూ అంతే! నీ ఇష్టం ఎక్కువ తక్కువలేమి వచ్చినా నీదే బాధ్యత అంటారుగాని, ధైర్యం చెప్పరు'' అని తన గోడంతా వెళ్ళబోసుకున్నాడు చందూ

ఈ కాలం యువకులు చాలామటుకు ఇలాగే నిరుత్సాహంగా కన్పిస్తుంటారు ఎక్కడున్నదీ లోపం ? ఆ వయసులో తానున్నంత ఏక్టివ్‌గా 'చందూ' కన్పించటంలేదు. తండ్రి చాదస్తం అంటే పడక దూరంగా వెళ్ళిపోయి స్వతంత్ర జీవితం ఏర్పరచుకుందుకు తను ఏ మాత్రం భయపడలేదు. ఆ విధమయిన ప్రవర్తనద్వారా తండ్రిని బాధపెట్టి వుండవచ్చు కానీ అది తప్పనిసరి. మనుషుల్లో చాదస్తాలు, పాతకాలపు భావాలు, మూఢ నమ్మకాలు పోవాలంటే, ఆ దారిలో ముందుండాల్సింది యువకులేగద వారు తల్లిదండ్రులకి సంతోషం కలిగించటం ఒక్కటే ధ్యేయంగా పెట్టుకుంటే, వారికి భావ స్వాతంత్ర్యం, దానివెంట క్రియా స్వాతంత్ర్యం, వచ్చేసరికి నడివయసు వచ్చేస్తుంది అప్పటి వరకూ ఒక విధమయిన జీవితానికి అలవాటు పడిన తర్వాత, అప్పుడింక మార్పుమీదికి మనసు వెళ్ళనూ వెళ్ళదు

విశ్వమూర్తిని ఆలోచనల్లో ముంచేసి వెళ్ళిపోయాడు చంద్రం ఓ గంటసేపు నిద్ర పోయి లేచిన రమణ, ''నాన్నా మరి షాపుకి వెళ్ళి వద్దామా ? మళ్ళీ మనకి టయిం అవుతుందేమో !'' అని గుర్తు చేసింది.

తండ్రీకూతుళ్ళిద్దరూ నడిచే బయలుదేరారు, దగ్గరేకదా అని పెద్ద బార్డర్లు, చిన్న పువ్వుల డిజైన్లలో ఎన్నోరకాలుతీసి రమణ ముందుంచారు వీళ్ళకి చూపిస్తున్నతను షాపు ఓనర్. కొంచెం పెద్దమనుషుల్లా కన్పించే వాళ్ళకి (తప్పకుండా పెద్ద బేరాలు దొరుకుతాయని) స్వయంగా చూపిస్తాడు బట్టలు. పట్టుబట్టలు చూపించే గది ప్రత్యేకంగా షాపు వెనుకగా ఉంది. వీళ్ళు చూస్తుండగానే ఎవరో ఒకతనొచ్చి, ''శంకర రెడ్డిగారింటి నుంచీ ఫోనొచ్చింది నాన్నా'' అని చెప్పాడు

''ఏమిటంట ? '' విసుగ్గా అడిగాడతను, అటు తల తిప్పకుండానే.

''వాళ్ళకి తెలిసినవారు ఒకాయిన విశ్వమూర్తిగారని వస్తారట వాళ్ళకి కొంచెం దగ్గిరుండి బాగా చూపించాలి బట్టలు అని చెప్పారు ''

''చెప్తారోయ్ ! ఎందుకు చెప్పరూ ? వాళ్ళ బాబుగాడిది కదూ ఈ దుకాణం ? అయ్యగారు వచ్చి కొన్నిరకాలు కొని మర్యాదగా ఖరీదు చెల్లించి వెళతారు. మళ్ళీ అమ్మగారు ప్రత్యేకంగా వచ్చి మరికొన్ని రకాలు పట్టుకు పోవటం. ఆ బిల్లెప్పుడిస్తారో, ఆ దేవుడిక్కూడా తెలీదు'' అని విసుక్కున్నాడు అతనికి తన ముందు కూర్చుని ఉన్న శాస్త్రి, సదరు శంకర రెడ్డిగారి మిత్రుడని తెలీదు పాపం !

పరధ్యానంగా ఆ మాటలని వింటూ, ఆలోచిస్తూ ఉన్న విశ్వమూర్తి, రమణ పిలుపుతో ఈ లోకంలోకి వొచ్చాడు ''చూడండి నాన్నా ! ఆ గ్రీన్ కలర్, నలుపు బార్డర్ బాగుంది కదూ ? '' అంటోంది

''ఊ! బాగుంది అది తీసుకుంటావా అమ్మా.ఇంకొకటికూడా సెలక్ట్‌చేసుకో''అన్నాడు

అదీ అయిన తర్వాత రెండు ఓణి ముక్కలు కూడా సెలక్ట్ చేసికొన్నారు బిల్ చెల్లించి బయలుదేరారు ఇద్దరూ గది చేరేసరికి, ఓ అరగంట మాత్రమే ఉంది రైలు టయిముకి బ్యాగ్ సర్దుకుని బయలుదేరారు.

బాగా అలసి ఉన్నారేమో, కొంచెం సుఖంగా వెళ్ళవచ్చని ఫస్ట్‌క్లాస్‌కే టికెట్స్ తీసాడు విశ్వమూర్తి కంపార్ట్‌మెంట్‌లో వీళ్ళుతప్ప ఎవరూలేరు రమణ ఏదో పత్రిక పట్టుకుని చదువుతూ వుండిపోయింది విశ్వమూర్తిని మళ్ళీ ఆలోచనలు చుట్టుముట్టాయి

కర్నూల్లోనేగానీ, మరో ఊరుగానీ



గోరంత దీపం

ఎక్కడికయినా ఏ పనిమీద వెళ్ళినా, అక్కడ తాను చేసిన పరిశీలనలు, తన అనుభవాలు, ఏ మాత్రం వీలున్నా, తన పత్రికలో ఫీచరింగ్ చేయటం అలవాటు విశ్వమూర్తికి వెంటనే ఉపయోగించుకోలేకపోయినా, అప్పుడు తన ఫీలింగ్స్ అన్నీ నోట్‌చేసి అయినా ఉంచుతాడు, ఎప్పుడే అవసరం వస్తుందో అని

విశ్వమూర్తి మనసిప్పుడు తను ఉదయం నుండి వింటున్న మాటలు, చేసిన పరిశీలనల వయిపే వెళుతోంది

శంకరరెడ్డి భార్య, భర్త పేరుమీద, పలుకుబడి నుపయోగించి ఎందరి దగ్గరో అన్యాయంగా డబ్బు వసూలు చేస్తున్నదని అర్థం అవుతోంది నిజానికిదేమీ రెడ్డికి తెలియకుండానే ఉంటుందా అనే అనుమానం కూడా వస్తుంది ఎవరికయినా శంకరరెడ్డి పేరు నుపయోగించిగానీ, లేకుండానే అయినా, ఈ విషయాన్ని పేపర్లో రిపోర్ట్ చేస్తే ఎలా వుంటుంది ? తను వేయాలని నిర్ణయించుకుంటే, మరికొన్ని గట్టి ఆధారాలు, సాక్ష్యాలు సంపాదించటం అంతకష్టం ఏమీకాదు ఆ మాత్రం వివరాలు ఇవ్వగలవారు, తనకు తెలిసిన వారు అనంతపురంలో ఎందరో ఉన్నారు

కానీ తాను ఆ పనిచేస్తే మిత్రద్రోహం అవుతుందేమో , శంకరరెడ్డి ఏమనుకుంటాడు ? నిజంగానే అతనికి తన భార్య చేస్తున్న వ్యవహారాలేవీ తెలీకపోతే, ఇలా పత్రికా ముఖంగా బయటపడితే అతనికి ఎంత అవమానం ? ఇది అతని భవిష్యత్తుకే పెద్ద అవరోధం కావచ్చును నిజానికి శంకరరెడ్డే ఇలాంటివి చేస్తున్నాడని తనకి తెలిసి ఉంటే, తనొక సంపాదకుడుగా, ఒక ప్రజాప్రతినిధి చేస్తున్న పొరపాటుని ఎత్తి చూపవలసిందే ! కానీ

ఆ మధ్య చిన్న వార్తాపత్రికలవారి సభ ఒకటి నెల్లూరులో జరిగింది అక్కడ స్పీకర్స్‌లో విశ్వమూర్తి ఒకడు తన ఉపన్యాసంలో, ''ఒక పత్రిక కోసం పని చేస్తున్న వ్యక్తి ఎడిటర్ అవనీ, రిపోర్టర్ కానీ, మరేదయినా అవనీ, తన బాధ్యతని నిర్వర్తించటంలో, తను, తనవారు, తన మిత్రులు, బంధువులు అన్న భావాలని పూర్తిగా మరిచిపోవటం అత్యవసరం. తను నిజం అని నమ్మిన దేదయినా, తన పాఠకులకి దాపరికం లేకుండా చెప్పగలిగేందుకు శాయశక్తులా కృషి చేయాలి'' అని పదేపదే నొక్కి వక్కాణించిన వారిలో ఒకడు విశ్వమూర్తి.

ఇక్కడ నా స్నేహితుడు అన్న భావాన్ని, నా బాధ్యతకి అడ్డుగా రానిస్తున్నానా అనిపించిందొకసారి అయినా నిజం అంటే ఏమిటి ? అసలు దానికో నిర్వచనం ఎక్కడుంది ? అబద్ధం కానిదంతా నిజమేనా ? పత్రికా ముఖంగా అబద్ధాలు, అతిశయోక్తులు ప్రచారం చేయటం తప్పే ! కానీ నిజం అని మనసుకి తోచిన ప్రతీ విషయానికీ పబ్లిసిటీ ఇచ్చి తీరాల్సిందేనా !

ఇలా ఆలోచిస్తూ వుంటే సరిగ్గా అయిదేళ్ళ క్రితం జరిగిన ఓ సంఘటన గుర్తొచ్చి, బాధతో, మనసంతా అశాంతితో నిండిపోయింది వద్దు, ఒక మనిషి భవిష్యత్తుకన్నా, ప్రాణం కన్నా మించిన విలువ నిజానికెక్కడుంది ?— అనుకున్నాడు

* * *

డిసెంబరు నెల మంచి చలికాలం ఆస్తమా పేషంట్లు అంతా రాత్రుళ్ళు నిద్ర లేకుండా గడిపే సీజన్ అన్నమాట

రాత్రి రెండు గంటల సమయం విక్టోరియా నర్సింగ్‌హోమ్‌లో, నైట్ డ్యూటీ నర్స్, డ్యూటీ రూమ్‌లో కూర్చుని టేబిల్ మీద తల ఉంచుకుని నిద్రపోతోంది.

''అమ్మా, పేషంటు'' అన్న ఆయా పిలుపుతో సిస్టర్ మేరీకి మెలకువ వచ్చింది నిద్రకళ్ళతో లేచి ఇవతలికి వచ్చింది.


ఒక ఏభయిఏళ్ళ వయసున్న తను ఆయాసంతో, దగ్గుతో ఊపిరి తిప్పుకోలేకుండా బాధ పడుతున్నాడు. వెంట అతని భార్య, కొడుకు కాబోలు ఇద్దరు వ్యక్తులున్నారు పెద్దాయిన అవస్థని చూసి ఉండి ఉండీ ఏడుస్తోంది ఆయన భార్య. ఈ సీజన్‌లో ఇలాంటి కేసులు మామూలుగా వస్తూనే వుంటాయి బాధ పడుతున్న వ్యక్తి, అతని వారికి అది ముఖ్యమయిన విషయం అవచ్చును కానీ రోజూ చూసే ఇలాంటి రోగులు సిస్టర్లకీ, డాక్టర్లకీ అలవాటే ముందుగా అక్కడ ఖాళీగా ఉన్న ఓ బెడ్‌మీద అతన్ని పడుకోబెట్టి, పల్స్ చూడబోయింది మేరీ. సరిగ్గా అప్పుడే కరెంట్ పోయింది అలాంటి అవసరాల కోసమే తయారుగా ఉంచుకున్న కొవ్వొత్తి వెలిగించింది ఆయా

మసక వెలుతురులోనే, అలమారలోంచి చిన్న ఇంజక్షన్ బాటిల్‌తీసి, సిరంజిలో ఎక్కించుకుని, పేషంటుకి ఇంజక్షన్ చేసింది మేరీ. ''ఆయన్ని అలా రెస్ట్‌గా కాస్సేపు ఉండనియ్యండి'' అని వచ్చినవారిని హెచ్చరించి, మళ్ళీ తన కుర్చీలో వెళ్ళికూచుంది లైట్లు రాలేదు ఇంకా ఆయా ఇంకో కొవ్వొత్తి వెలిగించి కిటికీలో ఉంచి, లోపల వార్డుల్లో లాంతర్లు వెలిగించారో లేదో చూసుకొస్తానని వెళ్ళింది

తను చేసిన జంక్షన్‌తో కొన్ని నిముషాల్లో అతనికొంత రిలీఫ్ వస్తుందని తెలుసు తను చేయవలసిందేమీలేదు గదిలో మసక వెలుతురుగా ఉండటంవల్లనేమో మళ్ళీ కళ్ళు మూతలు పడుతున్నాయి ఆ అమ్మాయి ట్రెయినింగ్ అయి మూడేళ్ళేఅయింది డ్యూటీని సక్రమంగా నిర్వహించటంలో డాక్టర్లందరి మెప్పుపొందగలిగింది కానీ రాత్రిళ్ళు నిద్ర ఆపుకోవటం మాత్రం ఇంకా అలవాటు అవలేదు స్టూడెంటుగా ట్రెయినింగ్‌లోనూ నైట్‌డ్యూటీలెన్నో చేసినా తోడుగా మరొకరుండేవారు, మాట్లాడుకోవటానికి, కలసి పనిచేసుకోవటానికి ఇక్కడ అలా కాదు నర్సింగ్ హోమ్ మొత్తం బాధ్యతా రాత్రిళ్ళు ఒక్క సిస్టరే వహించాలి

అలా ఎన్ని నిమిషాలు గడిచిందో తెలీదు ఉలిక్కిపడి లేచింది, పేషెంటు పరిస్థితి ఎలా ఉందో చూద్దామని సరిగ్గా అప్పుడే లైట్లు వెలిగాయి గది అంతటా వెలుతురు పరుచుకుంది

అవతలి పేషంటున్న గదిలోంచి, అతను ప్రశాంతంగా నిద్రపోతూ ఉండటం కన్పించింది. లేచి నాలుగడుగులు అటు వేసిందో లేదో, అతని భార్య ''సిస్టర్'' అని గట్టిగా కేకేయటం విన్పించింది



ఆదుర్దాగా పరుగెత్తింది లోపలికి, "ఏమయింది ?" అంటూ. "కాళ్ళు చేతులు చల్లగా ఉన్నాయి, నాకేమిటో భయంగా వుంది" అని చెప్తోంది ఆవిడ.

చేయి పట్టుకుంటే పల్స్ దొరకటంలేదు. మనిషి ఊపిరి తీస్తున్నట్లుకూడా చిహ్నలేమీ కన్పించటంలేదు

మళ్ళీ తన గదిలోకి పరిగెత్తింది మేరీ. డాక్టర్ సుదర్శనం ఇంటికి ఫోన్ చేసింది. డాక్టర్ ఫోన్ తీయగానే, అర్జెంటుగా వచ్చెయ్యాలి అన్న మెసేజ్ ఇచ్చేసి ఫోన్ పెట్టేసింది. డాక్టర్ ఉన్నది పక్కవీధిలోనే. మరో అయిదు నిముషాల్లోపల వచ్చేస్తాడు.

మేరీ మనసు మనసులో లేదు. ఎందుకు ? ఎందుకిలా అయింది ? ఆస్త్మా అంటే ప్రాణాలు తీసే జబ్బుకాదు . . మరి . ఏదో అనుమానం . ఒక్క అంగలో అలమారా దగ్గరికి వెళ్ళింది. తను ఇంజక్షన్ సీసా తీసిన ట్రేలో ఇంకా చాలా రకాల మందులున్నాయి "ఊహు లాభంలేదు " అనుకుని, టేబిల్ కింద ఖాళీ డస్ట్‌బిన్‌లో ఉన్న ఒకే ఖాళీ ఇంజక్షన్ వయల్ పైకి తీసి, దానిమీదున్న అక్షరాలు చదివింది అంతే కళ్ళు బైర్లు కమ్మేసినాయ్ ఉన్నదున్నట్లుగా నేలమీదే కూలి, పడిపోయింది, చైతన్యం లేకుండా.

* * *

విశ్వమూర్తి ఆఫీసుకి రాగానే రాఘవని పిలిచాడు

"నిన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి విచారించమన్నానే ? ఏమిటి సంగతులు ?" అనడిగాడు, చదువుతున్న వ్యాసంమీది నుండీ దృష్టి మరల్చకుండానే.

"ఒక విచిత్రమయిన మర్డర్‌కేస్ రిజిస్టర్ అయిందట సార్. నిన్న ఉదయమే "

"ఏమిటది ?"

"విక్టోరియా నర్సింగ్‌హోమ్‌లో, మొన్న రాత్రి ఒక ఆస్త్మా పేషంటు చనిపోయాడట అతని మరణానికి, ఆ రాత్రి డ్యూటీలో ఉన్న మేరీ నిర్లక్ష్యమే కారణమని, చనిపోయిన వ్యక్తి కొడుకు ఆరోపణ చేస్తూ కేసుపెట్టాడట "

"అసలేం జరిగింది ?"

"దగ్గు, ఆయాసం ఎక్కువయిపోయి, నర్సింగ్ హోమ్‌కి తీసుకువెళ్ళాడట, అతని కొడుకు నర్సు ఇంజక్షను చేసిన కొన్ని నిముషాల్లోపలే ప్రాణం పోయిందట ఆ నర్సు నిద్రమత్తులో, సరిగ్గా చూసుకోకుండా ఏం మందు ఇచ్చిందో కానీ, పొరపాటు తెలుసుకుని తన తప్పు ఒప్పుకున్నదట తర్వాత. అదీ జరిగిన విషయం."

"అబ్బ ఎంత ఘోరం. మనిషా రాక్షసా ఆ నర్సు డ్యూటీ టయింలో నిద్రమత్తులో పని చేసి, ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంటుందా ? మనం ఇలాంటి విషయాలని నలుగురికీ తెలియజెయ్యాలి. బాగా ప్లే అప్ చేసి మొదటి పేజీలో వేద్దాం. అరెస్ట్ చేశారా పోలీస్ ఆ నర్సుని ? "

"అరెస్ట్ చేశారు. బెయిల్ మీద, వాళ్ల డాక్టరు తీసికెళ్ళిపోయాడట, ఇవాళ "

"ఉహూ అలాగా, నర్సింగ్‌హోమ్ ఫొటో ఒకటి, నర్సు ఫొటో ఒకటి, చనిపోయినతని ఫొటో ఇవన్నీ నువ్వు సంపాదించాలి కమాన్ బయల్దేరు. ఎంత త్వరగా పని ముగించుకొస్తావో చూద్దాం" అని రాఘవని తొందరపెట్టి తరిమేసాడు

ఏఏ ఫొటోని ఎక్కడ ఏ సైజుకి మేకప్ చేసి వేయ్యాలి ఏం హెడ్‌లైన్ వ్రాయాలి అని ప్లాను వేయటంలో పడిపోయాడు రాఘవ వెళ్ళాడూ అంటే సాయంత్రానికి, ఫొటోలు, రిపోర్ట్‌తో సహా తనకి అందిస్తాడు ఎంతాలస్యం అయినా రేపుదయం అయినా వస్తాయి వివరాలు కొంచెం త్వరపడితే, ఈ వారాంతంలో రిలీజ్ అయే ఎడిషన్‌కే వేయవచ్చు — అని ఆలోచిస్తున్నాడు విశ్వమూర్తి

* * *

గోరంత దీపం డిసెంబరు నెల మూడవ సంచిక విడుదల అయి రెండు రోజులయింది

ఆ వేళ విశ్వం ఆఫీస్‌లో పని చూసుకుంటూ ఉండగా విక్టోరియా నర్సింగ్ హోమ్ నుండి ఫోన్ వచ్చింది డాక్టర్ సుబ్బరామయ్య మాట్లాడుతున్నాడు విశ్వం తను ఫలానా అని చెప్పగానే, డాక్టరు స్వరం గంభీరంగా అయిపోయింది

"ఓహో రాయలసీమ ఏకైక వార్తా వారపత్రిక 'గోరంత దీపం' సంపాదకులు మీరేనా ? చాలా సంతోషంగా వుంది మీ వంటి గొప్ప వారితో మాట్లాడగలగటం."

డాక్టరు మాటల్లో ఎత్తిపొడుపు తెలుస్తూనే వుంది అయినా ఇంకా ఏం చెబుతాడో చూద్దామని తనేమీ అనకుండా అలాగే వింటున్నాడు విశ్వం

"మీ పత్రిక ద్వారా పచ్చి నిజాలయిన వార్తలనే అందించి జనానికి బాగా సేవ చేస్తున్నారు అయి అప్రీషియేట్ యూ "

"డాక్టర్ ఇంతకీ మీకేం కావాలో చెబితే .." అన్నాడు విశ్వమూర్తి డాక్టరు మాటలేమిటో మరీ విచిత్రంగా ఉన్నాయనుకుంటూ

"ఓ ! సారీ . మీ విలువయిన సమయం వృథా అయిపోతోంది కదూ ? డోంట్ వర్రీ అందుకు తగిన ప్రతిఫలం ఉందిలెండి మీకో తాజావార్త అందించాలనే నేను ఫోను చేసింది అసలు విషయం వదిలేసి ఏమిటో మాట్లాడేస్తున్నాను. మీ పత్రికలో రాక్షసి, నరహంతకి,

అయస్కాంత రిఫ్రిజిరేటరు !

జపానులోని హిటాచీ కంపెనీ అయస్కాంత రిఫ్రిజిరేటరును తయారు చేసింది అయస్కాంత క్షేత్ర కదలికలపై ఈ కొత్త రిఫ్రిజిరేటరు పని చేస్తుంది ఈ రిఫ్రిజిరేటరు మామూలు రిఫ్రిజిరేటర్ల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుంది మామూలు రిఫ్రిజిరేటర్లలో వాయు పదార్థం సంకోచ వ్యాకోచాలద్వారా చల్లదనాన్ని కలిగిస్తారు అయితే దీనికి ఒక విద్యుదయస్కాంతం సహాయంతో అయస్కాంత క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారు దీనిలో ఏర్పడే మార్పులననుసరించి ఒక పిస్టను పని చేస్తుంది దీనివలన రిఫ్రిజిరేటర్లో ఉష్ణం, చల్లదనాలు ఏర్పడతాయి వీటిలో కంప్రెసర్లు ఉండవు కనుక ఇవి మరింత పొందికగాను, శబ్దం లేకుండానూ ఉంటాయి.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం॥

ఖూనీకోరు అన్న విశేషణాలతో చక్కగా వర్ణించేరే ఆ సిస్టర్ మేరీ, అది చదివినవారంతా ఆమె ఇంటిచుట్టూ చేరి యాగీ చేస్తే, భరించ లేక నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంది నిన్నరాత్రి. ఇప్పుడు సంతోషంగా ఉందా మీకు ? కనీసం ఇది మరో సెన్సేషనల్ న్యూస్ అయిటమ్‌గా వేసుకోవచ్చు. అదేగా మీక్కావలసింది ?. "

విశ్వం తన చెవిలో ఎవరో సూదులతో పొడిచినట్లుగా బాధపడుతున్నాడు అది భరించ లేకే ఫోన్ పెట్టేసాడు గభీమని.

ఆ సిస్టర్ మేరీని తాను చూడలేదు కానీ తన తప్పుకి తనే శిక్ష విధించుకున్నదన్నమాట అలా అని సరిపెట్టుకోలేకుండా ఉన్నాడు విశ్వం ఒకవేళ తను పత్రికలో ఈ న్యూస్ వేయకపోతే ఏం జరిగి ఉండేది ? ఏం జరుగుతుంది ? కేస్ రిజిష్టర్ అయిన తర్వాత కోర్ట్‌కి వెళ్ళటం ఎలాగూ జరిగేదే అక్కడ నేరం నిరూపింపబడటం, తగిన శిక్ష విధించటం, ఆలస్యంగానే అయినా జరగటం మాత్రం తప్పదు

కానీ తనేం చేశాడు ? తనకు తెలిసింది నలుగురికీ తెలియాలీ అన్న తపనతో, దాన్ని బాగా ప్లే అప్ చేశాడు అందుకే చనిపోయిందామె అంటున్నాడు డాక్టరు అతను తన మీద కోపంతో ఇలా అన్నాడేమో ! లేక నిజంగా అదే జరిగిందా ? తను చేసిందేమిటి ? అభిమానం గల ఒక అమ్మాయిని గురించి పత్రిక ద్వారా అవమానించి ఆమె ప్రాణమే బలి తీసుకున్నాడా ? భగవాన్ ! నాకేమయింది – అనుకున్నాడు తలమీద సుత్తులతో మేకులు దించుతున్నంత బాధగా వుంది అతనికి అక్కడ నిలువ లేకపోయాడు నేరుగా ఇంటికొచ్చిపడ్డాడు మూడు రోజులు పడకగదిలోనే తలుపులు మూసుకుని ఉండిపోయాడు ఎవరొచ్చినా తలుపు తీయలేదు కూతురు ఒక్కర్తే ఉంటుందని కూడా మర్చిపోయాడు

ఆ సిస్టర్ చేసిన పొరబాటుకి తగిన శిక్ష బ్రతికుంటే న్యాయస్థానం విధించి ఉండేది కానీ పరోక్షంగా ఆమె చావుకి కారణమయిన తన తప్పుకేమిటి శిక్ష ? ఎవరు విధిస్తారు ? అని కుమిలిపోయాడు

పొరబాటు అన్నది చేయని మనిషి అసలు ఎక్కడా ఉండడు ! తాను ఆమె చేసిన పొరపాటు వల్ల ఏర్పడిన ఫలితానికి ఆవేశపడిపోయి, ఈ పని చేశాడు కానీ, అసలు ఎటువంటి పరిస్థితుల్లో ఆమె అలా చేసింది అన్న సానుభూతితో ఏమాత్రమయినా ఆలోచించేడా ?

న్యాయస్థానంలో ఆమె కేసు ఏ విధంగా నడిచి ఉండేదో. ఎటువంటి శిక్ష విధించేవారో ! తను మాత్రం మరణశిక్షనే విధించేశాడు అలా

మధ్వముని - ఆంధ్రుడు

శ్రీ కోరీ వెంకటేశ్వరరావు

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారు 14–4–48 తేదీ గల ఆంధ్రపత్రికలో 'బ్రాహ్మణ శాఖలు' అనే వ్యాసంలో, శ్రీనాథ మహాకవి పాకనాటింటి వాడవు అన్నాడుగదా! వీరు నియోగ్యులా? వైదికులా? అని ప్రారంభించి మధ్యలో మాధ్వులనుగూర్చి "యిక కర్ణాటకులను గూర్చి వ్రాయాలి వీరందరూ ద్వైత మతస్థులు -- మాధ్వులని వీరికి నామాంతరం" అని ఎత్తుబడి చేశారు ఆంధ్రదేశంలోని ద్వైతులకు కర్ణాటకులనే నామం యెచ్చటా లేదు శ్రీ వెంకటశాస్త్రులవారు ఆంధ్ర దేశంలోని ద్వైతులందరు కర్ణాటకులనే అభిప్రాయంతో పై వాక్యములు వ్రాసినట్లు తోస్తుంది అది వారి యభిప్రాయము కాని యెడల క్షంతవ్యుడను అదే వారి అభిప్రాయ మయితే 'ఆంధ్రదేశములోని ద్వైతులేకాదు, ద్వైతమత స్థాపకులయిన మధ్వాచార్యులు కూడా ఆంధ్రులే' అను నా వాదమును యీ క్రింది కారణాలచే వారంగీకరిస్తారా? లోగడ ద్వైత మాసపత్రికయగు 'పూర్ణబోధా దర్శని'లో 'మధ్వముని ఆంధ్రుడే'అని నేనంటే యింకొకరు మొదట్లో కాదన్నా తుదకు నా వాదము అశేషాంధ్ర మాధ్వ పండిత బృందముచే అంగీకరింపబడినది ఆ విషయాలే మరల యిచట వ్రాస్తున్నాను. మొట్టమొదట ద్వైతులు ఆంధ్రులే యనుటకుగల కారణాలు వివరిస్తాను

1 ద్వైతమతస్థులనీ ప్రాంతంలో మాధ్వులు లేక వ్యాపారులు అనే నామంతో వ్యవహరిస్తారు కాని కర్ణాటకులనే నామం యెచ్చటా వ్యవహారంలేదు ఇందులో మొదటి నామం మతగురువునుబట్టి వచ్చినది బుద్ధుని మతస్థులు బౌద్ధులు ఎల్లాగో, మధ్వుని మతస్థులు మాధ్వులు అల్లాగ అయ్యారు బ్రాహ్మణ జాతిలో మొట్టమొదట లౌకికోద్యోగాలలో ప్రవేశించిన వారగుటవలన వ్యాపారులనే నామం వీరికి వచ్చింది ఈ వ్యాపారులనే నామమే వీరు ఆంధ్రులని చెబుతుంది

2 "ఆంధ్రత్వ మాంధ్రభాషాత్వం ప్రాభాకర పరిశ్రమః, తత్రాపి యాజుషీ శాఖా నాల్పస్యతపసఃఫలం" యితర స్మార్తాది బ్రాహ్మలలోవలె మాధ్వులలో పెక్కుమంది యజుర్వేదీయులు మరియు స్మార్తులలోనూ, మాధ్వులలోనూ ఒకే గోత్రములో సర్వేపల్లి, దేవరకొండ, ఉప్పులూరి మున్నగు యింటి పేర్లు గలవారున్నారు మాధ్వులలోనున్న సర్వేపల్లివారు కన్నడులూ, స్మార్తుల్లోనున్న సర్వేపల్లివారు ఆంధ్రులూ అనుట హాస్యాస్పదము

3 మధ్వాచార్యులు బదరీయాత్రచేసి తిరిగి వచ్చునపుడు ఆంధ్రదేశముగుండా వచ్చి యిచ్చట ద్వైతమత ప్రచారము చేసినట్లును, యిచ్చటి ఆంధ్రులనేకులు ద్వైతమతమును స్వీకరించినట్లును మధ్వవిజయాది చారిత్రక గంథములలో నున్నది అట్లు ద్వైతమతము

ఆంధ్రపత్రిక
1948 ఏప్రిల్ 28
సంచిక నుంచి

స్వీకరించినవారిలో శామశాస్త్రి అను పూర్వాశ్రమ నామముగల నరహరితీర్థులు, శోభన భట్టు అనుపూర్వాశ్రమ నామముగల పద్మనాభ తీర్థులు ప్రసిద్ధులు కాబట్టి యీ ప్రాంతం లోని ద్వైతులు కన్నడదేశం నుంచి దిగుమతి ఆయారనుట చరిత్రకు విరుద్ధము

అయితే, ద్వైతుల్లో కొందరు కన్నడం ఎందుకు మాట్లాడుతారు? అని ప్రశ్న దీనికి జవాబు చెప్పటం కష్టతరం దూదేకుడు సాయిబు వుర్దూ ఎందుకు మాట్లాడుతాడు? విజయనగర రాజుల కాలంలో ద్వైతమతమునకు కర్ణాటకదేశంలో రాజాదరణ వుండుటచే కన్నడభాషలో అనేక మత గ్రంథాలు వెలువడినవి కావున ద్వైత సిద్ధాంతమును కూలంకషముగ తెలియవలెనన్న కన్నడభాష నభ్యసించుట ఆ కాలమున అవసర మాయెను యీ విధంగా తెనుగు దేశంలోని ద్వైతపండితుల ఇండ్లలో 'సాకులు, బేకులు' ప్రవేశించాయని నా వూహ

ఇక మధ్వాచార్యుడు ఆంధ్రుడు అనుటకు గల కారణాలు

1 మధ్వాచార్యుని యింటిపేరు నడిమింటి వారని 'మధ్యగేహకులమౌళి మణి' అని మధ్వ విజయంలో వ్రాసియుండుటబట్టి తెలుస్తుంది నడిమింటివా రాంధ్రులని వేరే చెప్పనవసరం లేదు తానాంధ్రుడగుటవల్లనే తన తదనంతరం తన పీఠమును యిరువురు ఆంధ్రులకు యిచ్చెను ఆ ప్రకారంగా మధ్వాచార్యుని తరువాత పద్మనాభతీర్థులు, నరహరి అనే యిరువురు ఆంధ్రులు వరుసగా తీర్థులు పీఠాధిపత్యమును వహించారు

2. సౌత్ కనరా డిస్ట్రిక్ట్ మాన్యువల్‌లో గోదావరీ తీరమందలి కొందరు బ్రాహ్మణులు, వారితోబాటు మరికొంతమంది యితర వర్ణములవారు మయూరవర్మ అనే రాజు కాలములో ఉడిపి ప్రాంతమునకు వలస బోయిరనియు, అంతకుపూర్వ మా ప్రాంతమున బ్రాహ్మణులు లేరనియు, వారిలో యితర వర్ణముల వారిప్పటికీ తెనుగును బోలిన భాష మాట్లాడుతారనియూ వ్రాసియుంది అలాగున వలసబోయిన వేగినాటి బ్రాహ్మణ వంశస్థుడే మన మధ్వాచార్యులు ఇందుకు అశేషాంధ్రులము గర్వించాలి కాబట్టి ప్రస్థానత్రయమునకు భాష్యములు వ్రాసి మత త్రయాచార్యులలో ఒకరైన మధ్వాచార్యులాంధ్రులని తేలుతుంది మరియు మధ్వ పీఠములోని మూలరామ విగ్రహము గజపతుల ధనాగారములోనిదగుట, మధ్వునిచే రచింపబడిన గ్రంథములన్నియు ఆర్యభాషయగు సంస్కృతములో నుండుట మున్నగు విశేషములు మధ్వాచార్యులు ఆంధ్రుడు అనుటకు ప్రధాన కాణములు గాకపోయినను యిచ్చట వ్రాయుట అప్రస్తుతము గాదు ★

చేసే అధికారం తనకెవరిచ్చారు? పోనీ తెలిసిన విషయాన్ని ప్లేఅప్ చేయకుండా, చిన్న అయిటమ్‌గా వేసి ఉన్నా ఇంత ఘోరం జరిగేది కాదేమో!

గుంతకల్లులో హైద్రాబాదు వెళ్ళేవారెవరో ఎక్కటంతో, విశ్వం ఆలోచనలకి అంతరాయం కలిగింది. ఆ సంఘటన తలుచుకుంటే, ఇప్పటికీ విశ్వం గుండెలు అదిరిపోతున్నాయి అది జరిగిన తర్వాత పరశురాం ఎంతో నచ్చజెప్పి, ధైర్యం చెబితే తప్ప మళ్ళీ ఆఫీసుకి వెళ్ళలేక పోయాడు

"ఏమిటి నాన్నా అలా ఉన్నారు?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది రమణ.

"ఎలా ఉన్నాను? ఏం లేదే" అన్నాడు విశ్వం మెల్లగా ఈ లోకంలోకి వస్తూ.

"ఏమిటో నీరసంగా, అలసినట్లు కనిపిస్తున్నారు ఒంట్లో బాగులేదేమో అనిపించి అడిగాను పోనీ కాస్సేపు నడుం వాల్చండి నేనీ చివరగా కూర్చుంటాను" అన్నది రమణ మూలకి జరుగుతూ

[ఇంకా వుంది]

వంటలు

ప్రాన్ పికిల్

కావలసిన వస్తువులు

రొయ్యలు అరకిలో, 5 టీ స్పూన్ల కారం, 5 టీ స్పూన్ల ఆవపిండి, 5 టీ స్పూన్ల ఉప్పు గుండ, 12 టీ స్పూన్ల నువ్వులనూనె, 6 టీ స్పూన్ల నిమ్మరసం, 1 టీ స్పూను మెంతులు, 1 వెల్లుల్లిపాయ.

తయారుచేయు విధానం

ముందు రొయ్యలను బాగుగా శుభ్రం చేసుకొని బాణలిలో కొంచెం నూనె పోసి రొయ్యలు బాగా ఎర్రగా రంగు వచ్చేవరకూ వేపి ఉంచుకోవాలి.

ఉప్పు, కారం, ఆవగుండలను ఓ పళ్లెములో వేసి, బాగా కలిపి దానిలో నూనె వేసి కలపాలి అప్పుడు వేపి చల్లార్చిన రొయ్యలను వేసి దానిలో మెంతులు వలచి ఉలిచుకొన్న వెల్లుల్లి రేకలు చేర్చాలి దానికి నిమ్మరసం కూడా చేర్చి బాగా కలిపి ఓ తేమలేని జాడీలో ఈ ముద్దను వేసి గట్టిగా నొక్కి ఉంచుకోవలెను. మూడవ రోజున తీసి కలిపి, ఎండలో పెట్టి, ఉంచుకుంటే 8 లేక 10 నెలలు నిల్వఉంటుంది

ఈ పచ్చడి పెట్టుకొన్న 4 లేక 5 రోజులు తదుపరి తింటే చాలా బాగా రొయ్యలు ఊరి వుంటాయి తినడానికి చాలా రుచిగావుంటుంది

— సి. హేమలత

బ్రెడ్ కట్లెట్


కావలసిన వస్తువులు —

బన్ రొట్టె — 1, బంగాళాదుంపలు— [illegible] కిలో, శనగపిండి — ¼ కిలో, ఉల్లిపాయలు — 2, లవంగాలు — 4, జీలకర్ర, ఉప్పు, కొన్ని పచ్చి మిరపకాయలు

చేయు విధానము —

బంగాళాదుంపలను ఉడికించి, పైపెచ్చు తీసివేయాలి ఉల్లిపాయలు, లవంగాలు,జీలకర్ర, పచ్చిమిర్చి వేసి మసాలా నూరుకోవాలి బంగాళా దుంపలను మసాలా కొద్దిగా ఉప్పువేసి మెత్తగా ముద్ద చేసుకోవాలి ఆ తర్వాత రొట్టెను త్రిభుజాకారపు ముక్కలుగా కోసుకోవాలి బంగాళాదుంపల మసాలా ముద్దను కోసుకున్న బ్రెడ్ ముక్కలకు రెండువైపులా వొత్తుకొని, బజ్జీల పిండిలా కలుపుకున్న శనగపిండిలో ముంచి డాల్డాలో వేయించుకోవాలి

— షాజాద్



ప్యాజ్ పూరి

కావలసిన వస్తువులు :— ఉల్లిపాయలు — పావు కేజి, కారం, పసుపు, ఉప్పు — కొంచెం, గోధుమపిండి — పావు కెజి, డాల్డా — 100 గ్రా., నూనె — 100 గ్రా.

తయారుచేయు విధము — ఉల్లిపాయలు తొక్కతీసి సన్నముగా పొడవుగా తరుగుకోవలెను గోధుమపిండిలో కొంచెం ఉప్పువేసి నీళ్లుపోసి పూరీల పిండివలె తడిపి వుంచుకోవాలి స్టౌమీద బాణలి పెట్టి నూనెపోసి కాగినతరువాత ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించవలెను కొంచెం వేగిన తరువాత ఉప్పు, కారం, పసుపు వేసి కొంచెం నీళ్ళుచిలకరించవలెను ఉల్లిపాయలు ఎర్రగా వేగిన తరువాత దింపవలెను తడిపి వుంచుకొన్న పిండితో పూరీలను తయారుచేసు కొనవలెను ఒక పూరీపై తయారుచేసుకొన్న ఉల్లిపాయ ముద్ద వుంచి నాలుగువైపుల పరచవలెను దానిపై మరొక పూరీతో కప్పి చుట్టు అంచులు బొటన వ్రేలితో నొక్కవలెను ఈ విధముగా పూరీలన్నీ కూరతో నింపిన తరువాత స్టౌపై పెనం పెట్టి పూరీలను ఇరువైపులా కాల్చి డాల్డా రాయవలెను చాలా రుచిగా వుంటాయి ఈ విధముగా క్యాబేజితో కూడ చేయవచ్చును

— శ్రీమతి ఫాతిమా

డబుల్ క మీఠా

కావలసిన వస్తువులు —

బ్రెడ్ ముక్కలు 10, పాలు 2½ గిద్దెలు, పంచదార 1½ గిద్దెలు, ఏలక్కాయలు, జీడిపప్పు, కిస్‌మిస్ లవంగాలు, ఎండుకొబ్బరి

తయారుచేయు విధానం —

ముందుగా బ్రెడ్ నేతిలో దోరగా వేయించుకొని ఉంచుకోవాలి మరియు జీడిపప్పు, కిస్‌మిస్, లవంగాలు ఎండుకొబ్బరి (చిన్న చిన్న ముక్కలు) కలిపి దోరగా నేతిలో వేయించుకొని వుంచాలి

పాలు, పంచదార కలిపి పొయ్యిమీద పెట్టి కలుపుతూ వుంచాలి తీగపాకం వచ్చినాక పైన వేయించిన బ్రెడ్ ముక్కలు, జీడిపప్పు, వేగినవి చేయాలి కొద్దిగా ఏలకుల పొడి పాకంలో చల్లాలి అన్నీ మిశ్రమం అయినాక పాకం వుండగానే (గట్టిపడకుండా) దించాలి

ఒక స్టీలు పళ్ళెంలో నెయ్యిరాసి దానిలో ఆ దింపిన పాకం పోయాలి కొద్దిగా చల్లారాక మనకు కావలసిన సైజులో ముక్కలు కోసుకోవలెను ఇవి చాలా రుచికరముగా వుంటాయి నాలుగు రోజులు నిలవవుంటాయి

— కె. చంద్రికారాణి

బండ్లగూడెం శిశుతీర్థం :

ఆచార్యదేవోభవ అని అనుశాసించిన తైత్తిరీయోపనిషత్తు విద్యకు పూర్వరూపం ఆచార్యుడని, ఉత్తరరూపం అంతేవాసి అని, విద్య ఈ రెండు రూపాలను కలిపే సంధి అని, ప్రవచనం సంధానమని వర్ణించింది నేడు ధన సంపాదనమే పరమార్థమైన విద్యావిధానం రూపమేమిటో వేత్తలకు కూడ గోచరించడంలేదు ఈ దుస్స్వరూపాన్ని రూపుమాపి భారతీయ జీవనాదర్శాలకు అనుగుణంగా బాలబాలికలను తీర్చిదిద్ది, వారికి స్వావలంబనం, పరిశ్రమాభిలాష, ప్రబల తరాత్మ విశ్వాసం, ప్రచండ సంకల్పశక్తి, సహన శీలత, నియమ పాలనాభిరుచి, దైవభక్తి, పరస్పర స్నేహ సహకార భావన, కార్యనిర్వహణదక్షత, వసుధైక కుటుంబ దృష్టి కలిగించి సర్వతోముఖ వికాసాన్ని సాధించాలనే పవిత్ర సంకల్పంతో సుప్రసిద్ధ హిందీ విద్వాంసులు డాక్టర్ రామ నిరంజన పాండేయజీ అధ్యక్షతన ఒక దశాబ్దం క్రితం (1973 లో) నెలకొన్నది శ్రీ సరస్వతీ విద్యాపీఠం బండ్లగూడెమనే గ్రామం సమీపంలో ఈ గ్రామం హైదరాబాద్– చేవెళ్ల మార్గంలో లంగర్ హౌస్‌కు నాలుగు మైళ్ల దూరంలో వుంది ఈ విద్యాసంస్థ కృష్ణ, తూర్పు గోదావరి, విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు మినహాగా రాష్ట్రమంతటా 165 విద్యాలయాలు నిర్వహిస్తున్నది వీటిలో ఎనిమిది ఉన్నత పాఠశాలలు, ఐదు రెసిడెన్షియల్ స్కూళ్ళు, 32 మాధ్యమిక పాఠశాలలు, 120 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. దాదాపు 30 వేల మంది విద్యార్థులు, 1300 మంది ఆచార్యులు ఉన్నారు ఈ సంస్థల్లో ఆచార్యులందరూ కేవలం సేవాభావంతో పనిచేస్తున్నవారు. ఈ సరస్వతీ విద్యాపీఠం అఖిలభారత సంస్థ అయిన విద్యాభారతికి అనుబంధం విద్యాభారతి లక్ష్యం భారతీయ సంస్కృతి ఆదర్శాలు ఆధారంగా విద్యా సంస్థలను వికసింపజేయడం ఇది 1400 విద్యా సంస్థలను నిర్వహిస్తున్నది వీటిలో 65 కళాశాలలూ వున్నాయి. ఈ విద్యాభారతి ఆంధ్ర ప్రాంతీయ కార్యదర్శి శ్రీ శ. ల. న. ఆచార్యులు సరస్వతీ విద్యాపీఠం జనవరి 25 నుంచి 29 వరకు బండ్లగూడెం సమీపంలోని శారదా ధామంలో శిశుతీర్థం నిర్వహించింది తీర్థమంటే సమావేశ శిబిరం దీనికి గౌరవాధ్యక్షులు శ్రీ కె. వి. కె. రాజు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి. శిబిరాధ్యక్షులు శ్రీ హస్తీమల్‌జైన్. శిబిరాన్ని దయాపురం, దానపురం, జ్ఞానపురం, సత్యపురం, త్యాగపురం, విద్యాపురం — అని ఆరు విభాగాలు చేసి, శిబిర కార్యక్రమంలో పాల్గొన్న 10 వేలమంది బాలబాలికలకు, 1500 మంది ఆచార్యులకు కార్యకర్తలకు

హైదరాబాదు నోట్‌బుక్


భోజన వసతి సౌకర్యాలు కల్పించారు 30 యకరాల విశాలమైన మైదానంలో పదివేలమంది 7–15 సంవత్సరాలమధ్య వయస్సు బాలబాలికలు విన్యాసాలు చేస్తుంటే చూడముచ్చటయింది ఆటలు, పరుగు, సంగీతం, నృత్యం, బృంద గానం, కోలాటం, చెక్కభజన, లలిత సంగీతం, చిత్రలేఖనం, నాటికలు, బుర్రకథలు, ఏకపాత్రాభినయం, సంవాదం, వ్యాసరచన, వక్తృత్వం, గ్రహణశక్తి, ధారణాశక్తి, సమయస్ఫూర్తి, శ్లోక, పద్యపఠనం మున్నగు విషయాలలో జరిగిన పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహం, సరసత స్వయంగా చూడవలసినవే జనవరి 25న శిబిరానికి శ్రీదేవీ సహాయ్‌జిందాల్ జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేశారు ఈ ఉత్సవానికి మాజీ భారత సైన్య ప్రధానాధికారి జనరల్ శ్రీ కె వి కృష్ణారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు మంత్రులు కరణం రామచంద్రరావు, మహేంద్రనాథ్, శ్రీ రామకృష్ణ మఠాధ్యక్షులు శ్రీరంగనాథానందస్వామి, శ్రీ గోపాలకృష్ణ ప్రత్యేక సందేశాలిచ్చారు విద్యార్థులు నిర్మించిన వివిధ వస్తువుల ప్రదర్శనశాలకు ఆనాటి సాయంకాలం ప్రారంభోత్సవం జరిగింది 26 న రిపబ్లిక్ దినోత్సవం నాడు న్యాయమూర్తి శ్రీ ఎ జగన్నాథరామ జాతీయపతాకావిష్కరణ చేశారు శ్రీరంగనాథానందస్వామి సందేశమిచ్చారు డాక్టర్ యల్లంద రఘుమారెడ్డి నాయకత్వాన కవి సమ్మేళనం జరిగింది 27 న జరిగిన మాతృ సమ్మేళనంలో మాతా జ్ఞానీశానందపురి, డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ సోంపల్లి సోమయ్య మున్నగువారు సందేశాలిచ్చారు 28 న విద్యాభారతి సంఘటన కార్యదర్శి శ్రీ లజ్జారాం తోమర్ అధ్యక్షతన జరిగిన సంగోష్ఠి (సదస్సు)లో ప్రొఫెసర్ రాజేంద్ర సింహజీ, శ్రీ జి తాత్మానంద మున్నగుప్రముఖులు విద్యలో భారతీయ భావనను పునఃప్రతిష్ఠించడం ఎలా ? మున్నగు విషయాలను గురించి ప్రసంగించారు సాయంకాలం నగరంలో విద్యార్థుల ఊరేగింపు జరిగింది 29 ఉదయం న్యాయమూర్తి శ్రీ ఎ. కోదండరామయ్య అధ్యక్షతన జరిగిన ప్రముఖ వ్యక్తుల సమావేశంలో విద్యాభారతి కార్యదర్శి శ్రీ గురుర్‌మల్‌జైన్, శ్రీ హెచ్ వి శేషాద్రి మున్నగువారు సందేశాలిచ్చారు మధ్యాహ్నం బహుమతి ప్రదానం జరిగింది సాయంకాలం శ్రీ శ్రీమన్నారాయణ జియ్యర్ అధ్యక్షత జరిగిన ముగింపు సమావేశంలో విద్యార్థుల ప్రదర్శనాలు జరిగాయి శ్రీయుతులు కె వి కె రాజు, బర్దీచంద్ చౌధరి, పి వి భద్రద్రత (దూరదర్శన్ డైరెక్టర్), శ్రీ మహేశానంద మున్నగువారు ప్రసంగించారు ఇలాటి ఉత్తమ శిబిరాన్ని నిర్వహించినందుకు శ్రీ శ ల న ఆచార్యులను, ఆయన సహచరులను అభినందిస్తున్నాను

ఉపశ్రుతి :

ఏంసార్, మీ నాయకులు గవర్నర్‌ను తిట్టారట గదా ! — అనడిగాను ఒక తెలుగుదేశం కార్యకర్తను బాగుంది వరుస ? వర్ణవ్యవస్థ వద్దంటే ద్విజులను తిట్టినట్టా ? గవర్నర్ వ్యవస్థ వద్దంటే గవర్నర్‌ను తిట్టినట్టు ఎలా అవుతుంది ? — అని ఎదురు ప్రశ్న వేశారాయన

— తిరుమల రామచంద్ర ★

రిపబ్లిక్ దినోత్సవంనాడు 'మేలు కలయిక' (బెంగుళూరు) తెలుగు సాంస్కృతిక సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ ఎ రాధాకృష్ణరాజు శ్రీయుతులు సి అన్నారావు, ఎం.ఎస్. ప్రకాశరావు, వై వి వెంకటేశ్వరరావు, ఎస్ కె నారాయన్‌గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు



'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

మనవి

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు తాము పంపే శీర్షిక పేరు రాసి కేరాఫ్ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగర్, విజయవాడ – 520 003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పూర్తి పేరు, చిరునామా యివ్వడం ఎంతైనా అవసరం. —సం.

అవీ–ఇవీ–అన్నీ

జి. ఎస్. ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పోటీలు

శ్రీ జి ఎస్ ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్తు [విజయవాడ] ఆధ్వర్యంలో మూడవ అఖిల భారతస్థాయి నాటక, నాటిక పోటీలు ఏప్రిల్ 27వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించబడతాయని కార్యదర్శి తెలియ చేశారు

పోటీలో పాల్గొన దలచినవారు 28 2 84 లోగా ఎంట్రీలు పంపాలి వివరాలకు ప్రధాన కార్యదర్శి, శ్రీ జి ఎస్ ఆర్ మూర్తి మెమోరియల్ నాటక పరిషత్తు, స్వదేశీ ఖాదీ భండార్, ఏలూరు రోడ్డు, విజయవాడ–2కి రాయాలి



ఇటీవల సూళ్ళూరుపేటలో జరిగిన నాటక పోటీలలో ఉత్తమ దర్శకత్వం అవార్డుని నిప్పో బాటరీస్ సంస్థ పర్సనల్ ఆఫీసరు శ్రీ నారాయణరావుకి అందజేస్తున్న సినీనటి ప్రభని చిత్రంలో చూడవచ్చు

శ్రీమతి శిరీషా అవార్డ్

1980 నుంచి 1983 వరకూ వెలువడిన తెలుగు నవలల్లో ఉత్తమ నవలగా ఎంపిక అయిన నవలా రచయితకు 1984 ఉగాది రోజున శ్రీమతి శిరీషా అవార్డు రెండువేల రూపాయలు సభా ముఖంగా బహూకరించటం జరుగుతుందని కార్యదర్శి డా మిరియాల రామకృష్ణ తెలియ చేస్తున్నారు

1980–83 సంవత్సరాలలో అచ్చయిన తెలుగు నవలల్ని నాలుగేసి కాపీల చొప్పున 28 2 84 లోగా శ్రీమతి శిరీషా అవార్డు, కేరాఫ్ అభిసారిక, సామర్లకోట– 533 440కి పరిశీలనార్థం పంపవలసిందిగా రచయితల్నీ, ప్రకాశకుల్నీ కోరుతున్నారు ★


Printed and Published by S Nageswara Rao at The Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3
Editor S Radhakrishna

సెనగపిండి వాడినా, పసుపు వంటికి రాసినా శరీరం తెల్లబడేనా—ఏమంటావు ఓ మనసా!

పసిమి ఛాయ ఎందులో వుంది? సెనగపిండి, నిమ్మరసం - గ్లిసరీన్, పసుపు, పాల మీగడ, దోస రసం ... ఈ పారంపరిక చిట్కాలు మహా అయితే చర్మానికి కాస్త నిగారింపు ఇస్తాయి అంతే. కాని వంటి ఛాయని నిజంగా తెల్లబరుస్తాయా?

మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది ఇది చర్మంలో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి. ఎండలో మీరు బయటికి వెళ్లినప్పుడు సూర్యరస్మిలోని అల్ట్రావయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి.



వంటి ఛాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది. మొట్టమొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్‌లీ—నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్. ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి, తిరిగి ఎర్రగా రంగుతేలేలా చేస్తుంది.

ఫెయిర్ అండ్ లవ్‌లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా బయటా 2 విధాలుగా.

<u>చర్మం లోపల</u>: ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా పనిచేసి. నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది


<u>చర్మం బయట</u>: ఫెయిర్ అండ్ లవ్‌లీలోగల 'సూర్య రస్మిని వడబోసే' ప్రత్యేక పదార్థాలు, అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి. అయినప్పటికీ, సూర్యరస్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు

రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్‌లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి మొదట, చర్మం మీద కాస్త జిమజిమలాడవచ్చు. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం. ఆరు వారాల్లో నిచ్చితమైన తేడా మీకు కన్పిస్తుంది, ఇతర్లకీ కన్పిస్తుంది, క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి, ఫెయిర్ అండ్ లవ్‌లీ శరీర ఛాయతో అలాగే వుంటారు మీరు.

ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి

FAIR & LOVELY ADVISER,
P.O BOX 758,
BOMBAY 400 021.



ఫెయిర్ అండ్ లవ్‌లీ

నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

హిందూస్థాన్ లీవర్‌వారి విశిష్ట ఉత్పత్తి

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది.

LINTAS-FALOV-30-2316 TL


ఆప్కో అల్లికే అల్లిక
సుందర స్వప్నాల వీచిక
కాలానుగుణ్యంగా రంగుల కలలను కలిపి నేసిన
ఆప్కో చేనేతలు మీ పరిసర వస్త్ర ప్రపంచాన్ని
తేజపరుస్తాయి.
• చీరలు
• డ్రస్ మెటీరియల్స్
• షర్టింగులు
• గృహోపకరణ వస్త్రాలు
• తయారీ వస్త్రాలు
ఆప్కో
చేనేతలు
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోపరేటీవ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్ -500 029.